ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 259 పేజీలు: 12 వెల: 6.50

పాక్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు

ఒమర్ అబ్దుల్లా కొలువులో ఒకే మహిళా మంత్రి

5లో

## జెకె సిఎంగా ఒమర్ ప్రమాణం




### నేషనల్ కాన్ఫరెన్స్‌కు కాంగ్రెస్ బయటి నుంచి మద్దతు

**శ్రీనగర్, అక్టోబర్ 16:** జమ్మూకశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. సురిందర్ కుమార్ చౌదరి ఉపముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు హాజరయ్యారు. 2014 తర్వాత తొలిసారి జరిగిన జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ఈక్రమంలోనే ఎన్సీపి శాసనసభాపక్షనేతగా ఉపా ధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్సీపితో పాటు కాంగ్రెస్ నుంచి ఎల్‌జికి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో ఈ రోజు కొత్తప్రభుత్వ ఏర్పాటు, సిఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించారు. ప్రస్తుతానికి తాము జమ్మూకశ్మీర్‌లోని నూతనప్రభుత్వంలో చేరడంలేదని కాంగ్రెస్ తెలిపింది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేసింది. ఆహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోడీ ప్రచార సభల్లో పదేపదే చెప్పారు. కానీ ఇంతవరకు అది జరగలేదు. అందుకే ప్రస్తుతానికిబయట నుంచే మద్దతు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# ఇంటింటికి పారిశ్రామికవేత్త లక్ష్యం

- 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు రద్దు
- కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- రాష్ట్రంలో ఐదు ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటు



**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు 20లక్షల ఉద్యోగాలు,ఉపాధి కల్పన కల్పిస్తామన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నామని సిఎం చంద్రబాబు తెలిపారు.ఇందుకు అనుగుణంగా రాష్ట్రమంత్రి మండలిలో కీలక నిర్ణయం తీసుకున్నా మని తెలిపారు. ఎపి సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్లో స్టాంపు డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఫీజులపై సుదీర్ఘంగా చర్చించారు. చివరికి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను వరద ప్రభావిత ప్రాంతాల్లో రద్దు చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. చెత్తపన్ను రద్దు,ఆలయాల పాలక మండళ్ళ నియామకంలో చట్టసవరణ,ఉచిత గ్యాస్ సిలండర్ల పథకం, నూతన పారిశ్రామిక విధానం, కొత్త మున్సిపాలిటీల్లో పోస్టుల భర్తీ తదితరంశాలపై మంత్రి మండలిలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఎపి క్లీన్ ఎనర్జీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0కు ఆమోదం లభించింది. 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీని రూపొం దించారు. ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాల్లో వేసేలా పాలసీని తీసుకుని వచ్చారు. ఎపి ఫుడ్ ప్రాసెసింగ్‌పై రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించారు. నూతన ఎంఎస్ఎంఇ పాలసీకి క్యాబినేట్ ఆమోదం తెలిపింది. 2030 నాటికి ఇంటింటికి పారిశ్రామిక వేత్త అంశంతో ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకుని వచ్చింది. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూకేటాయింపులపై మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణ,ధరల నియంత్రణపై చర్చించి ప్రత్యేకంగా మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగాల కల్పనపై మంత్రుల కమిటీ నియామకం పైనా చర్చించారు.అమరావతి కేంద్రంగా ఎపి యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌పోర్టు ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నారు.చెత్త పన్నును రద్దు చేసారు.13 కొత్త మున్సిపాలటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనలకు మంత్రి ఆమోదం తెలిపారు ఆలయాల పాలక మండళ్ల నియామ కంలో చట్ట సవరణ చేసి 15 మందినుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది, పాలకమండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై చర్చించారు.దీపావళి నుంచి మూడు ఉచిత సిలెండర్ల పథకంపై మంత్రి మండ లిలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.
పలు నూతనపాలసీలపై మంత్రివర్గ సమా >>2



తిరుమల ఘాట్‌రోడ్‌లో విరిగిపడిన కొండ చరియలు



నీట మునిగిన కడప బస్టాండ్



నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతంలో పొంగుతున్న వాగులు వంకలు

# భారీ వర్షాలతో అతలాకుతలం

### తిరుమల ఘాట్‌లో విరిగిపడిన కొండచరియలు

### రెడ్‌జోన్‌గా ప్రకాశం జిల్లా

### రైల్వే కోడూరులో 14 సెం.మీ. వర్షపాతం

### కందుకూరులో పొంగుతున్న వాగులు, వంకలు

**తిరుమల,అక్టోబరు16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాలో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏడుకొండలపైకి చేరుకునే రెండోఘాట్‌లో బుధవారం ఉదయం కొండచరి యలు భారీగా జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఘాట్‌రోడ్డుపై పడటంతో ఆ సమయంలో వాహనదా రులు అటుగా రాకపోవడంతో పెద్దప్రమాదం తప్పినట్ల యింది. నిమిషంముందే ఓ భక్తులకారు ఘాట్‌లో బండరాళ్లు విరిగిపడిన చోటును దాటేయడంతో ఊపిరిపీల్చుకున్నారు. భారీ వర్షాలకు రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడ టంతో ప్రత్యేక బృందాలుగా ఉన్న టిటిడి ఇంజనీరింగ్ విభాగం, అటవీశాఖ, విజిలెన్స్ సిబ్బంది జెసిబిల సాయంతో ముద్దప్రాతిపదికన బండరాళ్లను, మట్టినితొలగించారు. దీంతో కొద్దిసేపు తిరుమలకు చేరుకునే వాహనాలు ఆగినా ఆ తరువాత పునరుద్దరించారు. రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను ముందుగానే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, సిఇ సత్యనారాయణ గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఆదేశాలివ్వడంతో భక్తులకు పెద్దగా ఇబ్బందులు కలగలేదు.

భారీ వర్షాలు కురుస్తుండటంతో తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయనేది గత రెండు దశాబ్ధాలుగా ఇంజనీరింగ్ నిపుణులు, ఐఐటి నిపు ణులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అల్పపీడనం ప్రభావం తిరుపతి జిల్లాపై తీవ్రంగా చూపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి బలమైన వర్షాలు కురుస్తుండటంతో గత మూడురోజులుగా తిరుమల, తిరు పతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు, గూడూరు, నాయుడుపేట,చంద్రగిరి, తలకోనప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల 24గంటల్లో 21మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా సరాసరి 201మిల్లీమీటర్లు వర్షపాతం నమోదుతో ప్రజలు వణుకుతున్నారు. అల్పపీడనం ప్రభావం తిరుమల, తిరు పతిలో తీవ్రంగా ఉంది. జలాశయాలు, చెరువుల్లోకి భారీగా వరదనీరుచేరి, రహదారులన్నీ జలమయంగా మారాయి.

**శ్రీవారిమెట్టుమార్గం మూసివేత:**
గత మూడురోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుం డటంతో తిరుమలకు ప్రధాన నడకమార్గమైన చంద్ర గిరి శ్రీవారిమెట్టుమార్గంలో వరదనీరు ఉధృతంగా >>2

## వర్షాలపై సిఎం సమీక్ష

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిన్నటి నుంచి నెల్లూరు, తిరుపతి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా వర్షం పడడం, ఆకస్మిక వరదలువచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండా లని సిఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత జిల్లాలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సిఎంవో అధికారులకు చంద్రబాబు నాయుడు సూచించారు.వర్షాలకు నలుగురు మృతి చెందారన్న కథనాలపై దృష్టి పెట్టాలన్నారు.

**ఆర్టీజీఎస్‌లో నిరంతర పర్యవేక్షణ**
వర్షాల పరిస్దితులపై ఆర్టీజీఎస్ నిరంతర పర్యవేక్షణ చేస్తోంది.4845 సర్వేలెన్స్ కెమెరాలతో వర్ష ప్రభావిత జిల్లాల్లో పర్యవేక్షణ, జిల్లాకో ప్రత్యేక కోఆర్డినేటర్‌గా దినేష్‌కుమార్ నియామక జరిగిన నేపథ్యంలో ఆర్టీజీఎస్ సేవలు విస్తృతమయ్యాయి.. క్షేత్రస్థాయిలో పరిస్థితులనుఎప్పటికప్పుడు తెలుసు కుంటున్న ఆర్టీజీఎస్. రిజర్వాయర్ల మట్టం, నదుల్లో ప్రవాహ స్థితిగతులను, వర్షపాతాలను రియర్ టైమ్‌లో ఆర్టీజీఎస్ పరిశీలిస్తుంది. ఆర్టీజీఎస్‌నుంచి పరిస్థితులను సిఇఒ కె.దినేష్ కుమార్ సమీక్షిస్తున్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆర్టీజీఎస్ సిబ్బందికి సూచించారు.



## సజ్జలకు పోలీసుల నోటీసులు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీనేత సజ్జల రామకృష్ణా రెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీ సులు జారీ చేశారు. టిడిపి కేంద్ర కార్యా లయంపై దాడి కేసులో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10.30 గంటలకు విచారణకు హాజరుకావాలని స్పష్టం చేశారు. వైఎస్సార్సీ అధికారంలో ఉండగా 2021 అక్టోబరు 19 ఆపార్టీకి చెందిన మూకలు టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైఎస్సార్సీ నేతలను పోలీసులు విచారించారు.

ఈ కేసులో సజ్జల ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైఎస్సార్సీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి దేవినేని, అవినాశ్, తలశిల రఘురామ్‌లను ఇప్పటికే పలు దుపాలుగా పిఎస్‌కు పిలిపించి విచారించారు. కేసు కొలిక్కి వస్తున్న నేప థ్యంలో దాడి ఘటనలో ప్రమేయం ఉన్న ముఖ్య నాయకులను విచారించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సజ్జలకు నోటీసులు జారీ >>2

## హైకోర్టుకు మరో ముగ్గురు న్యాయమూర్తులు

### న్యాయవాదులు కె. మహేశ్వరరావు, టి. చంద్రధనశేఖర్, చల్లా గుజరంజన్‌ను జడ్జిలుగా నియామకానికి కొలీజియం సిఫారసు

### ప్రస్తుతం హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుజరంజన్‌లను అదే హైకోర్టులో న్యాయమూర్తులుగా నియమించడానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌లతో కూడిన కొలీజియం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టులోని ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులను సంప్రదించి ఈ ముగ్గురినీ హైకోర్టు న్యాయ మూర్తులుగా నియమించాలని కోరుతూ మే 15న పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కొలీజియం పేర్కొంది. ప్రస్తుతం ఎపి హైకోర్టులో 26 మంది న్యాయ మూర్తులుపనిచేస్తున్నారు.వీరిలో సీనియర్ న్యాయ మూర్తి జస్టిస్ నరేందర్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు సిజెగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసినవ విషయం తెలిసిందే. సుప్రీం కోర్టు తాజాగా చేసిన ముగ్గురు పేర్ల సిఫారసులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తే హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరుతుంది. ఎపి హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జీల నియామకానికి ఆమోదం ఉంది. కుంచం సుశీలమ్మ కోటేశ్వరరావు దంపతులకు కుంచం మహేశ్వరరావు తిరుపతిలో జన్మించారు.

తిరుపతిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1998లో బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. అనంతపురం జిల్లా కోర్టులో మొదట్లో న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. తర్వాత ప్రాక్టీసు హైకోర్టుకు మార్చారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధ కేసులలో పట్టు సాధించారు. హైకోర్టు ప్యానల్ న్యాయ వాదిగా భారత బార్ కౌన్సిల్, ఎఫ్‌సీఐ, పలు బీమా సంస్థలకు న్యాయవాదిగా పనిచేసిన అనుభవం ఉంది. తండ్రి కోటేశ్వరరావు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. తూట శైలజ చంద్రశేఖరన్ దంపతులకు చంద్ర ధనశేఖర్ జన్మించారు. తిరుపతి జిల్లా సత్యవేడు స్వస్థలం, నెల్లూరు వీఆర్ >>2

## జత్వానీ కేసులో ఐపిఎస్ అధికారుల బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేసి వేదింపులకు గురి చేశారంటూ సినీనటి కాదంబరీ జత్వాని ఇచ్చిన పిర్యాదు ఆధారంగా పోలీసులు నమోదు చేసి కేసును ప్రభుత్వం సిఐడికి బదిలీ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ హైకోర్టుకు మంగళవారం నివేదించారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం ఐపిఎస్ అధి కారులు దాఖలు చేసిన వ్యాజ్యాలకు కౌంటర్ వేసేందుకు కొంత సమయం కావాలని కోరారు. దీంతో విచారణను న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ఈ నెల 23 కు వాయిదా వేవారు. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ గతంలోఇచ్చిన ఉత్తర్వులను పిటిషన్లపై తుది నిర్ణయం ప్రకటిం చేంతవరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేటు మద్యం దుకాణాలు అందుబాటులోకి

### రాష్ట్ర వ్యాప్తంగా 3396 దుకాణాలకు లైసెన్స్‌లు జారీ పూర్తి

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రైవేటు మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 3396 దుకాణాలకు లైసెన్సులకు జారీ ప్రక్రియ పూర్తి కావడంతో వాటిని దక్కించుకున్నవారు కొత్త ప్రాంగణాల్లో బుధవారం నుంచే వ్యాపారం మొదలు పెట్టారు. వారంతా తొలి విడత లైసెన్సు రుసుముల కింద ప్రభుత్వానికి రూ.330 కోట్లు చెల్లించాలి. ప్రతి దుకాణం నుంచివారం రోజులకు సరిపడా మద్యం నిల్వల కోసం లైసెన్సుదారులు ఏపీఎస్‌బీసీఎల్‌కు ఆర్డర్లు పెట్టారు. వాటి విలువ దాదాపు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకూ ఉంది. ఈ ఆర్డర్ల కోసం ఎక్సైజ్ శాఖ లైసెన్సీలకు ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చింది. వైఎస్సార్సీ హయాంలో గత ఐదేళ్లుగా కొనసాగిన ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళవారంతో కాలం చెల్లింది. రాత్రి 10 గంటలకు వాటన్నింటినీ మూసివేసిన ఎక్సైజ్ అధికారులు, ఆయా కాలం దుకాణాల్లోని మిగిలిన స్టాకు ఇతర వస్తువుల వివరాలన్నింటితో ఇన్వెంటరీ సిద్ధం చేశారు. బుధవారం ఆ స్టాక్‌ను డిపోలకు వస్తువులను స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లకు తరలించున్నారు. వైఎస్సార్సీ హయాంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో జే బ్రాండ్ల మద్యం మాత్రమే విక్రయించేవారు. వినియోగదారులు కోరుకున్న రకాలేవీ దొరికేవి కాదు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లన్నీ కనుమరుగు చేశారు. తాజాగా మద్యం వ్యాపారం ప్రైవేటు చేతుల్లోకి వెళ్లినందున వినియోగదారులు కోరుకునే బ్రాండ్లన్నీ అందుబాటు లోకి తీసుకురానున్నారు. లైసెన్సుదారులు ఆర్డర్లు పెట్టిన రకాలనే సరఫరా చేసేందుకు ఏపీఎస్ బీసీఎల్ సిద్ధమవుతోంది. ప్రధానంగా దేశవ్యాప్తంగా లభించే అన్నిబ్రాండ్లను వారంరోజుల్లో అందు బాటులో ఉంచనుంది. రూ.99కే క్వార్టర్ మద్యం విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నాలుగు నేషనల్ కంపెనీలు ఆ ధరలో అందిం చేందుకు సిద్ధమయ్యాయి. అవి రెండు మూడు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి.

## పార్టీకి రంగు కొలమానమా?

### క్యాంటీన్ల వివాదంపై ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్‌లకు టిడిపి రంగులు వేస్తున్నా రంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. గతంలో గ్రామసచివాలయాలకు బ్లూ కలర్ తొలగించాలని తీర్పు ఇచ్చిన విషయాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిని అధికార పార్టీకి ప్రచారానికి అనుగుణంగా రంగులు వేసారని తెలిపారు.ఈ దశలో రంగునుబట్టి పార్టీని ఎలా డిసైడ్ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. అన్నా క్యాంటీన్‌కు ఇంతకు ముందు ఏరంగులు వేశారని అడిగింది. అనంతరం ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 6 వారాలకు వాయిదావేసింది.

# భారీ వర్షాలతో అతలాకుతలం



బుధవారం ఒంగోలు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కలెక్టర్ అన్సారియా

>> చేరడంతో నడకదారిని ,మెట్టుమార్గాన్ని మూసివేశారు. భక్తుల రాకపోకలను గురువారం రాత్రి వరకు పూర్తిగా నిలిపివేశారు. తిరుమల కొండపై భారీగా వరదనీరు ప్రవహిస్తుండటంతో పాపవినాశనం మార్గం మూసివేశారు. జాపాలి ఆలయం, ఆకాశగంగ, శ్రీవారిపాదాలు వెళ్ళే దారులను మూసివేసి భక్తులను అనుమతించడం లేదు. బుధవారం ఉదయం నుండి గురువారం రాత్రి వరకు ఈ ఆంక్షలు అమలుకానున్నాయి.

**క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్ అన్సారియా**

జిల్లాను రెడ్‌జోన్‌గా ప్రకటించినందున జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో పాటు ప్రజలకు తాగునీటికి, విద్యుత్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి బుధవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ మదర్ థెరిస్సా కాలనీని సందర్శించి నల్లవాగును, అక్కడ పరిస్థితులను పరిశీలించి ఆ ప్రాంత వాసులతో మాట్లాడటం జరిగింది. ఈ కాలనీలో వర్షం నీరు నిల్వకుండా అవసరమైన పూడికతీత పనులు చేపట్టాలని అలాగే విద్యుత్‌కు, తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒంగోలు నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కేశవ రాజుగుంట, బాలరాంకాలనీ, నేతాజీకాలనీ, నెహ్రూ నగర్, మదర్ థెరిస్సా కాలనీ తదితర కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఉమ్మడి కడప జిల్లాను ముంచెత్తిన వాన**

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఉమ్మడి కడప జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఎడతెరపి లేని వర్షంతో సాయంత్రం 5గంటల నాటికే 14సెంమీమీటర్ల వర్షపాతం నమోదైంది. వీరపునాయుని పల్లె మండలం బుసిరెడ్డి గారి పల్లె వద్ద లో లెవెల్ బ్రిడ్జి కొట్టుకుపోవడంతో సమీప గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలతో కడప శివారులోని ఆదినిమ్మాయ పల్లె ఆనకట్ట వద్ద 22వేల క్యూసెక్కుల వరద నీరు పోటెత్తింది. ఈ నీటిని అంతా పెన్నా నదిలోకి పంపారు. మరో వైపు గండికోట ప్రాజెక్టుకు 6వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు జలవనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసులు వార్తకు తెలిపారు. ఈ నీరంతా మైలవరం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కుందూ నదిలో కూడ 14వేల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. రాజంపేట, నందలూరు మండలాల్లో 54.4, 48.8 మిల్లీ మీటర్ల వర్షంతో పాతూరు, తాళ్లపాక గ్రామాల్లో చేతికి వచ్చిన వరి వంట నీట మునిగింది. రైల్వే కోడూరులో గత 36గంటలకు 25సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కావడంతో ప్రధాన రహదారి జలమయం అయింది. శెట్టిగుంట పరిసర గ్రామాల్లో వరదనీరు పోటెత్తింది. రైల్వే కోడూరు గుంజన నది పరివాహక ప్రాంతాల్లో నివాసంఉంటున్నవారికి సహాయ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాజంపేట, రైల్వే కోడూరులో లోతట్టు ప్రాంతాలను సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.

**ఉధృతంగా ఎర్రవాగు, ఉప్పు వాగు**

గడిచిన మూడు రోజులుగా అల్పపీడన ప్రభావంతో కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం వేకువజాము నుంచి కందుకూరు పట్టణంలో భారీ వర్షం నమోదైంది. కందుకూరులో 102.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే లింగసముద్రంలో 97.6, గుడ్లూరులో 85.2, ఉలవపాడులో 72.6, వలేటివారిపాలెంలో 77.6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. బుధవారం కురిసిన వర్షానికి పట్టణంలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో పట్టణంలోలోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని జనార్ధన్ కాలనీ, ఉప్పు చెరువు, మహదేవపురం లేఅవుట్లలో వరదనీరు భారీగా చేరింది. ఆంధ్ర కాలనీ సమీపంలో ఉన్న ఉప్పువాగు పొంగి పొర్లి ఆది ఆంధ్ర కాలనీ, దివారిపాలెం, గనిగుంట, కాకుమానివారిపాలెం, లక్ష్మీ నరసింహాస్వామి, ఎస్టీ కాలనీ ప్రాంతాల ప్రజలు కందుకూరు పట్టణానికి రావడానికి రాకపోకలు జరగకుండా మున్సిపల్, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది పర్యవేక్షణలో నిలిపివేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు, వాగు దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచనలు ఇచ్చారు. అలాగే కందుకూరు కొండ ముదుసుపాలెం మధ్యలో ఉన్న ఎర్రవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో కందుకూరు, గుడ్లూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు20 గ్రామాలు కందుకూరు పట్టణానికి రాకపోకలు స్తంభించిపోయాయి.మరో రెండు రోజుల పాటు ఎడతెరిపి వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఇళ్ల వద్ద ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయట ప్రయాణం చేయవద్దని కోరుతున్నారు.

## మరో 24 గంటలు పాటు
# అప్రమత్తంగా ఉండాలి
### మత్స్యకారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీకృష్ణకాంత్

**ఇందుకూరుపేట (నెల్లూరు), అక్టోబరు16, ప్రభాతవార్త:** మరో 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవ్వరు వేటకు వెళ్లొద్దని జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ మత్స్యకారులకు సూచించారు. బుధవారం మండలంలోని మైపాడు సముద్రతీరంలో కలెక్టర్, ఎస్పీ పర్యటించి స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రంలో ఎవరు వేటకు వెళ్లరాదని, మరో 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో జలదంకి, కావలిలో అత్యధికంగా వర్షపాతం నమోదైనట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజనం, తాగునీరు, మందులు మొదలైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 500 మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరు అధైర్యపడొద్దని, జనజీవనానికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ మత్స్యకారులకు భరోసా ఇచ్చారు.

## కేంద్ర ఉద్యోగులకు మూడు శాతం డిఏ పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని (డిఎ) 3 శాతం పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. తాజా పెంపుతో ఇప్పవరకు ఉన్న 50 శాతం డిఏ 53 శాతానికి చేరనుంది. ఈ యేడాది జూలై 1వ తేదీ నుంచే దీన్ని అమలు చేయనున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. దీని వల్ల కేంద్ర ఖజానాపై రూ. 9,448 కోట్ల అదనపు భారం పడనుందని పేర్కొన్నారు. డిఏ పెంపుతో దాదాపు కోటిమంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ యేడాది మార్చిలో డిఏను 4 శాతం పెంచిన సంగతి తెలిసిందే. యేటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డిఏను కేంద్రం సవరిస్తూ ఉంటుంది.

## రూ. కోటి పైగా విలువైన
# పల్లాడియం లోహం స్వాధీనం
### నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులు



బుధవారం మీడియాతో ఎస్పీ దీపిక, పోలీసు అధికారులు

**అనకాపల్లి , అక్టోబరు 16 ప్రభాతవార్త:** సుమారు కోటి రూపాయల విలువైన పలాడియం మెటల్‌ను చోరీ చేసిన నిందితులను పరవాడ పోలీసులు నాలుగు రోజులలో పట్టుకుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. నిందుతులు ఏ1 చింతకాయల రాజు, (ముత్యా లమ్మపాలెం), ఏ2 ముదునూరు వినీత్‌వర్మ, (విజయనగరం జిల్లా) ఏ3 చింతకాయల మురళీ(ముత్యాలమ్మ పాలెం) ఏ4 కనుమూరి రామచంద్ర రాజు (అక్కిరెడ్డిపాలెం)లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఫార్మాసిటీలో రవీంద్ర హీరేయస్ కంపెనీ ,కార్బన్ ఉత్ప్రేరకాలపై సపోర్టు చేసే మెటల్ తయారీలో ఉందని ఈఉత్ప్రేరకాలు అనేక ఫార్మా కంపెనీలు ఉపయోగించే పల్లాడియం అనే ఖరీదైన లోహంతో తయారు అవుతాయని అన్నారు. యూనిట్ ప్రధాన వ్యాపారం తాజా ఉత్ప్రేరకాన్ని తయారు చేయడం వాడిన ఉత్ప్రేరకం యొక్క రీసైక్లింగ్ ఆప్రక్రియలో పల్లాడియం మెటల్‌ను డ్రైయర్‌లలో ఉంచి ఆరబెడతారని అన్నారు. ఈ నెల 9న ప్రొడక్షన్ బ్లాక్‌లోఉన్న డ్రైయర్‌లో రాత్రి పూట ఆరబెట్టడం కోసం 4.2 కిలోల పల్లాడియంను సాయంత్రం 4 గంటలకు ఉంచారని దానికి తాళం కూడా వేశారని అన్నారు. ఆ రోజు కూడా ఎప్పటిలాగే ఉదయం 8గంటల సమయంలో తాళంకప్ప లేకపోవడం డ్రైయర్ తెరవబడి ఆందులో నుంచి పల్లాడియం మెటల్‌ను దొంగతనం చేసినట్లుగా కంపెనీ యాజమాన్యం గుర్తించారని అన్నారు. అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్‌రావు పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీ కె.వి.సత్యనారాయణ పర్యవేక్షణలో 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు తానం శ్మనాన వాటిక వద్ద పై నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారు నుంచి ఈ కేసులో చోరి అయిన మెత్తం పల్లాడియం మెటల్‌ను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.



రాష్ట్రపతి ముర్ము బుధవారం అల్జీరియానుంచి మారిటానియాకు చేరుకున్న దృశ్యం

## న్యాయమూర్తులు

>> న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. మాజీ ఎజి పి .వేణుగోపాల్ వద్ద వృత్తిని ప్రారంభించారు. 2019లో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. ట్యాక్స్, రెవెన్యూ, భూసేకరణ, సివిల్, క్రిమినల్ చట్టాలపై అనుభవం గడించారు. చల్లా చంద్రమ్మ నారాయణ దంపతులకు గుణరంజన్ జన్మించారు. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందినవారు. తండ్రి నారాయణ న్యాయవాది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్ గుణరంజన్‌కు సోదరుడి వరుస అవుతారు. 2001 మార్చి 21న బార్ కౌన్సిల్‌లో పేరు నమోదుచేసుకున్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు వివిధ ట్రైబ్యునళ్లలో రెండు దశాబ్దాలుగా న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు. సివిల్, క్రిమినల్ చట్టాలతోపాటు విద్యుత్ సంబంధ పర్యావరణ, ట్యాక్స్,కంపెనీ లా, దివాలా తదితర చట్టాలపై అపార అనుభవంగడించారు. పలు ప్రఖ్యాత సంస్థలకు న్యాయ సలహాదారుగా వ్యవహరి స్తున్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 16/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 218665
2nd Prize Rs.7000/- 36481
3rd Prize Rs.3500/-
10533 19907 30782 31397 47234
47905 49105 51449 53199 89962
4th Prize Rs.200/-
3353 3995 4069 4509 4700
4896 7981 8872 9078 9809
5th Prize Rs.100/-
0088 2911 2958 3150 3558
4446 5916 8146 9609 9747
6th Prize Rs.50/-
0132 1466 2952 4469 5498 7529
0160 1524 2967 4471 5520 7766
0214 1666 3078 4563 5536 8210
0361 1877 3192 4593 5688 8594
0368 1891 3202 4673 5759 8815
0388 2062 3285 4680 5873 8816
0522 2152 3368 4721 6498 8909
0590 2227 3371 4739 6525 8959
0707 2411 3475 4816 6608 9077
0883 2429 3688 4893 7219 9095
1081 2513 3755 4933 7230 9409
1099 2536 3925 5024 7275 9473
1332 2618 4045 5109 7406 9490
1346 2735 4074 5135 7437 9549
1364 2785 4108 5222 7450 9589
1372 2832 4199 5278 7461
1413 2866 4360 5352 7478

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 670637
2nd Prize Rs.7000/- 31998
3rd Prize Rs.3500/-
03644 04728 06572 12918 21438
44334 49678 69216 69265 74373
4th Prize Rs.200/-
0473 1570 3240 3562 4976
5146 7744 9041 9268 9867
5th Prize Rs.100/-
1732 2942 4499 4652 4854
5448 6464 6571 6876 9227
6th Prize Rs.50/-
0185 1713 3072 4700 7110 8961
0239 1776 3302 4716 7486 8993
0337 1837 3359 4737 7635 9048
0347 1957 3391 4754 7661 9111
0490 1968 3472 4763 7730 9139
0563 2036 3494 5499 7767 9149
0649 2197 3522 5804 8118 9235
0717 2237 3552 5852 8150 9300
0765 2261 3623 5927 8154 9340
0782 2327 3688 5954 8245 9410
0792 2452 3784 6005 8259 9503
1402 2505 3835 6447 8275 9619
1434 2740 4133 6459 8374 9620
1525 2751 4221 6500 8500 9778
1533 2759 4339 6808 8721 9834
1668 2864 4386 6863 8796
1679 2933 4441 7107 8940

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 385999
2nd Prize Rs.7000/- 49768
3rd Prize Rs.3500/-
01490 09424 33220 51222 61195
66832 68159 71046 74985 82506
4th Prize Rs.200/-
0774 1045 1168 2778 4475
6047 6930 7222 7813 8035
5th Prize Rs.100/-
0324 1115 1551 1960 3184
6145 7195 7524 7808 9728
6th Prize Rs.50/-
0051 2065 3541 5188 6909 8728
0062 2266 3549 5357 7056 8845
0548 2322 3649 5607 7067 8891
0559 2431 3665 5678 7107 8941
0625 2473 3765 5759 7153 9112
0832 2870 3792 5792 7256 9352
0988 2917 3898 5917 7363 9665
1031 2919 4099 5942 7389 9726
1227 2982 4326 6045 7721 9744
1300 3106 4394 6111 7826 9762
1308 3111 4477 6112 8021 9807
1411 3113 4720 6413 8042 9882
1586 3230 4919 6452 8133 9917
1845 3291 4954 6833 8200 9943
1860 3297 5002 6845 8332 9954
1895 3384 5130 6867 8537
1949 3527 5131 6898 8693

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 173300
2nd Prize Rs.7000/- 60727
3rd Prize Rs.3500/-
01832 40975 41880 50157 51900
59611 64266 65831 76248 99280
4th Prize Rs.200/-
1921 2625 2698 4034 4343
5088 5468 5570 6740 6891
5th Prize Rs.100/-
1891 2390 3257 3274 4839
6285 7579 8077 9016 9109
6th Prize Rs.50/-
0414 2420 4213 5536 6503 8638
0518 2571 4341 5546 6571 8640
0548 2578 4422 5583 6722 8786
0599 2833 4455 5646 6764 8865
0631 3281 4520 5687 6900 8907
0683 3432 4648 5771 6931 8920
0701 3434 4875 5981 6991 9081
0875 3498 4932 5986 7022 9388
1010 3550 5020 5999 7051 9466
1251 3629 5025 6042 7069 9475
1394 3828 5032 6080 7470 9618
1432 3840 5064 6093 7543 9654
1713 3846 5079 6152 7636 9696
1822 3989 5085 6184 7755 9859
2150 3994 5219 6250 7859 9922
2262 4041 5294 6266 8053
2288 4118 5423 6350 8590

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 694855
2nd Prize Rs.7000/- 05419
3rd Prize Rs.3500/-
02283 04507 22949 40359 50481
65401 68402 70246 81258 87756
4th Prize Rs.200/-
0339 0394 0810 3530 3958
4718 5380 5591 5635 9982
5th Prize Rs.100/-
0823 1419 2513 4094 5622
8638 9050 9489 9907 9920
6th Prize Rs.50/-
0272 1813 4225 5450 7032 8266
0312 1989 4390 5494 7105 8320
0383 1993 4423 5847 7112 8526
0690 2139 4508 5870 7372 8583
0752 2224 4527 6046 7459 8775
1002 2302 4578 6246 7537 8814
1032 2329 4609 6264 7576 8994
1216 2387 4642 6331 7635 9065
1241 2459 4681 6379 7715 9224
1282 2553 4712 6448 7717 9506
1301 2678 4722 6518 7880 9776
1375 3703 4795 6571 7922 9836
1442 3822 4896 6634 7980 9844
1445 3993 4940 6662 8003 9950
1480 4087 5067 6679 8132 9981
1705 4174 5286 6870 8203
1805 4175 5397 6940 8249

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 251766
2nd Prize Rs.7000/- 21829
3rd Prize Rs.3500/-
10887 14033 32432 33789 57138
76264 78583 78828 93621 93685
4th Prize Rs.200/-
0211 0470 2049 2798 3446
3669 3820 7185 7881 8461
5th Prize Rs.100/-
0691 0780 5280 5642 5799
7016 8158 8425 8928 8960
6th Prize Rs.50/-
0134 1900 3398 4777 6490 8551
0182 1942 3403 4800 6622 8766
0315 2005 3538 4908 6656 8822
0345 2056 3689 5083 6914 8835
0452 2106 3786 5101 6960 9264
0648 2169 3877 5160 6975 9276
0683 2212 3899 5295 7105 9336
0729 2395 3922 5313 7218 9366
0834 2450 4159 5364 7230 9382
0851 2520 4165 5427 7371 9502
0859 2715 4192 5442 7415 9525
0863 2831 4396 5476 7532 9682
0908 2861 4425 5871 7644 9825
1099 2932 4530 6244 7681 9884
1696 3164 4547 6271 7899 9928
1711 3279 4620 6343 8473
1758 3329 4672 6443 8518

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 745268
2nd Prize Rs.7000/- 93869
3rd Prize Rs.3500/-
18529 21988 38093 41465 43883
45428 56659 59638 60363 75387
4th Prize Rs.200/-
0301 2167 3872 4731 5819
6366 7627 8523 9338 9967
5th Prize Rs.100/-
0726 0799 1801 4116 5556
6159 7110 8146 8540 9764
6th Prize Rs.50/-
0073 1273 3158 5066 6687 8118
0084 1331 3294 5074 6714 8140
0189 1391 3445 5112 6750 8193
0239 1531 3656 5195 6876 8599
0513 1804 3740 5247 6908 8958
0596 2096 3783 5390 7049 9035
0624 2308 3817 5545 7052 9078
0647 2347 3858 5559 7066 9138
0839 2358 4025 5990 7121 9281
0870 2395 4249 6113 7167 9470
0871 2742 4285 6161 7295 9528
0891 2744 4428 6227 7341 9542
0922 2760 4521 6336 7366 9730
0932 2777 4752 6450 7385 9920
0967 2887 4835 6548 7471 9965
1037 3020 4861 6555 7527
1042 3107 4957 6639 8039

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 434499
2nd Prize Rs.7000/- 58700
3rd Prize Rs.3500/-
10702 15329 16661 30271 34498
60492 60736 66311 78428 91790
4th Prize Rs.200/-
0574 2734 3795 3928 4010
7643 8895 9140 9806 9892
5th Prize Rs.100/-
0029 1350 3048 4574 5368
7075 7298 8966 9911 9986
6th Prize Rs.50/-
0141 2413 4616 6409 8034 9039
0263 2597 4627 6537 8039 9135
0287 2732 4799 6636 8117 9362
0341 2899 4867 6640 8208 9470
0482 2989 4902 6726 8217 9536
0730 3099 4948 6770 8249 9689
0796 3402 5041 6934 8346 9695
1150 3529 5405 7087 8365 9704
1188 3561 5460 7102 8396 9741
1240 3671 5620 7271 8640 9790
1528 3901 5908 7454 8644 9881
1643 3949 5941 7502 8722 9898
1654 4035 6036 7654 8764 9924
1879 4246 6091 7709 8796 9983
2167 4293 6114 7956 8856 9993
2199 4406 6155 7984 8979
2385 4423 6284 7991 9000

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 542814
2nd Prize Rs.7000/- 00063
3rd Prize Rs.3500/-
17229 20263 20309 28340 33985
74478 77645 78913 82116 96357
4th Prize Rs.200/-
1772 3647 3754 4847 5361
5455 7044 7397 8145 9971
5th Prize Rs.100/-
0870 3147 4826 5589 5876
6723 7573 8622 8904 9291
6th Prize Rs.50/-
0046 1916 2912 5276 6822 8643
0123 2010 3024 5363 6951 8752
0235 2014 3039 5515 6974 8896
0332 2046 3047 5570 7465 8899
0370 2047 3180 5599 7519 8965
0410 2202 3229 5711 7541 9062
0413 2247 3381 5789 7572 9110
0469 2289 3474 5824 7576 9160
0475 2378 3750 5941 7643 9246
0834 2408 3878 6098 7749 9259
1282 2437 3989 6246 7940 9265
1304 2474 4204 6274 7944 9425
1319 2497 4210 6372 8143 9474
1404 2583 4449 6504 8185 9650
1537 2653 4635 6529 8252 9683
1562 2670 4811 6796 8575
1729 2704 5221 6808 8620

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 264126
2nd Prize Rs.7000/- 23958
3rd Prize Rs.3500/-
07649 23974 29045 32782 54492
55993 58134 67689 75756 98536
4th Prize Rs.200/-
0199 3098 3331 4079 4879
5523 7275 7709 8347 8717
5th Prize Rs.100/-
1453 1602 2353 2672 5077
6006 6254 7436 8460 9166
6th Prize Rs.50/-
0020 1849 4181 6071 7831 8953
0046 1855 4291 6251 7939 8971
0098 1868 4319 6277 7978 9049
0225 1960 4348 6308 8068 9202
0256 2408 4647 6311 8215 9257
0365 2538 4658 6386 8230 9339
0642 2781 4800 6533 8242 9410
0693 2913 4913 6698 8254 9489
0711 3028 4975 6737 8344 9674
0731 3135 5091 6874 8360 9733
0886 3302 5110 7097 8369 9761
1035 3316 5164 7116 8383 9856
1277 3564 5226 7237 8556 9897
1496 3640 5362 7409 8614 9942
1727 3800 5365 7701 8765 9980
1757 4105 5427 7702 8906
1787 4169 5560 7784 8930

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 859322
2nd Prize Rs.7000/- 61988
3rd Prize Rs.3500/-
15635 26536 26858 37270 48804
61452 72561 83217 83772 94413
4th Prize Rs.200/-
0586 0775 3746 4246 5265
5413 6599 7024 7051 9356
5th Prize Rs.100/-
0539 1359 1468 2983 3094
3373 5438 5569 6662 9472
6th Prize Rs.50/-
0068 1627 3099 4296 6542 8085
0089 1816 3115 4583 6591 8395
0183 1829 3135 4752 6736 8441
0203 1875 3144 4985 6920 8610
0378 1941 3370 5063 7010 8732
0497 1946 3488 5088 7233 8895
0621 1976 3550 5103 7271 8925
0750 2387 3586 5112 7321 9014
0806 2454 3650 5115 7403 9036
0829 2479 3665 5231 7545 9226
0861 2556 3769 5277 7586 9267
0961 2568 3791 5625 7598 9315
1197 2573 3980 5689 7603 9763
1370 2728 4024 6027 7604 9852
1471 2909 4089 6057 7707 9917
1506 3059 4108 6384 7824
1609 3075 4286 6465 7923

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 193816
2nd Prize Rs.7000/- 82371
3rd Prize Rs.3500/-
14410 25220 25780 36354 36888
47911 58491 58852 69380 71492
4th Prize Rs.200/-
0162 0508 2395 4264 4480
4611 6396 6427 7021 9967
5th Prize Rs.100/-
1165 2051 2571 3489 3860
4815 4885 5124 7534 9992
6th Prize Rs.50/-
0013 1754 3321 4894 6518 8439
0089 1918 3366 4905 6574 8573
0152 1991 3428 4952 6579 8576
0251 1994 3467 4982 6699 8678
0268 2013 3734 5121 6914 8901
0327 2085 3742 5188 7143 9034
0409 2089 3781 5248 7268 9066
0419 2209 3950 5454 7390 9210
0470 2373 4072 5459 7541 9302
0558 2547 4118 5613 7570 9391
0590 2738 4127 5667 7597 9504
0669 2770 4206 5834 7718 9670
0684 3124 4237 6058 7941 9812
1153 3158 4241 6082 7984 9852
1180 3215 4607 6104 7989 9883
1285 3281 4880 6207 8129
1341 3283 4887 6388 8217


# పారిశ్రామికవేత్త లక్ష్యం

>> వేశంలో చర్చించారు.నూతన పారిశ్రామిక విధానం అమలు చేయడంతో పాటు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించే నూతన పారిశ్రామిక విధానంపై విస్తృత ప్రచారం చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది.ముందుగా పెట్టుబడులు పెట్టిన వారికి అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలు మంత్రిమండలిలో చేసారు.ఎక్కువ ఉద్యోగాలిచ్చే కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా మంత్రి మండలి ప్రతిపాదించింది.క్లీన్ ఎనర్జీ. పారిశ్రామిక పాలసీకి ఆమోదం మంత్రి మండలి తెలిపింది. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు.అయిదు జోన్లలో విశాఖ,రాజమండ్రి, తిరుపతి,విజయవాడ లేదా గుంటూరు.అనంతపురంలో అయిదు ఇన్నోవేషన్ హబ్‌లుంటాయన్నారు.ఆధునీక టెక్నాలజీని ప్రజలకు మరింత చేరువ చేస్తాం, కొత్త పాలసీలతో ఏపీలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి,.నాలెడ్జ్ ఎకానమీకి ఇన్నోవేషన్ హబ్‌గా మారాలన్నారు కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వొచ్చని చెప్పింది ఎన్టీఆర్ అన్నారు.తమ ప్రభుత్వం అది చేసి చూపిందన్నారు.,నదుల అనుసంధానంతోనే ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుతామన్నారు.

**ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దు**

ఎన్డీఏ ప్రభుత్వ ఉచిత ఇసుక లక్ష్యం నేరవేరి తీరాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.మంత్రి మండలి సమావేశం తరువాత అందుబాటులో ఉన్న మంత్రులతో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంపై ఫిర్యాదులు రావడం పట్ల అసహనం వ్యక్తం చేసారు.10 రోజుల్లో మార్పు రాకుంటే ఉపేక్షించనని స్పష్టం చేసారు. ఏ స్థాయిలో తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇసుక విరివిగా దొరకాలన్నారు.అన్ని బంధనాలు తొలిగించి, రవాణా, తవ్వకం చార్జీలు కూడా వీలైనంత తక్కువ ధర ఉండేలా చర్యలు తీసుకకుంటూ ఉచిత ఇసుక అందించి తీరాలని తేల్చి చెప్పారు.

## ఎపిని 2047 నాటికి స్వర్ణాంధ్ర మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణాంధ్ర మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.జీరో బడ్జెట్,నేచురల్ ఫ్మారింగ్‌కు ఎపిని చిరుమామాగా మారుస్తానన్నారు. ఈ ఏడాది నవంబరు మొదటి వారంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామన్నారు. ఎపి సచివాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మార్కెటింగ్ వచ్చేలా మన ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. గ్రీన్ ఎనర్జీ,నదుల అనుసంధానం, పోర్టులను కుడా అనుసంధానం చేస్తామన్నారు.49 బిలియన్ డాలర్ల ఎగుమతులు, రూ.30లక్షల కోట్ల పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు, ఉత్పత్తి వ్యయం తగ్గేలా చర్యలు ఉంటాయన్నారు.విశాఖ నుంచి భావనసాడు వరకు రహదారి నిర్మిస్తామన్నారు.భావనపాడులో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం,. ఉత్తరాంధ్రను కుడా పోర్టులు, టూరిజంతో అభివృద్ధి చెందులా కార్యాచరణ ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామన్నారు.ఇంతకు ముందే మంత్రివర్గ సమావేశం నిర్వహించామన్నారు, థింక్ గ్లోబల్లీ,యాక్ట్ గ్లోబలీ నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఒకే సారి ఆరు కొత్త పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రి యల్,క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలు తీసుకొచ్చామన్నారు. వన్‌ఫ్యామిలి- వన్ ఎంటర్‌ప్రెన్యూర్ నినాదంతో వెళ్తున్నామన్నారు, ఉద్యోగం చేయడం కాదన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయన్నారు. రాష్ట్రంలోమాదక ద్రవ్యాలు, డ్రగ్స్, అక్రమ మద్యం, బాదితుల పునరావాసం వంటి తదితర అంశాలపై అధ్యయనం చేయడంతో పాటు సిఫార్సులు చేసేందుకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదంతెలిపిందన్నారు

## గోధుమ సహా 6 పంటలకు ఎంఎస్‌పి పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పిఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్‌కు రూ.35 వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసింది. రబీ పంట సీజన్‌కు సంబంధించి నాన్, యూరియా ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీకి పచ్చజెండా ఊపింది.

2025,26 మార్కెటింగ్ సీజన్‌కు గాను రబీ పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. క్వింటాల్ గోధుమపై ఎంఎస్‌పిని తాజాగా రూ.150కు పెంచడంతో గతంలో రూ.2275గా ఉన్న కనీస మద్దతు ధర రూ.2425కు పెరిగినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

## నోటీసులు

>> చేశారు. ఈ పరిణామాల నడుమ తనపై ఎటాంటి కేసు లేకుండా ఎలా నోటీసులు ఇస్తారని సజ్జల మీడియాతో వ్యాఖ్యానించారు.రెడ్‌బుక్ రాజకీయాలకు ఎంత మాత్రం భయపడమన్నారు. చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలు ప్రజలు గమనిస్తున్నారన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 17-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పౌర్ణమి సా.4.56
రేవతి సా.4.19
వర్జ్యం : ఉ.5.48-7.12
దు.ఉ.10.04-10.51 (2) మ.2.45-3.32,
శుభసమయం: ఉ.7.40-8.10,సా.4.30-5.30
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** వాహనాలు, ఆరోగ్య విషయాలలో కాస్త మెలకువ అవసరం. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**మిథునం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. సోదరుల నుండి ఆస్తిలాభాలు పొందుతారు.

**కర్కాటకం:** సంఘంలో గౌరవం పొందుతారు. కళలు, రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారు సన్మాన యోగాలు పొందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. చర్చ గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** అందరిని ఆకట్టుకుని, ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**మకరం:** పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మీనం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## నేడు హర్యానా వెళ్లనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం హర్యానా పర్యటనకు వెళ్లనున్నారు. నయాబ్ సింగ్ సైనీ హర్యానా ముఖ్యమంత్రిగా రేపు ప్రమాణం చేయనున్నారు. ఆయన ఆహ్వానం మేరకు ఈ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు హాజరుకానున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 11 గంటలకు చండీఘర్ చేరుకుంటారు. 12 గంటల నుంచి 2 గంటల మధ్య పంచకుల సెక్టార్ 5లోని దసరా గ్రౌండ్‌కు సీఎం చంద్రబాబు వెళతారు. అక్కడ నయాబ్ సింగ్ సెనీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 3గంటల నుండి రాత్రి 7గంటల వరకు నిర్వహించే మీటింగ్‌లో పాల్గొంటారు. తర్వాత రాత్రి 10గంటలకు అక్కడి నుంచి సీఎం చంద్రబాబు బయలుదేరి విజయవాడకు వస్తారు.



## డి.సిఎం ఆదేశాలతో కృష్ణాజిల్లా 44 గ్రామాల్లో నీటి శాంపిల్స్ సేకరణ

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవకర్గంలోని 44 గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు నీటిశాంపిల్స్ సేకరిస్తున్నారు. గుడవాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో మూడు బృందాలుగా అధికారులు శాంపిల్స్ సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజ్ మాట్లాడుతూ 44 గ్రామాల్లో తాగునీటి వనరుల నాణ్యతను పరిశీలిస్తున్నామన్నారు. సేకరించిన శాంపిల్స్ ల్యాబ్‌లో పరీక్షిస్తున్నామని ఆయన తెలిపారు. 17న తేదీ సాయంత్రం వరకు పూర్తి స్థాయిలో రిపోర్టును అధికారులకు అందజేస్తామన్నారు. మూడు ఏడుళ్లుగా మరమ్మతులు లేకపోవడంతో ఫిల్డర్‌బెడ్లు పూర్తిగా పాడై నీటిని శుద్ధి చేయలేకపోతున్నాయన్నారు. ఫిల్డర్ మరమ్మతులు చేసేందుకు 3.30కోట్ల రూపాయలతో అంచనాలను ఉన్నతాధికారులకు పంపామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజ్ పేర్కొన్నారు.

## సమాజంలో అందర్నీ ఒకటి చేసేది క్రీడలే..

### 16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** 16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను సచివాలయంలోని రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈశా ఫౌండేషన్ వారు గ్రామోత్సవం అనే ప్రత్యేకమైన క్రీడ వేడుకను నిర్వహించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆటలు ఆడడం ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని, వ్యసనాలు అనారోగ్యకరమైన జీవనశైలి నుండి ప్రజలను బయటకు తీసుకురావడానికి సహాయపడుతుందని, కలిసి ఆటలు ఆడేటప్పుడు అందరూ తమ గుర్తింపులను వదిలి ఆటలో లీనమవుతారని, సామాజిక అవధులను దాటి అందరినీ ఒక్కటి చేసి సమాజంలో సామరస్యాన్ని ఆరోగ్యకరమైన పోటీస్ఫూర్తిని పెంపొందింస్తుందని ఆటగాళ్లలో ఆత్మగౌరవాన్ని ఆత్మవిశ్వాసం కలిగిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## విద్యార్థులను రోడ్డుపై నిలబెట్టిన యాజమాన్యం

### ఓ ప్రైవేటు కాలేజీలో దారుణం

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఫీజు కట్టలేదని సుమారు 30 మంది విద్యార్థులను బుధవారం తెల్లవారుజామున నుంచే రోడ్డుపై నిలబెట్టింది ఓ ప్రైవేటు కళాశాల యాజమాన్యం. విజయవాడనగరశివారుల్లోని కానూరు 100అడుగుల రోడ్డులోని ఓ కార్పోరేట్ కళాశాల స్టూడెంట్స్‌కి సకాలంలో ఫీజు కట్టలేదన్న సాకుతో ప్రిన్సిపాల్ పనిష్మెంట్ ఇచ్చారు, శిక్ష పేరుతో రోడ్డుపై నిలబెట్టించారు.. ఇళ్లకు ఫోన్లు చేసి ఏడుస్తూ తమ పేరెంట్స్ కు సమాచారం విద్యార్దులు సమాచారం అందించారు.. ఒకవైపు చదువుల ఒత్తిడి మరోవైపు ఫీజు కట్టకపోవడంతో అవమానం. పిల్లల గురించి ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు.

# 31న దీపావళి ఆస్థానం, నవంబరు 4న నాగుల చవితి

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 31తేదీ గురువారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరోజు ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని



ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు(మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

**నవంబర్ 4ననాగులచవితి," ఎద్దశేష వాహనం:** దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా నవంబర్ 4వతేదీ సోమవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవా హన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.

## రైల్వే బోర్డు కీలక విభాగాల సభ్యుల నియామకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం



**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 16 ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో కేంద్ర మంత్రి శాఖ పరి పాలన ప్రధాన కార్యాలయమైన రైల్వే బోర్డులో భారతీయ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (ఐఆర్ఎంఎస్)కు చెందిన నాలుగు కీలక విభాగాల సభ్యులు, మరో జనరల్ మేనేజర్ పోస్టులకు అర్హులైన అధికారుల నియామకానికి కేంద్ర క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రైల్వే బోర్డు ట్రాక్షన్/రోలింగ్ స్టాక్ సభ్యుడిగా బ్రజ్ మోహన్ అగర్వాల్‌ను, మౌలిక సదుపాయాలకల్పన విభాగం సభ్యుడిగా నవీన్ గులా టిని, భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్‌గా హరి శంకర్ వర్మ, మానవ నరుల విభాగం డైరెక్టర్ జనరల్‌గా ఆర్.రాజగోపాల్‌తోపాటు రైల్‌వీల్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌గా సివి రామన్‌లపేర్లను సూచిస్తు రైల్వే మంత్రిత్వశాఖ చేసిన సిఫార్సులను కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ ఆమోదించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# అందరికీ మంచి జరగాలని ప్రార్థించా

### తిరుమలలో తమిళనాడు మాజీ సిఎం ఓపిఎస్

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడులోని ప్రజలందరికీ మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు తమిళనాడు మాజీ సిఎం ఓ.పన్నీర్‌సెల్వం తెలిపారు. బుధవారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు: ఏఒ సంధ్యారాణి



**గురజాల, అక్టోబరు 16 ప్రభాతవార్త:** ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో సంధ్యారాణి హెచ్చరించారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని చర్లగుడిపాడు గ్రామంలో ఆమె పర్య టించారు. గ్రామంలోని ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. దుకాణంలోని స్టాక్, రిజిష్టర్, బిల్ పుస్తకాలను తనిఖీ చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్ప నిసరిగా బిల్లు అందించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈపాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. అలాగే పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అమెరికా టెక్సాస్‌లో రోడ్డు ప్రమాదం: తిరుపతి జల్లా చిట్టత్తూరు యువతి మృతి

### గ్రామంలో విషాదఛాయలు

**తొట్టంబేడు, అక్టోబరు 16 ప్రభాతవార్త:** బతుకుజీవనం కోసం అమెరికాలోని టెక్సాస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చిట్టత్తూరు గ్రామానికి చెందిన దేగపూడి భాస్కర్‌రెడ్డి, లత దంపతుల కుమార్తె దేగపూడి హరితకు 2022 ఫిబ్రవరి 11న కెవిబిపురం మండలం కాళంగి ఆదరం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ పూర్తిచేసిన సాయిచందుతో వివాహం జరిపించారు. మృతిచెందిన హరిత తండ్రి భాస్కర్‌రెడ్డి కెవిబిపురం మండలం అంజూరుపాళెం పాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంగా పని చేస్తున్నాడు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు పెద్దకుమార్తె హరిత సాఫ్ట్‌వేర్ పూర్తిచేసుకున్న అనంతరం ఉద్యోగాలవేటలో అమెరికాలోని టెక్సాస్ సమీపంలోని హరిత భర్త సాయిచందు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నాడు. భార్య హరిత మరో కొద్దిరోజుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగంలో చేరాల్సి ఉంది. వారం చివరి రోజుల్లో సెలవు కావటంతో హరిత, ఆమె భర్త సాయిచందు, తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామానికి చెందిన న్యాయవాది రమేష్‌నాయుడు కుమారుడు శివ(32). గూడూరుకు చెందిన తిరుమలగోపితో పాటు టెక్సాస్ నుంచి డల్లాస్‌కు



మృతిచెందిన చిట్టత్తూరు గ్రామానికి చెందిన హరిత(ఫైల్)

వెళ్ళి వస్తుండగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న హరిత, శివ, గూడూరుకు చెందిన తిరుమలగోపిలు అక్కడికక్కడే మృతిచెందారు. కారును నడుపుతున్న హరిత భర్త తీవ్రంగా గాయపడి కారులో నుంచి మంటలు రావడంతో సాయిచందు తీవ్రగాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఎన్నో ఆశలతో తమ బిడ్డల జీవితాలు ఉన్నతంగా ఉండాలని కాయకష్టం చేసి చదివించి వారిని విదేశాలకు పంపితే అక్కడ బిడ్డలు బాగుంటారనుకుంటే విధి వారిని దూరం చేసింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు గ్రామానికి చెందిన దేగపూడి భాస్కర్‌రెడ్డి, లతలు శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. తమ బిడ్డలు బాగుండాలనే కోరికతో లక్షలు వెచ్చించి వారిని విదేశాలకు పంపారు. అయితే వారు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబసభ్యుల రోధన వర్ణణాతీతంగా మారింది. తమ బిడ్డల భవిష్యత్తుకోసం అప్పులు చేసి వారిని విదేశాలకు పంపితే విగతజీవుగా మారడంతో వారి ఆర్తనాధాలను ఆపేందుకు ఎవ్వరితరం కాలేదు. ఎదురుగా వస్తున్న కారులో ఇద్దరు మహిళలు మాత్రమే నడిపినట్లు సమాచారం. మృతిచెందిన వారి మృతదేహాలను చేర్చేందుకు రెండురోజులు పడుతుందని సమాచారం. ఏది ఏమైనా అమెరికాలో మనదేశంలోని తిరుపతి జిల్లాకు చెందిన వారు మృతిచెందడంపై పలువురి హృదయాలను కలచివేసింది. కాగా ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డితో పాటు బంగారమ్మ కాలనీ వాసులు భాస్కర్‌రెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు.

## 'గేయ రామాయణాలు' ఆడియో ఆవిష్కరణ



ఆడియో ప్రతిని విడుదల చేస్తున్న శంకరాచార్యులు, గజల్ శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** డా.గజల్ శ్రీనివాస్ స్వరపరిచి, గానం చేసిన పోతన విరచిత భాగవతంలోని 108 ముఖ్య పద్యాలు, కవిత్రయం రచించిన ఆంధ్రమహా భారతంలోని 108 ముఖ్య పద్యాలు, డా.ముకుంద శర్మ వ్రాసిన గేయ రామాయణాల ఆడియోలను ఉత్తరాఖండ్ జ్యోతిర్మఠ్ శంకరాచార్య అవిముక్తేశ్వరానంద సరస్వతి స్వామి తిరువనంతపురం (కేరళ) పద్మనాభస్వామి ఏకాంత దర్శన అనంతరం వేలాదిమంది భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా శంకరాచార్య మాట్లాడుతూ సనాతన ధర్మంలోని అతిముఖ్యమైన రామాయణ, భారత, భాగవతాలు తెలుగు అడియోలను ఒకేరోజు ఆవిష్కరించడం అతిగొప్ప ధార్మిక కార్యక్రమం అన్నారు. వీటినీ స్వరపరిచి సందర్భ, తాత్పర్యసహితంగా అందరికీ అర్థమయ్యేలా గానం చేసిన డాక్టర్ గజల్ శ్రీనివాస్ అభినందనీయుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడియో తొలిప్రతులను సిఎల్ రాజాం దంపతులకు, మిజోరామ్ పూర్వ గవర్నర్ కుమ్మనం రాజశేఖర్‌లకు శంకరాచార్య అందించారు.

## నేటి నుంచి జరగాల్సిన నాగార్జున వర్సిటీ దూరవిద్య పరీక్షలు వాయిదా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు 16,ప్రభాతవార్త :** వర్సిటీలోని దూరవిద్య కేంద్రం గురువారం (17వ తేది)నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన యూజీ,పిజీ పరీక్షలను వాయిదా వేసినట్లు దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా విస్తరించిన అల్పపీడన ద్రోణి వల్ల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు.వాతావరణ పరిస్థితుల అనుకూలించని నేపథ్యంలో 17వ తేదీ నుంచి జరగాల్సిన మొదటి సెమిస్టర్,మూడవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశామని,ఈనెల 27నుంచి జరగాల్సిన రెండవ సెమిస్టర్,నాల్గవ సెమిస్టర్ పరీక్షలు యధావిధిగా కొనసా గుతాయని పేర్కొన్నారు.అలాగే వాయిదా పడ్డ 1వ,3వ సెమిస్టర్ పరీక్షలు నవంబర్ 17వ తేదీ నుంచి నిర్వహిస్తామని ఆయన తెలిపారు.పరీక్షా కేంద్రాల కోఆర్డినేటర్లు,చీఫ్ సూపరింటెండెంట్‌లు విద్యార్థులకు ఈ సమాచారం చేరవేయాలని ఆదేశించారు.

## ఏఎన్యూలో నేటి నుంచి అథ్లెటిక్స్ పోటీలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు 16,ప్రభాతవార్త :** వర్సిటీలో ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి 35వ దక్షిణ మండల జూనియర్ బాలబాలికల అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వహణ కార్యదర్శి ఏ.గౌతమ్ కిరణ్ తెలిపారు.బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో అథ్లెటిక్స్ పోటీలు వివరాలను ఆయన ప్రకటించారు.ఈనెల 19వరకు జరిగే ఈ పోటీలకు వర్సిటీలోని సింథటిక్ ట్రాక్‌లో నిర్వహిస్తామన్నారు.సౌత్‌జోన్ లోని ఆరు రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతం నుంచి అండర్ 14,16,18,20 విభాగాల్లో 848మంది క్రీడాకారులు హాజరవుతా రని పేర్కొన్నారు.మొత్తం బాలబాలికలకు 50చొప్పున ఈవెంట్లు నిర్వహిస్తామని వివరించారు.పోటీల నిర్వహణకు 80మంది టెక్నికల్ ఆఫీషియల్స్‌ను నియమించామని, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు కే.విజయ టెక్నికల్ ఆఫీషియల్స్ గా వ్యవహరించి పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు. క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్(చిన్ని) పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్రకుమార్, యూనివర్సిటీ విసి ఆచార్య గంగాధర్‌రావు,రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి,రిజిస్ట్రార్ సింహాచలం,వ్యాయామ విద్య డైరెక్టర్ ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ తదితరులు పాల్గొంటారని గౌతమ్‌కిరణ్ తెలిపారు.

## ఆత్మకూరు డివిజన్‌లో విస్తృతంగా వర్షాలు

### పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు

### సహాయక చర్యల్లో యంత్రాంగం

**ఆత్మకూరు, అక్టోబరు16ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వలన ఆత్మకూరు డివిజన్‌లో గత రెండు రోజులుగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి.

దీంతో పలు ప్రాంతాల్లోని వంకలు, వాగులు పొంగి ప్రవహి స్తున్నాయి. పెన్నా పరీవాహక ప్రాంతాల్లోని ముంపుకు గురయ్యే ప్రాంతాల్లోని కుటుంబాలను పునరావసకేంద్రాలకు తరలించారు. వారికి వసతులను అధికారులు సమకూర్చారు.

అనంతసాగరం, చేజర్ల ప్రాంతంలో జరుగుతున్న పునరావాస కార్యకలాపాలను ఆర్‌డిఒ పావని, డియస్పీ వేణుగోపాల్‌లు పరిశీలించారు. ఈ వర్షాల వలన ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించకుండా డివిజన్ పరిధిలోని అధికార యంత్రాం గమంతా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.





నల్లవాగును పరిశీలిస్తున్న డిఎస్పీ వేణుగోపాల్ , ఆర్‌డిఒ పావని,తదితరులు

## తిరుమల సమాచారం



## ఎడతెరపిలేని వానతో తిరుమల జలాశయాల్లోకి భారీగా వరదనీరు

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమలలోని ఐదు జలాశయాలకు వరదనీరు చేరుతోంది. తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు తలెత్తే పరిస్థితి ఉన్న సమయంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో వరుణదేవుడు అల్పపీడనం రూపంలో వర్షాలు కురిపిస్తున్నాడు. గత మూడురోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాలకు కొండల్లోంచి వస్తున్న భారీ వరదనీరు జలాశయాల్లోకి చేరుతోంది. బుధవారం సాయంత్రా



నికి తిరుమలలోని పాపవినాశనం డ్యామ్‌కు 122.5ఎల్‌జి నీరు, గోగర్భమ్‌డ్యామ్‌కు 137.5ఎల్‌జి నీరు, ఆకాశగంగ 52.4ఎల్‌జి, కుమారధార ప్రాజెక్టుకు 95.16ఎల్‌జి, పసుపుధారప్రాజెక్టుకు 43.06ఎల్‌జి నీరుచేరింది. 150 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. ఈ వరదనీరు మరో పదిరోజుల అవసరాలకు సరిపడేలా చేరిందని టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం వర్గాలు తెలిపాయి. ఇలాగే మరో రెండురోజులు వరదనీరు చేరితే తిరుమలలోని జలాశయాలన్నీ పూర్తిగా నిండిపోతాయని సమాచారం. తిరుమలఅంతటా ప్రధాన తాగునీటిని అందిస్తున్న గోగగర్భమ్‌డ్యామ్‌కు పూర్తిస్థాయి 2,894అడుగుల సామర్థ్యం. పాపవినాశనమ్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 697.14అడుగులు ,ఆకాశగంగ జలాశయమ్ 865మీటర్లు పూర్తిస్థాయి సామర్థ్యం , కుమారధార తీర్థమ్‌డ్యామ్ పూర్తిస్థాయినీటి మట్టం 898.24 మీటర్లు ,పసుపుధారడ్యామ్ సామర్థ్యం 898.28మీటర్లు ఉంది.మళ్ళీ రానున్న రెండురోజులు భారీ వర్షాలు కురిస్తే గురువారం కూడా ఇదే పరిస్థితి ఎదురుకానుందనేది సమాచారం. తిరుపతి జిల్లాలో తిరుమలతోబాటు తిరుపతి,ఏర్పేడు, రేణిగుంట, సత్యవేడు, గూడూరు, తడ, సూళ్ళూరుపేట.నాయుడుపేట ప్రాంతాల్లో దాదాపు అన్ని మండలాలు, ముఖ్య పట్టణాల్లో పరిస్థితి వరదనీటితో రోడ్లన్నీ, కాలనీలు జలమయంగా మారాయి.



## పరవళ్లు తొక్కుతున్న కపిలతీర్థ జలపాతం

### వరదనీటి ఉధృతితో భక్తుల స్నానాలు రద్దు

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండల్లోంచి పవిత్రమైన ఔషధమూలికలతో కలసి వరదనీరు మాల్వాడిగుండం మీదుగా పవిత్రమైన శైవాలయం కపిలతీర్థం జలాశయానికి చేరుతోంది. కొండల్లోంచి వరదనీరు భారీగా పరవళ్ళు తొక్కుతూ ఉధృతిగా వస్తుండటంతో కపిలతీర్థంలో భక్తులను స్నానాలకు అనుమతించడంలేదు. తిరుపతి పరిసరాల్లోని ప్రజలేగాక అయ్యప్ప భక్తులు తెల్లవారుజాము నుంచి నిరంతరాయంగా కపిలతీర్థంలో పుణ్యస్నానాచాలరిస్తారు. అలాంటిది తుఫాన్ ప్రభావంతో వరదనీరు భారీగా చేరుతుండటంతో కొండల్లోంచి దుముకుతున్న వరద ఉధృతికి బండరాళ్ళు, విషపురుగులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులను స్నానాలకు టిటిడి అనుమతించడంలేదు. సెక్యూరిటీ సిబ్బందిని నియమించి భక్తులు ఎవరూ జలపాతం వైపు వెళ్లకుండా నియంత్రిస్తున్నారు.

## జనవరి సేవా టిక్కెట్లు 19న విడుదల

### 21న ఆర్జితసేవా టిక్కెట్లకు పేర్లు నమోదు



**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2025 జనవరి నెలకు ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశదర్శనాలు టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. జనవరి నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 19వతేదీ శనివారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 21వతేదీ ఉదయం 10గంటల వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు ఈనెల 21వతేదీ నుండి 23 మధ్యాహ్నం 12గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టిక్కెట్లు మంజూరవుతాయి. ఇక వర్చువల్ ఆర్జితసేవల్లో కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తోంది. అంగప్రదక్షణ టోకెన్లను 23వ తేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు జనవరినెలకోటా ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3గంటలకు వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాళ్ళు దర్శన కోటా విడుదలవుతుంది. 24వతేదీ మధ్యాహ్నం 3గం టలకు గదుల కోటా ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు, దర్శన టిక్కెట్లను "హెచ్‌టిటిపిఎస్:/టిటిదేవస్థానమ్స్. ఎపి, జివోవి. ఇన్" వెబ్‌సైట్ ద్వారానే బుక్ చేసుకోవాలని టిటిడి తెలిపింది.


పంజాబ్ నేషనల్ బ్యాంకు ...విశ్వాసానికి మరో పేరు ! punjab national bank ...the name you can BANK upon!

జోనల్ ఆఫీస్: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500004.
ఫోన్: Tel-040-24475118 ఈ-మెయిల్: zohydsec@pnb.co.in

**టెండర్ నోటీసు**

పంజాబ్ నేషనల్ బ్యాంక్, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల (రెగ్యులేషన్) చట్టం, 2005 ప్రకారం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ లైసెన్స్ పొందిన ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నుండి హైదరాబాద్ జోన్‌లో ఉన్న బ్రాంచ్‌లు / కరెన్సీ చెస్ట్‌ల కోసం క్యాష్ వ్యాన్‌ల సేవలను అందించడానికి టెండర్‌ను ఆహ్వానిస్తుంది. పని అంచనా వ్యయం రూ. 4.23 కోట్లు: EMD: రూ. 8.46 లక్షలు; టెండర్ ధర రూ. 2,950 (incl. GST @ 18%). దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ 06.11.2024 సా॥ 15:30 గంటల వరకు. వివరాల కోసం, మా వెబ్‌సైట్ https://pnbindia.in ని సందర్శించండి. పైన పేర్కొన్న పనుల్లో ఏవైనా మార్పులు చేర్పులు ఉన్నచో ఇవే వెబ్ సైట్లో తెలియజేయబడతాయి, మా వెబ్‌సైట్ https://pnbindia.inలో మాత్రమే విడుదల చేయబడుతుంది, దీనిని ఉద్దేశించిన బిడ్డర్లు తరచుగా ఈ వెబ్ సైట్ సందర్శించగలరు.

ఆసక్తిగల బిడ్డర్లు తమ దరఖాస్తును నిర్దేశిత ఫారమ్‌లో నిర్దేశిత పత్రాలతో పాటుగా డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డికాపూల్, హైదరాబాద్ - 500004 చిరునామాకు చేరుకోవాలి.

తేదీ: 17.10.2024 , ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

వార్త

సాహిత్యం ఆకస్మాత్తుగా లభించదు.
తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం
సాహిత్యాన్ని పొందగలం.

-అబిగైల్ అడమ్స్

# ప్రమాద 'భారం' తగ్గదా?

ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు వందలు కాదు, వేల సంఖ్యలో రోడ్డుప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్నిసమీక్షలు, సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయి. ఏ మాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్న భరోసా లేదు. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు వికలాంగమో, వీర స్వర్గమో అన్నట్లు దాపురించాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాలు భారీగానే జరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవై ఒక్కవేల రోడ్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాల్లో లక్షాఅరవై ఎనిమిది వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది గాయపడ్డారు. అంతకుముందు యేడాది 2021తో పోలిస్తే దాదాపు పన్నెండు శాతం ప్రమాదాలు పెరగగా మరణాలు తొమ్మిదిన్నర శాతం పెరిగాయి. గత యేడాది మరింతగా పెరిగి మరణాల సంఖ్య గతంలో ఎన్నడూలేని విధంగా ఎగబాకాయి. 2022లో రహదారి ప్రమాదాలలో జాతీయ రహదారులపైనే ముప్పైమూడు శాతం ప్రమాదాలు జరిగాయి. వాటిలో ముప్పైఆరు శాతం మరణాలు రహదారులపైనే చోటు చేసుకుంటున్నాయి. ఇక 2022లో 72 శాతం రహదారి దుర్ఘటనలు జరగ్గా 70 శాతం వ్యక్తుల మరణాలకు అతివేగమే కారణమయ్యాయని అధ్యయనాలే వెల్లడిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవైశాతం వరకు ముప్పైఐదేళ్ల లోపు ఉన్నవారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిల్లో మూడోవంతు ద్విచక్ర వాహనాలే కారణం కావడం, హెల్మెట్లు ధరించకపోవడం వల్ల మరణించేవారే ఎక్కువ మంది ఉంటున్నారు. ఆటోరిక్షాల వల్ల కూడా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా, అరవైవేల మందికిపైగా గాయపడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో లక్షాయాభైవేల మంది ప్రాణాలు కోల్పోగా మూడు లక్షల మందికిపైగా క్షతగాత్రులయ్యారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. బుధవారం మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో జరిగిన దుర్ఘటనలో ఏడుగురు మరణించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఘటనలో మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణానాతీతం. ప్రమాదాలకు గురై అసువులు బాసిన వారి శవాలను స్వగ్రామా లకు తీసుకువెళ్లే ఆర్థిక స్తోమత లేక బంధువులు అక్కడి కక్కడే ఖననం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తమ ఆప్తులను కడసారి చూడడానికి నోచుకోని వారు ఎందరో ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే బయటకు వెళ్లిన మనిషి తిరిగి వచ్చేవరకు నమ్మకంలేని పరిస్థితులు దాపురించాయి. పెరుగుతున్న ఈ ప్రమాదాలకు బలైపో తున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు. వేలాది మందిని పొట్టనపెట్టుకుంటున్న ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదేమో ననిపిస్తున్నది. అధ్యయన కమిటీలు, నివేదికలు పరిశీలించి నిర్దిష్టమైన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఇలా ఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నోయేళ్ల నుంచి అటు రాష్ట్ర ప్రభుత్వాలు ఇటు కేంద్రప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నాయి. దేశస్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నివారణపై ఉపరితల రవాణా శాఖా మంత్రి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డు భద్రతాట్రాఫిక్ నియంత్రణ బోర్డును జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తూ 2007 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. రోడ్ల డిజైన్ నిర్మాణ ప్రణాళికలో భద్రతను అంతర్భాగం చేయాలని నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. దీనికి తోడు రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇచ్చినవారిని, ప్రమాదానికి గురై రోడ్డుపై కొట్టుమిట్లాడుతున్న వారిని సకాలంలో ఆస్పత్రికి తరలించిన వారికి ప్రోత్సాహకాలుఇవ్వాలని నిర్ణయించారు. వాస్తవంగా 2020 నాటికి రోడ్డు ప్రమాదాల మరణాలు సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యం కాదనే వాస్తవాన్ని గ్రహించి లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది.అయినా ఆ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడంలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే ఈ ప్రమాదాలు మరింత పెరిగి మృతులు, క్షతగాత్రుల సంఖ్య అందుకోలేనంత స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ప్రధానంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి. మద్యం సేవించి మరణాలకు కారకులైన చోదకులను జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం లాంటి చర్యలు చేపట్టాలి.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరువళ్ళువర్

వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే, మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.



ఆర్థర్ మిల్లర్

# ప్రజావాక్కు



### కెనడాతో భగ్గుమన్న దౌత్యం

సిక్కు వేర్పాటువాది, ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌హత్యోదంతం తాజాపరిణామాలు ఒక్కసారి భారత్, కెనడా దౌత్య సంబంధాల్లో మంటలు రాజేశాయి. నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరు చేర్చడంతో భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి అందుకు నిరసనగా ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను బహిష్కరించి అక్టోబర్ 19లోపు దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. కెనడాలో ప్రవాస భారతీయులపై తరచుగా దాడులు జరుగుతున్నాయి.అక్కడి హిందూ ఆలయాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ చర్యలపై స్పష్టమైన ఆధారాలతో భారత్ ఫిర్యాదు చేస్తున్నా ఖలిస్తాన్ తీవ్రవాదుల రాజకీయ మద్దతున్న కెనడా ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకునేందుకు నిరాకరిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రుజువు కాని నేరానికి శిక్ష

వేరే దేశాలలో ఏమోకాని మనదేశంలో మాత్రం నేరం చేశారనేనెపంతో ముందుగా జైళ్లలోవేస్తారు. ఆ తరువాత పనిని కోర్టులు ఏళ్ల తరబడి వాయిదాల మీద వాయిదాల వేసుకుంటూ వచ్చి ఎప్పటికో తీర్పులు చెబుతాయి. చిన్న నేరానికి ఏ రెండేళ్ల శిక్ష పడిందనుకుందాం. కానీ అప్పటికే ఎన్నో ఏళ్లు కారాగారవాస శిక్షను అనుభవిస్తాడు. ప్రొఫెసర్ సాయిబాబా విషయంలో ఇదే జరిగింది. పదేళ్ల కారాగారశిక్షను అనుభవించాక నిర్దోషిగా కోర్టువారు విడిచి పెట్టారు.న్యాయం చెప్పడానికింత జాప్యమా! ఈ సూత్రాలు న్యాయస్థానాలకు, ప్రభుత్వాలకు తెలియనివి కాదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### కక్షసాధింపు తగని పని

తప్పు చేసినవారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలి. కఠినంగ శిక్షించాలి. అంతేకాని తమకు గిట్టని వారు పదవిలో ఉన్నారనే కోపంతో ఏ తప్పు చేయకపోయినా వారిపైదర్యాప్తు సంస్థలని ఉసిగొల్పడం విచారణల పేరిట వేధించడం, నెలల తరబడి జైళ్లలో ఉంచటం, ప్రజల నుంచి దూరం చేయడం సరికాదు. ఇంత చేసి వీరు సాధించింది ఏంటి?

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఎంఎంటిఎస్‌ల సంఖ్యను పెంచాలి

సామాన్యులకు అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గం ఎంఎంటిఎస్. ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెట్టే ఈ రైళ్లు నగర ప్రజల జీవితంలో భాగం అయ్యాయి. మరి అంతటి గొప్ప రవాణా వ్యవస్థను రైల్వే అధికారులు తగ్గించడం భావ్యం కాదు. నిత్యం నగరంలో ఎందరో ఉద్యోగులు చాలా సౌకర్యంగా చవకగా ఉండే ఈ ఎంఎంటిఎస్‌లను వినియోగిస్తున్నారు. అటువంటి తరుణంలో వీటి రవాణా కుదించడం సరైన వేళకు రాకపోవడం నగర ప్రయాణికులకు ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యంగా మహిళలకు ఎంతో భద్రతాపరంగా అందుబాటులో ఉన్న ఈ రైళ్ల సంఖ్యను పెంపొందించాలి. అందుకు కొంత మేర ఛార్జీలు పెంచినా ప్రయాణీకులకు పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ రెండు దశాబ్దాలుగా వీటిపై ఆధారపడిన నగర ప్రయాణికులకు మరింత చేరువ అయ్యేలా చూడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య భయం గొలిపే స్థాయిలో పెరిగిపోతోంది. ఏ వార్తాపత్రికలను తిరగేసినా భయంకరమైన రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో మృత్యువాతకు గురైన అభాగ్యుల ఫొటోలు ప్రతిరోజూ పత్రికలలో దర్శనమిస్తాయి. వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయాయి. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారుకావడం, ట్రాఫిక్ నిబంధనలను కనీసం పాటించకపోవడం, మితిమీరిన వేగం, కాలం చెల్లిన వాహనాలు,పరిమితికి మించిన లోడ్ పరుగులు తీసే లారీలు, ట్యాంకర్లు రోడ్డు ప్రమాణాలకు నేపథ్యంగా నిలుస్తున్నాయన్నది వాస్తవం. దీనికితోడు ఇటీవల కాలంలో సెల్ రైడింగ్ విపరీతంగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

### అధ్వాన్నంగా మారిన జాతీయ రహదారి

హన్మకొండ జిల్లా నుండి మంచిర్యాల వరకు గల జాతీయ రహదారి గోతుల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తాయి. ఇసుక లారీలు కూడా ప్రయాణించడం వల్ల రోడ్డు కంకర తేలి పెద్ద పెద్ద గోతులు ఏర్పడి రోజుకు అనేక ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ ఉన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని మనవి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

# మన రైతులకు 'సాంకేతిక స్వాతంత్ర్యం' వచ్చేదెప్పుడు?

**భారత వ్యవసాయం అంతర్జాతీయ స్థాయికి చేరాలంటే కేంద్రప్రభుత్వం ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో అన్ని పంటలకు, ప్రాంతాల రైతులకు అందచేయాలి. పండించిన పంటలను విదేశాలకు ఎగుమతిచేసేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రణాళికలు తయారు చేయాలి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇతర దేశాల్లో భారతీయులు శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా, ప్రపంచస్థాయికి చేరుకున్నారు. అందరికన్నా ఎక్కువగా కష్టపడి పేరు తెచ్చుకున్నారు. అందరితో పోటీపడగలుగుతున్నారు. రైతులు అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తిలో నాణ్యత సాధించాలంటే అనేక అంశాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నది.**

చెంగల్ రెడ్డి

రైతులు ప్రతినిత్యం సమస్యలను ఎదుర్కొంటూనే ఉన్నారు. రైతులకు స్వతంత్రం వచ్చింది కానీ విముక్తి రాలేదు. వ్యవసాయం ప్రారంభించిన ప్రతి సంవత్సరం పంట ఎదుర్కొనే సమస్యలు రుణాల కొరత,విత్తనాల నాణ్యత, పురుగుమందులు, ఎరువుల ధరలు, సలహా ఇచ్చేవారు లేకపోవడం, కూలీలు అందుబాటులో ఉండకపోవడం, మార్కెట్లో మోసాలు, అధిక ఖర్చులు, తక్కువ ధర ఇవన్నీ చూస్తే రైతుకి తను ఎంత కష్టపడినా అభివృద్ధి లేదు, ఆదాయం లేదనేటువంటి విషయం అర్థమైపోతుంది. దానితో వైరాగ్యం వస్తుంది. బిడ్డలకు ప్రతినిత్యం బోధించేది చదువుకో పట్టణాలకు వెళ్లిపోయి ఉద్యోగం చేసుకోఅని. కారణం గత 30సంవత్సరాలలో ఉత్పత్తి పెరగలేదు. రాజకీయ నాయకులు హామీలు,ఉద్యోగులు వలన కష్టం తగ్గటంలేదు. లాభం కలగటం లేదు. ఎంతకాలం ఇలా కష్టపడాలో అనేటువంటి బాధకు అంతులేకుండా ఉంది.పరిష్కారాలు ఉన్నాయి. కానీ రైతులు సొంతంగా తెలుసుకునే దానికి అవకాశం లేదు.వాళ్లకి సంఘాలులేవు. కేంద్రప్రభుత్వ విధాన లోపాలు, మార్కెట్ మోసాలు, విదేశాల్లో అభివృద్ధి, రైతులకు చెప్పే దిక్కులేదు. దీనివలన రైతులకు ఈ నిరాశనిస్పృహలు ఎక్కువవుతున్నాయి. నీరు, కరెంటు, ఎరువులు, రుణాలు ఇస్తున్నామని పాలకులు చెప్తున్నారు కానీ రైతులెందుకు ఎవరికి లాభం రావడం లేదు. ప్రతి ఐదు సంవత్సరాలకు అప్పులు పెరిగిపోతున్నాయి. రైతు సాధికార సంస్థలైన పంచాయతీరాజ్, నీటికీరువా సంఘాలు, సహకార సంఘాలు మార్కెట్ కమిటీలు అన్నింటిని రాజకీయాలు నిర్వీర్యం చేశాయి. అన్ని రంగాలలో ప్రపంచస్థాయికి చేరిన భారత దేశం వ్యవసాయరంగంలో అట్టడుగున ఉన్నది. భారతదేశంలో 2004లో హెక్టారుకు పత్తి ఉత్పత్తి 446 కిలోలు, 2024లో 470కిలోలు. చైనాలో 2004లో హెక్టారుకి 496 కిలోలు, 2024లో ఉత్పత్తి 1990 కిలోలకు పెరిగినది. మొక్కజొన్న భారతదేశంలో హెక్టారుకు 6100 కిలో, అమెరికాలో 11వేల కిలోలు,సోయాబీన్ మనదేశంలో హెక్టారుకు 1200వేల కిలోలు, బ్రెజిల్ దేశంలో 3600 కిలోలు. అమెరికా, బ్రెజిల్ చైనాలో అధిక ఉత్పత్తికి కారణం కేవలం అధిక ఉత్పత్తి రోగ నిరోధక మార్పిడి విత్తనాలు. అమెరికాలో 2002 సంవత్సరం నుండి మొక్కజొన్న, సోయా, టమాటో, ఆపిల్, బంగాళాదుంప తదితర అనేక పంటల ద్వారా రైతులు లాభాలు పొందగలుగుతున్నారు. భారత ప్రభుత్వం 2007 సంవత్సరం అమెరికా, బ్రెజిల్ దేశాలలో అక్కడి రైతులు పండించిన జన్యుమార్పిడి తిండి పదార్థాలను భారతదేశంలోకి దిగుమతికి అనుమతించింది. భారత ప్రభుత్వం జన్యుమార్పిడి వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందచేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానికి ఉంది. కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం భారత రైతుల అతిముఖ్య సమస్య. వ్యవసాయాన్ని యాంత్రీకరణ చేయడంలో కేంద్రప్రభుత్వం కనీస ఫలితాలను సాధించలేకపోయింది.



అమెరికా, చైనాలో పంటలలో దాదాపు 70 శాతం ప్రాసెసింగ్ చేయగలిగారు. భారత్‌లో ఇది కేవలం ఐదు శాతం మాత్రమే. రైతులు 75 సంవత్సరాల నుంచి పార్లమెంట్‌కు, అసెంబ్లీ, పంచాయితీ ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నారు. ప్రతినిత్యం వాళ్లు ఎదుర్కొనే సమస్యలలో ఎటువంటి మార్పులు లేవు. పంటకు రోగం వస్తే షాపు యజమాని చెప్పినట్లు మందులు కొడతారు. కానీ వ్యవసాయ అధికారి దగ్గరకు వెళ్లి సలహా తీసుకోరు. ఎందుకంటే వాళ్లకు వ్యవసాయ అధికారి మీద నమ్మకం లేదు. దానికి కారణం ఆ వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండరు. యాభై సంవత్సరాల క్రితం మార్కెట్ చట్టం చేశారు. యార్డులు కట్టారు కానీ అందులో రైతులకు ప్రమేయం లేదు. రైతులు ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ నడుపుతారు కానీ యాభై సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న పార్టీ నాయకుడిని చైర్మన్‌గా మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమిస్తారు. ప్రతి మార్కెట్ యార్డులో కూరగాయలు పండ్ల విషయంలో 25 నుంచి 30 శాతం కమిషన్లు ఉంటాయి. ధరలను కట్టుబాటు చేస్తారు. ఇది రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు తెలుసు. కానీ ఎవరు దీని విషయం మాట్లాడరు. రైతులకు ఏజెంట్లు చేసే మోసం తెలుసు కానీ అదుపు చేసే శక్తి లేదు. అలాగే పెట్టుబడి ఖర్చులు, విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్, బాడుగ, కూలీలు ప్రతి సంవత్సరం అధికమవుతున్నాయి. ఖర్చుకు తగిన ధర రాదు. ప్రభుత్వం ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పప్పుధాన్యాల కనీస మద్దతు ధరలు ప్రకటించింది. కానీ మద్దతు ధరల ప్రకారం వ్యాపారులు, పరిశ్రమలు ఎగుమతిదారులు కచ్చితంగా కొనుగోలు చేయాలని కేంద్రప్రభుత్వం చట్టం చేయలేదు. రైతుల ధరలను ఎక్కువ కానీవ్వకుండా ఎగుమతులను నిలిపివేసి దిగుమతులు చేసి ధరలను అదుపు చేస్తుంది. అభివృద్ధి చెందిన అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో రైతులు పంటల వారి సంఘాలుగా ఏర్పడి ప్రతి సంవత్సరం ఎంత పంట అవసరం. ఆహారానికి, పరిశ్రమలకు, ఎగుమతులకు అని ప్రభుత్వం, వ్యాపారస్తులు, శాస్త్రవేత్తల సలహాల మేరకు నిర్ణయిస్తారు. అధిక పంట పండించకుండా రైతుల భూములు సాగు నిలిపివేయడానికి ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితంగా పంటవారి సంఘాల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకుంటారు. భారత వ్యవసాయం అంతర్జాతీయస్థాయికి చేరాలంటే కేంద్రప్రభుత్వం ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో అన్ని పంటలకు, ప్రాంతాల రైతులకు అందచేయాలి. పండించిన పంటలను విదేశాలకు ఎగుమతిచేసేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రణాళికలు తయారు చేయాలి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇతర దేశాల్లో భారతీయులు శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా, ప్రపంచస్థాయికి చేరుకున్నారు. అందరికన్నా ఎక్కువగా కష్టపడి పేరు తెచ్చుకున్నారు. అందరితో పోటీపడగలుగుతున్నారు.రైతులుఅంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తిలో నాణ్యత సాధించాలంటే అనేక అంశాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నది. ●

# పేదరిక అగ్నికి ఆజ్యం పోస్తున్న విపత్తులు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

పేదరికం ఓ బహువ్యాధి లక్షణంగా మారి ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్నది. పేదరికం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు, అది ఒక బహుముఖీన సమస్యలతో కూడిన విషవలయం. పేదరికంతో నిరక్షరాస్యత, మానవ హక్కుల ఉల్లంఘన, హింస, దోపిడీల, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, జీవన ప్రమాణాలు, అసురక్షిత గృహవసతులు, పోషకాహార లోపం, ఆరోగ్య అభద్రత, ఆకలిచావులు వంటివి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా 1990 విశ్వజనాభాలో 36 శాతం దారిద్ర్యరేఖ దిగువన ఉండగా, 2018 గణాంకాల ప్రకారం 8 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. దక్షిణ ఆసియా, సబ్‌సహారా ఆఫ్రికావాసులు అధికశాతం పేదరికం అనుభవిస్తున్నారని అంచనా. విశ్వవ్యాప్తంగా 55 శాతం జనాభాకు కనీసం ఒక సామాజిక రక్షణతో కూడిన ఆర్థిక చేయూతకు దూరంగా ఉన్నారని తేలింది. 1987లో జోసఫ్ వ్రెసిన్స్కి చొరవతో ఫ్రాన్స్, పారిస్ నగరంలో పేదరికం, ఆకలి చావులు, హింస, ప్రాణభయం బారినపడిన ప్రపంచ పౌరుల సమస్యలను చర్చించేందుకు ఒక లక్ష మందితో సమావేశం ఏర్పాటు చేయడం, 1992లో ఈ తీవ్ర సమస్యలకు స్పందించిన ఐక్యరాజ్యసమితి 17అక్టోబర్ రోజున ప్రతియేటా 'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం' పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం 2024 థీమ్‌గా 'శాంతియుత సమ్మిళిత అభివృద్ధికి సామాజిక, వ్యవస్థీకృత దుర్వినియోగాలకు అంతం పలుకుదాం' అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించుట జరుగుతున్నది. పేదల దుస్థితిని సానుభూతితో ఆకళింపు చేసుకొని, పేదరిక నిర్మూలనకు సదాలోచనలు, క్షేత్రస్థాయి ఆచరణలు చేయడానికి ఈ రోజును పాటించాలని సూచిస్తున్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించడం, పేదల బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వాల కనీస బాధ్యత అవుతుంది. 2015లో ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 ప్రకారం 2030 నాటికి పేదరికం, ఆకలి లేని ప్రపంచం అవతరించే దిశలో కార్యక్రమాలు రూపొందించాలని మార్గనిర్దేశనం చేస్తున్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, వారి గోడును సానుభూతితో ఆలకించడం, పేదరిక నిర్మూలనకు సరైన కార్యాచరణ చేపట్టడం ప్రస్తుత కర్తవ్యంగా ప్రపంచ దేశాలు భావించాలి. పేద పిల్లలకు (బాలురు, బాలికలు) విద్య అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థికాదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం తగ్గడం జరుగుతాయి. బాలలకు



ఆర్థిక, పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను కల్పించడానికి కృషి చేయాలి. ఆహార పదార్థాల ప్రజాపంపిణీ, వైద్యసదుపాయాల కల్పన, సురక్షిత నీరు, పరిసరాల పరిశుభ్రత, గర్భవతులకు పోషకాహారం అందించడం, ఉపాధి కల్పన లాంటి ప్రభుత్వచర్యలు పేదరికాన్ని తగ్గించవచ్చు. అధిక జనాభాగల భారత్‌లో 6.5 శాతం (73 మిలియన్లు)ప్రజలు దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారని, గత దశాబ్దకాలంలో 271 మిలియన్లను పేదరిక ఊబిలోంచి బయటకు తీసుకురావడం జరిగిందని నివేదికలు తెలుపుతున్నాయి. ఇండియాలోని ఒక శాతంగా ఉన్న ధనవంతులే 73 శాతం సంపదను అనుభవిస్తుండగా, 670 మిలియన్ల పేదల ఆదాయం ఒక శాతం మాత్రమే పెరిగిందని అంచనా వేశారు. మనదేశంలో అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తుల తగ్గుదల, మౌలిక వసతులలేమి, ఆర్థికవృద్ధి రేటు తగ్గడం,ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తక్కువగా ఉండడం, వైద్య ఆరోగ్య వసతుల కొరత, సామాజిక కారణాలు, శ్రమదోపిడీ, వాతావరణ కారకాలు లాంటి సమస్యలతో పేదరికం ప్రబలటం జరుగుతున్నది. భారత ప్రభుత్వం ఐఆర్‌డిపి, జవహర్ రోజ్‌గార్ యోజన, గ్రామీణ గృహవసతి, పనుల కల్పన, వృధాప్య పెన్షన్, అన్నపూర్ణ పథకం, గ్రామీణ ఉపాధి కల్పన, నేషనల్ అర్బన్ లైవ్ లీహుడ్ మిషన్, ప్రధాన మంత్రి కౌషల్ వికాస్ యోజన, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజనలాంటి పథకాలతో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలుచేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాలను అందిస్తూ, పలు పథకాలతో పేదరిక నిర్మూలన దిశగా చేయూతను ఇస్తున్నారు. భారతదేశంలో పేదరికం ఫలితంగా శిశుమరణాలు (సాలీనా 1.4 మిలియన్లు), పోషకాహార లోపం (61 మిలియన్లు), బాలకార్మిక దురాచారం (12.5 మిలియన్లు) బాలల అవిద్య (25శాతం)బాల్య వివాహాలు (44.5 శాతం) హెచ్‌ఐవి-ఎయిడ్స్ (2.7మిలియన్లు) లాంటి దుష్పరిణామాలు కలుగుతున్నాయి. ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచితవిద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగా, పేదరికానికి దూరంగా జీవించగలుగుతారు. గత దశాబ్దకాలంలో విపత్తులవల్ల పేదలు అదనంగా143-163మిలియన్లు పెరిగే ప్రమాదంతో పాటుగా మిలియన్ల ప్రజలకు తీవ్ర ఆకలి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలుస్తున్నది. కరోనా విజృంభనతో ఆహార పదార్థాల సరఫరాలో ఆటంకం ఏర్పడటం,ఆహార కొరత ఎదురుకావడం,నిరుద్యోగం పెరగడం, కొనుగోలు సామర్థ్యంతగ్గడం విధిగా జరగడం చూశాం. వాతావరణ ప్రతికూలమార్పులు, విపత్తులు, కరవులు లాంటి ఏ ఉపద్రవం ఎగిసినా పేదలే ముందు తీవ్రంగా ప్రభావితం కావడం సర్వదా సహజంగా జరుగుతున్నది.పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం తమ చేయూతను అందిస్తూ, మానవ హక్కులకు పట్టంకట్టి, ఆకలి చావులు లేని సంతోష తోరణాలు నిండిన భారతాన్ని నిర్మించుకుందాం. ●

# ఆన్‌లైన్ గేమింగ్‌లో కరిగిపోతున్న పిల్లల భవిత

మేకిరి దామోదర్

విస్తృత రూపంలో సమాజమే, సూక్ష్మ రూపంలో బడి. ఆ తరగతి గది రేపటి పరిపూర్ణ వ్యక్తిత్వం గల పౌర సమాజాన్ని తయారు చేసే విజ్ఞాన కర్మాగారం. ఇల్లు-బడి బాల్యానికి బంగారుభవిష్యత్తును అందించే కేంద్రాలు.ఇంట్లో, బడిలో, సమాజంలో ఆధునిక పరికరాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఇలా ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం అతిగా చూస్తున్న అమెరికా, స్వీడన్ బాలలు మేధో పరిజ్ఞానంలో వెనుకబడి ఉన్నారు. అలాగే పుస్తక పఠనం మీద అధికంగా ఆధారపడిన ఇటలీ, హంగరీ దేశాల బాలల ప్రజ్ఞ చాలా మెరుగ్గా ఉందంటున్నారు ప్రొఫెసర్ మోనిక రోజన్. నూతన టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. సద్వినియోగం చేసుకోవచ్చు. దుర్వినియోగ మూ చేసుకోవచ్చు. పిల్లలు మొబైల్ ఫోన్ల మాయలో పడి తమ విలువైన కాలాన్ని,సహజ మేధస్సుతో ఆలోచించే స్పృహను కోల్పోతున్నారు. అంతేకాదు?యువత, పెద్దలు, ఆడ, మగ, వృద్ధులు అనే తేడాలేకుండా ఈ ఆధునిక పరికరాల వినియోగం శృతిమించడంతో సమాజం మానసిక సమస్యలతో అనారోగ్యం పాలవుతుంది. పిల్లలను చదువు నుండి కుటుంబం నుండి దూరం చేస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను కట్టడి చేయకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ తర్వాత 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టే' అవుతుంది.పిల్లలు ఫోన్ ఉంటేనే అన్నం తింటారు. చెప్పిన మాట వింటారు. ఆన్‌లైన్‌లో ఆడుతూనే గంటలకు గంటలు గడిపేస్తుంటారు. లేదంటే ఏడుస్తుంటారు. చివరికి ఆఏడుపు ఆపాలన్నా ఫోనుతోనే సాధ్యం అనే స్థాయికి నేటి పిల్లల పరిస్థితి దిగజారింది. చదువుతో సంబంధం లేకుండా అందరూ దీనిబాధ్యులే, బాధితులే. ఈ ఆధునిక మానసిక దౌర్భాగ్యంతో పిల్లలు సహజమేధస్సుతో ఆలోచించే సృజనాత్మకత, వినూత్నత కోల్పోతున్నారు. పిల్లలు ఫోనేలోకం, ఆన్‌లైన్ ఆట లేనిదే పూట గడువదనేలా తయారయ్యారు. ఆన్‌లైన్ గేములలో తుపాకులతో కాల్చేసే విధ్వంసకరమైనవే ఎక్కువగా ఉంటున్నాయి. కొట్టుకోవడం, చంపుకోవడమే లక్ష్యంగా ఉండే ఆటల మూలంగా ఆ చిన్నారుల మనసులు ప్రతికూల ఆలోచనలతో నిండిపోతున్నాయి. పబ్జీ, బ్లూవెల్ లాంటివైతే మరణాలకు కారణం అవుతున్నాయి. ఇలా ఫోన్లకు బానిసైన పిల్లలసంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. మితిమీరి ఫోన్లకు బానిసలైన వారంతా పెద్దయ్యాక బెట్టింగు, ఇతర చెడువ్యసనాలకు లోనవుతారనే నిపుణుల సూచనలను తల్లిదండ్రులు, ప్రభుత్వాలు పట్టించుకొని తక్షణమే ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాలి. దీనికి బానిసలుగా పిల్లలు, యువకులు, పెద్దలు, వృద్ధులు అనే తేడా లేకుండా ఫోన్ వినియోగం పెరిగిపోయి సమాజం గాడి తప్పుతుంది. చదువుకున్న వారు అనే తేడా లేనేలేదు. ఫోన్ అతిగా వాడడంవల్ల జరిగే దుష్పరిణామాలు తెలిసిన వారు కూడా ఈ ఆన్‌లైన్ గేమింగ్ వేధింపుల నుండిపిల్లల్ని దూరం చేయలేకపోతున్నారు. విపరీతమైన ఫోన్ వాడకంతో రేపటి భావితరం 'మానసిక, శారీరక సమస్యల పౌర సమాజం'గా పరిణమించనుంది.ఇలా పిల్లల భవిష్యత్తుతో ఆటాడేస్తున్న ఆన్‌లైన్ గేమ్‌లను సమూలంగా కట్టడి చేయాలి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణపై అధ్యయనం చేసి పొంచి ఉన్న తీవ్ర పరిణామాలనుండి బయటపడేయడానికి మన దేశంలోని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఒక అధికారిక కమిటీని నియమించింది.ఈ కమిటీలో సభ్యులుగా ప్రభుత్వ విశ్రాంత ఐఎఎస్, ఐపిఎస్, ప్రొఫెసర్లను నియమించింది. తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ ఆథారిటీ ఈ సంస్థ దీని ప్రభావం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని రాష్ట్రాన్ని అప్రమత్తం చేసింది. కట్టడిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. దీని ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ వ్యవస్థను నిషేధించినట్లు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా ఈ సంస్థ చేసిన ప్రాథమిక సర్వేలో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న దాదాపు రెండులక్షల మంది విద్యార్థులపై సర్వేనిర్వహించగా వారిలో 20 శాతం మంది ఆన్‌లైన్ గేములకు, సామాజిక మాధ్యమాలకు బానిసలు అయ్యారని తెలిసింది. సర్వేకోసం పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, యాజమాన్యాల సహకారం తీసుకున్నారు.ఆన్‌లైన్ గేములు ఎక్కువగా ఆడుతున్న విద్యార్థులకు కంటిచూపు సమస్యలు వచ్చాయని 67 శాతం మంది ఉపాధ్యాయులు చెప్పారు. బానిసైన విద్యార్థుల తెలివితేటలు, చురుగ్గా ఆలోచించడం బాగా తగ్గిందని 74శాతం మంది వెల్లడించారు. ఈ అధికారులు నిర్వహించిన సర్వేలో ప్రత్యేకించి ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం విద్యార్థుల్లో గతఐదు యేళ్లుగా ఎక్కువవుతూ వస్తోందని, ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో లేకపోతే పిల్లల మానసిక స్థితి ఆందోళనకరంగా మారుతుందని చెప్తున్నారు. విద్యార్థుల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం విచ్చలవిడిగా పెరిగిపోతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిఉంది. వారి ప్రస్తుత దినచర్యపై ప్రత్యేక పర్యవేక్షణ చాలా అవసరం. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు వచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టాల్సిఉంది.విద్యార్థులకు మంచిఅలవాట్లు అలవడేలామనస్తత్వ శాస్త్ర నిపుణులు, మానసిక వైద్యుల సహాయాన్ని తీసుకొని కౌన్సిలింగ్ చేయించాల్సిన అవసరం ఎంతో ఉంది. మన రాష్ట్రంలో అనుమతిలేని ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను రద్దు లేదానియంత్రించాలి. ప్రభుత్వం ఆమోదించిన గేమ్‌లేమార్కెట్లోకి వచ్చేలా చూడాలి. ఎక్కడైనా అతిక్రమించినట్లు కనిపిస్తే వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ సమస్యలు, ఆన్‌లైన్ వ్యాపారాలమూలంగా రాష్ట్రంలో దేశంలో పిల్లలు,యువత ప్రాణాలు కోల్పోతున్న దుష్పరిణామాలను చూస్తున్నాం. ఈ పెనుముప్పు నుంచిబాల్యాన్ని కాపాడుకోవడం కోసం చైనా, జపాన్ తరహాలో తక్షణమే స్పందించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమష్టి బాధ్యతతో వెంటనే నియంత్రణా చర్యలుచేపట్టాలి. విద్యార్థుల మానసిక భద్రత, భరోసా కోసం తల్లిదండ్రులు, ప్రభుత్వాలు సామాజిక మానసిక నిపుణుల సూచనలు పాటిస్తూ రేపటి ఆరోగ్యవంతమైన సమాజం కోసం నేటి పిల్లల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతోఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com





బుధవారం తమిళనాడులో కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమైన దృశ్యం

# వరద ముంపులో తమిళనాడు

## చెన్నై, మరో పది జిల్లాల్లో కుండపోత

### స్తంభించిన జనజీవనం, రవాణాకు అంతరాయం

### పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేత

**చెన్నై, అక్టోబరు16:** చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. వీధులన్ని నదుల్లా, వాడలన్నీ చెరువుల్లా మారాయి. దీంతో జనజీవనం స్తంభించింది. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేసారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రాజధాని నగరం చెన్నై సహా నాలుగు జిల్లాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. నాలుగు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం జిల్లాల్లో చల్లటి గాలులతో వాన జల్లులు ప్రారంభమయ్యాయి. సౌత్ చెన్నై, సెంట్రల్ చెన్నై, నార్త్ చెన్నై తదితర ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిశాయి.

ముఖ్యంగా మెట్రోరైలు మార్గం పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పరిస్థితి అధ్వా న్నంగా మారింది. ఆ ప్రాంతాల్లో వర్షపునీరంతా వరదలా ప్రవహించడంతో వాహనాల రాకపో కలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోయం బేడు మెట్రో ఫ్లైఓవర్ దిగువ పూందమల్లి రహదారి వైపు వర్షపు నీరు వరదలా ప్రవహించడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలు, పార్యరిస్ కార్నర్ వైపు వెళ్లే వాహనాలు నత్తనడకన నడిచాయి. పురుషవాక్కం రిథర్డన్ రోడ్డులో వర్షపు నీరు పొంగి ప్రవహించింది. అయనావరం నూర్‌హోటల్ బస్టాపు నుంచి సిగ్నల్ వరకు సుమారు వంద మీటర్ల వరకు అడుగు మేర వర్షపు నీరు ప్రవహించడంతో వాహనాలన్నీ నత్తనడకన నడిచాయి. అయనా వరం ఇఎస్ఐ ఆసుపత్రివద్ద వర్షపునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేక ఆ ప్రాంతం చెరువును తలపించింది. పురుషవాక్కం పాత మోక్షం థియేటర్ వద్ద వాననీటితో మురుగునీరు కూడా కలవటంతో దుర్వాసన వెదజల్లింది. దీంతో పాదచారులు కూడా ఆ మార్గంలో నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దాస్ ప్రకాష్ బస్టాప్ వద్ద రహదారి పూర్తిగా కనిపించనంతగా వర్షపు నీరు పొంగి ప్రవహించింది. నగరానికి వాణిజ్య కేంద్రమైన టినగర్‌లోనూ రహదారులన్నీ జలమయమయ్యాయి. అక్కడి రాష్ట్ర చలనచిత్ర కార్మిక సంఘం భవన ప్రాంతం టినగర్ బస్‌స్టేషన్ చుట్టూ మెకాలిలోతున వర్షపునీరు ప్రవహించింది. రహదారుల్లో వర్షపు నీటిలో వందలాది వాహనాలు నీరు చేరి కదలకుండా మొరాయించాయి.

నగరంలోని యాభైకి పైగా ప్రధాన రహదారులలో చెరువును తలపించేవిధంగా వర్షపు నీరు వరదలా ప్రవహించాయి. పెన ుగాలులకు కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలాయి. అగ్నిమాపక సిబ్బంది, విపత్తుల నిర్వహణ బృందం, పోలీసులు కూలిన చెట్లను తొల గించారు. భారీ వర్షాలకు సబ్‌వేలలోనూ వర్షపు నీరు పొంగి ప్రవహించింది. ఆ మార్గంలో వెళ్లాల్సి న వాహనాలను మరోదారికి మళ్లించారు. ఇక నగరంలో 20కి పైగా సబ్‌వేలలో చేరిన వర్షపు నీటిని భారీ మోటార్ల ద్వారా తొల గించారు. తాంబరం, ఆవడి పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాలన్నీ దీవుల్లా మారాయి. ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.



బుధవారం శ్రీనగర్‌లో ఒమర్ ప్రమాణ స్వీకారానికి హాజరైన రాహుల్, ప్రియాంకతో ఫరూఖ్ అబ్దుల్లా

### జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లాకు

## ప్రధాని మోడీ శుభాకాంక్షలు



**శ్రీనగర్, అక్టోబరు 16:** జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ప్రధాని నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పటి జమ్మూకాశ్మీర్ రాష్ట్రం జమ్మూకాశ్మీర్, లడఖ్‌లుగా రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడిపోయిన చాలా రోజుల తర్వాత తొలిసారి జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఘన విజయం సాధించడంతో.. ఆ పార్టీ అగ్రనేత ముఖ్యమంత్రి అయ్యారు. దాంతో కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకాశ్మీర్‌కు తొలి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా గుర్తింపు పొందారు. జమ్మూకాశ్మీర్ ప్రాంతానికి బుధవారం తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జమ్మూకాశ్మీర్ ప్రాంత అభివృద్ధికోసం తాము ఒమర్ అబ్దుల్లా సర్కారుతో కలిసి పనిచేస్తామని చెప్పారు. కాగా ఒమర్ అబ్దుల్లా బుధవారం మధ్యాహ్నం జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సక్సేనా ఆయన చేత ప్రమాణం చేయించారు.

శ్రీనగర్‌లోని షేర్-ఇ-కాశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వారిలో కాంగ్రెస్‌అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, యుపి మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు. కాగా ప్రమాణస్వీకారానికి ముందు ఒమర్ అబ్దుల్లా కూడా జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తానని చెప్పారు.

## పెట్రోల్ ట్యాంక్ పేలి 90 మందికి పైగా మృతి



**అబుజా, అక్టోబర్ 16:** నైజీరియాలో ఘోర ప్రమాదం జరిగింది. పెట్రోల్ ట్యాంక్ పేలటంతో 90 మందికి పైగా మృతి చెందిన దుర్ఘటన చోటు చేసుకుంది. జిగావా రాష్ట్రంలోని మజియా పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి 12:30 గంటలకు కనో నుంచి బయలుదేరిన ఒక పెట్రోల్ ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. ట్యాంకర్‌పై డ్రైవర్ నియంత్రణ కోల్పోవటంతో హైవేపై బోల్తా పడింది. ఇది తెలిసి కొందరు స్థానికులు ఇంధనం కోసం ట్యాంకర్ దగ్గరకు వెళ్లి, పెట్రోల్ తీసుకుంటుండగానే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించటంతో, ఒక్కసారిగా ట్యాంకర్ పేలిపోయింది. ప్రమాదంలో 94 మంది మృతిచెందారని స్థానిక పోలీసులు తెలిపారు. సుమారు 50మంది వరకు గాయపడ్డారు. మృతులసంఖ్య పెరగవచ్చని సమాచారం.

# పాక్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు



**ఇస్లామాబాద్, అక్టోబరు 16:** పాకిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)లో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తూ, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి మాట్లాడి, విమర్శలు కురిపించారు. భారత్, పాక్‌ల మధ్య సంబంధాల వైఫల్యం గురించి ఆత్మపరిశీలన చేసుకోమని, విశ్వాసం, తోడ్పాటు, మైత్రి వంటివి మృగ్యమైతే, పొరుగువారికి దూరమవుతారని వ్యాఖ్యలు చేశారు. "సరిహద్దు ప్రాంతాల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాద కార్యకలాపాలు ఉండటం వల్ల ఇరు దేశాలకు వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు ఎటువంటి అవకాశం ఉండదు" అని జైశంకర్ పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగంలో ఎక్కడా పాకిస్థాన్ పేరును సూటిగా ప్రస్తావించలేదు. సమావేశం పూర్తయిన వెంటనే జైశంకర్ ట్విటర్ వేదికగా ఇలా పోస్టు చేశారు. "ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సిఒ సదస్సులో మనదేశ ప్రకటనను వినిపించాను. అలజడులతో నిండి ఉన్న ప్రపంచంలో మనం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాం. అందుకు దీటుగా ఎస్‌సిఒ స్పందన ఉండాలి" అని మాట్లాడుతూ, మరిన్ని అంశాలను గురించి ప్రస్తావించారు. 2019లో పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ జవాన్లతో ఉన్న కాన్వాయ్‌పై ఉగ్రమూకల దాడి జరిగింది. అప్పటి ఆ దుర్ఘటనలో 40 మంది వీర జవాన్లు మరణించగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా క్షతగాత్రులైనారు.

ఇందుకు ప్రతిగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహమ్మద్ ఉగ్రస్థావరాలపై వైమానిక దాడులు జరిపి, బాంబులు కురిపించింది. దీంతో ఉగ్రవాదాన్ని ఎన్నడూ సహించేదే లేదని పాక్‌తో సహా ప్రపంచదేశాలన్నిటికీ భారత్ గట్టిగానే సమాధానం చెప్పింది. తర్వాత నుంచి ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. కాగా, ఎస్‌సిఒ సదస్సుకు హాజరైన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. అనంతరం జైశంకర్, షెహబాజ్ షరీఫ్‌లు కరచాలనం చేసుకొని కొంత సమయం సంభాషించారు. జైశంకర్ నాయకత్వంలో భారత బృందం ఎస్‌సిఒ సదస్సుకు హాజరైంది. పాకిస్తాన్‌లో భారత విదేశీవ్యవహారాల శాఖ మంత్రి పర్యటించటం తొమ్మిదేళ్ల తర్వాత ఇదే మొదటిసారి. గతంలో 2015 డిసెంబర్‌లో ఆనాటి విదేశీవ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్తాన్‌లో పర్యటన చేశారు.

## జమ్మూకాశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం

### 68 ఇళ్లు దగ్ధం

**శ్రీనగర్, అక్టోబరు 16:** జమ్ముకశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఒక గ్రామంలో సుమారు 68 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇళ్లు కాలిపోవడంతో నివాసితులు రోడ్డు పాలయ్యారు. స్పందించిన అధికారులు బాధితులకు తాత్కాలిక ఏర్పాటు చేశారు. కిష్త్వార్‌లోని ముల్వార్వాన్ గ్రామంలో మంటు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో 68ఇళ్లు కాలిపోయాయి. దీంతో వందలాది మంది నిర్వాసితులు కట్టుబట్టలతో మిగిలారు. చలి వాతావరణం నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఇళ్లు కోల్పోయిన బాధితులు కోరారు. కాగా, సమాచారం తెలుసుకున్న అధికారులు స్పందించారు. అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి తాత్కాలిక టెంట్లలో ఆశ్రయం కల్పించారు. బాధిత కుటుంబాలకు ఆహారం, దుస్తులు, వైద్య, సహాయక సామగ్రిని అందించినట్లు కిష్త్వార్ డిప్యూటీ కమిషనర్ రాజేష్‌కుమార్ తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే విపత్తు నిర్వహణ బృందాలను సంఘటనా స్థలానికి పంపినట్లుచెప్పారు. మరోవైపు అగ్ని ప్రమాదంలో 40 ఇళ్లు దెబ్బతిన్నట్లు మొదట తెలిసిందని, అయితే మొత్తం 68 ఇళ్లు కాలిపోయాయని చెప్పారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంతోపాటు పునరావాసాన్ని కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.

## యుపీలో కోర్టు విచారణకు హాజరైన అసదుద్దీన్ ఒవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు16:** ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసి ఉత్తరప్రదేశ్‌లో విచారణకు హాజరయ్యారు. 2022 ఫిబ్రవరి 3న యుపి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జరిగిన కాల్పుల ఘటనపై హాపూర్ కోర్టులో జరిగిన విచారణకు అసదుద్దీన్ హాజరయ్యారు. ఒవైసి కోర్టుకు హాజరైన సందర్భంగా కోర్టు పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలప్రచారం ముగించుకుని తిరిగి హైదరాబాద్ వచ్చేందుకని ఢిల్లీకి బయల్దేరిన ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్‌పై దుండగులు కాల్పులు జరిపారు. దుండగులు తన కారుపై మూడు నుంచి నాలుగు రౌండ్ల కాల్పులకు పాల్పడినట్లు అసదుద్దీన్ ఒవైసీ అప్పట్లో మీడియాకు వెల్లడించారు. కాగా అసదుద్దీన్ వాహనంపై కాలులు జరిపిన ఇద్దరు వ్యక్తులకు బెయిల్ మంజూరు చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ హాపూర్ కోర్టులో కొనసాగుతుంది.

## ఒమర్ అబ్దుల్లా కొలువులో ఒకే మహిళా మంత్రి

### గతంలో ఆమెపై 20 సార్లు హత్యాయత్నం



**శ్రీనగర్, అక్టోబర్ 16:** కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నేషనల్ కాన్ఫరెన్స్ లీడర్ ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయగా ఆయనతోపాటు ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ. సకీనా దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజారిటీతో గెలుపు దక్కించుకున్నారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ. పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్‌అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకుని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకుని జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటకశాఖ, విద్యాశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషేరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరి ఈ రోజు డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లా వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిథ్యం వహించేవారు లేరని జమ్మూప్రజలు బాధపడాల్సి న పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారు అని సిఎం అన్నారు.

### వాయు కాలుష్యం:

### పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై

## సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతాల్లో క్షీణిస్తున్న వాయు కాలుష్యం కేసులో పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాల దహనం సమస్యను పరిష్కరించేందుకు ఆ రాష్ట్రాలు ఎలాంటి సమర్ధవంతమైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడింది. ఈ మేరకు పంజాబ్, హర్యానా రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు సమన్లు జారీ చేసింది. అక్టోబరు 23న వ్యక్తిగతంగా హాజరై పరిస్థితిని విచారించాలని సర్వోన్నత న్యాయస్థానం తమ ఆదేశాల్లో పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ అభయ్ అసానుద్దీన్ అమానుల్లా, ఆగస్టిన్ జార్జ్ మాషిస్‌లతో కూడిన ధర్మాసనం దేశాలు ఇచ్చింది. కాలుష్య నిరోధక చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తులను విచారించాలంటూ జూన్ 2021న తాము జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని రెండు రాష్ట్రాలపై మండిపడింది. తమ ఉత్తర్వులను పాటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది. కాగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారుతోంది. దీనిపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. అనేకసార్లు చట్టాన్ని ఉల్లంఘించిన నేపథ్యంలో పంజాబ్ ప్రభుత్వం తనను తాను నిస్సహాయతగా ప్రకటించుకోవాలని కోర్టు చీవాట్లు పెట్టింది. ఇక మేము ఏం చేయలేము మేము నిస్సహాయులమని వారిని వారే ప్రకటించుకోనివ్వండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

అయితే పంజాబ్, హర్యానా రెండూ గత మూడు సంవత్సరాలుగా చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, ముఖ్యంగా పంట వ్యర్థాలను కాల్చే రైతులపై చర్యలు తీసుకోలేదని, కేవలం నామ మాత్రపు జరిమానాలు మాత్రమే విధించాయని కోర్టు పేర్కొంది. ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో వాయు నాణ్యతను పర్యవేక్షించి, నియంత్రించాల్సి న కేంద్ర ప్రభుత్వ ప్యానెల్ ఎయిర్ క్వాలిటీ మెనేజ్‌మెంట్ కమిషన్‌పై కూడా తీవ్రంగా విరుచుకుపడింది. పంట వ్యర్థాల కాల్చివేతను నియంత్రించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారని సిఎక్యూఎంను సుప్రీం అడిగింది. ఇదేమీ రాజకీయ అంశం కాదని పేర్కొంది. ఉల్లంఘనల కట్టడిలో విఫలమైనందుకుగాను పంజాబ్, హర్యానా ప్రభుత్వ అధికారులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం ముగ్గురు సజీవదహనం

**ముంబై, అక్టోబరు 16:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఓ నివాస భవనంలో మంటలు చెలరేగి ముగ్గురు మృత్యువాత పడ్డారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అంధేరి ప్రాంతంలోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్ వద్ద 4వ క్రాస్‌రోడ్డులో ఉన్న 14 అంతస్తుల రియా ప్యాలెస్‌లో బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. భవనంలోని 10వ అంతస్తులో మంటలు వ్యాపించాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు సజీవ దహనం కాగా.. పలువురికి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో ఐసిస్ జెండాలతో విద్యార్థుల భారీ ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం అయ్యాక అక్కడి పరిస్థితులు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. నిత్యం హిందువులతో పాటు మైనారిటీ వర్గాలపై దాడులుజరగడం, ప్రార్థనా స్థలాలను ధ్వంసంచేయడం, తమకు గిట్టని రాజకీయ నాయకుల ఇళ్లు, ఆస్తు లను తగులపెట్టడం, అడ్డువచ్చినవారిని చంపేయడం వంటివి నిత్యకృత్యమవడం తెలిసిందే. దీనిపై భారత్‌లో అనేక వర్గాలు తమ ఆందోళనను వ్యక్తంచేయగా అలాంటిదేమి లేదని అక్కడి తాత్కాలిక సర్కారు బుకాయిస్తున్న తరుణంలో బుధవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వందలసంఖ్యలో విద్యార్థులు ఐసిస్ జెండాలు పట్టుకుని భారత్‌లో నిషేధించబడ్డ హిజ్బుత్ తెహ్రీర్ అనే ఉగ్రవాద సంస్థ ఆధ్వర్యంలో ఖలిపా రాజ్యం కోసం నినాదాలు చేయడం సంచలనం రేపింది. భారత్‌లో హిందు మత గురువు మహమ్మద్ ప్రవక్తను అవమాన పరిచాడని, దీనిపై విచారించి, సదరు నాయకుడిని బంగ్లాలోనే శిక్షించాలని ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు పదే పదే నినదించారు.

ఈ సంస్థపై బంగ్లాదేశ్‌లోనూ నిషేధం వుండగా దీనిని ఎత్తివేయాలని దాని నాయకుడు మహపుజ్ఆలం దేశ తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌ను కోరసాగాడు. ఈ ర్యా లీలో బంగ్లాదేశ్‌లో పేరుగాంచిన యూనివర్శిటీల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో వెంటనే ఖలిపా రాజ్యం స్థాపించాలని వారు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం అనంతరం, ఆమె భారత్‌కు వలప వచ్చాక ఆ దేశంలో జైళ్లలో వున్న కరుడుగట్టిన వేలాది మంది ఉగ్రవాదులను తాత్కాలిక సర్కారు క్షమాభిక్ష పేరుతో విడుదల చేయడం ఉగ్రవాద సంస్థలకు కొత్తఊపిరులు వచ్చినట్లయ్యింది. ఇలా బయటకు వచ్చిన ఉగ్రవాదులు విద్యార్థులతో కలిసి బుధవారం నాడు రాజధాని ఢాకాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వారు ఐసిస్ జెండాలను చేతబూనడంతో పాటు ఖలిపా రాజ్యం కావాలని నినాదాలు చేశారు. ఈర్యాలీని పోలీసులు అడ్డుకోక పోవడం అక్కడి శాంతికాముకులను, ప్రజాస్వామ్యవాదులను తీవ్రంగా కలచి వేసింది. బంగ్లాదేశ్‌లో నెలకొంటున్న పరిణామాలు ఆ దేశాన్ని మరో ఆఫ్ఘనిస్తాన్ వైపు తీసుకు వెళుతున్నాయని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. కాగా ఈ పరిణామాల నేపథ్యంలో బంగ్లాదేశ్...భారత్ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిరంతరం అప్రమత్తంగా వుండసాగారు. బంగ్లాదేశ్‌కు భారత్‌కు మధ్య 1600 కిలోమీటర్లకు పైగా సుధీర్ఘ సరిహద్దు వుంది. సరి హద్దుల నుంచి ఎవరుభారత్‌లోకి అక్రమంగారాకుండా చూసేందుకు సరిహద్దు భద్రతా బలగాలు 24 గంటలు పహారా కాస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో వున్న చెక్ పోస్టులవద్ద రాకపోకల కోసంవుండే మార్గాలవద్ద కూడా అనుమతులు వున్న వారినే అనుమతిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం తరువాత వేల సం ఖ్యలో హిందువులు, మైనారిటీలు భారత్‌లో ఆశ్రయం కోరుతుండడం విదితమే.

## లెబనాన్‌లో హెజ్‌బొల్లా ఉగ్రవాదుల భూగర్భ సొరంగాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఇజ్రాయెల్‌పై వరుసగా దాడులు చేస్తున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులపై ఎదురు దాడులకు దిగి వారిని కకావికలం చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం తాజాగా ఆ సంస్థ భూగర్భంలో తమ పొరుగు దేశం లెబనాన్‌లో రహస్యంగా నిర్మించిన భూగర్భ సొరంగాలను మీడియాకు విడుదల చేసింది. ఇజ్రాయెల్ సరిహద్దులోగల లెబనాన్ దేశంలో ఈ రహస్య సొరంగాలను ఇజ్రాయిల్ తాజాగా గుర్తించింది. ఇజ్రాయిల్‌పై ఏడాది క్రితం దాడులకు దిగిన హమాస్ ఉగ్రవాదులు పాలస్తీనా ఆధీనంలో గల గాజా పట్టిలో ఇలాంటి భూగర్భ సొరంగాలను నిర్మించుకోవడం తెలిసిందే. వీటిని ఇజ్రాయిల్ సైన్యం కొన్ని నెలల క్రితం ధ్వంసం చేయడంతో పాటు వాటిని సమూలంగా నిర్మూలించడం విదితమే. ఇప్పుడు ఇజ్రాయిల్‌కు మరో వైపున వున్న లెబనాన్‌లో వుంటూ దాడులకు దిగుతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులపై ఇజ్రాయిల్ సైన్యం చేస్తున్న ఎదురు దాడుల్లో అటువంటి రహస్య సొరంగాలు బయటపడ్డాయి. ఈ రహస్య సొరంగాలు గాజా పట్టిలో హమాస్ సొరంగాలను మించి వున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం మీడియాకు వీడియోలను విడుదల చేసింది. ఈ సొరంగాలలో బైక్‌లు నడిపేందుకు వీలుగా రోడ్లు నిర్మించారు. ఈ సొరంగాలలో ఉగ్రవా దులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా రహస్య గదులు వుండగా వీటితో పాటు క్షిపణులు, భారీగా ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని నిలువ వుంచేందుకు వేరు గా గదులు వున్నాయి. ఈ గదులు గోదాములను తలపించేలా వున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం గుర్తించింది. ఉగ్రవాదులకు కొన్ని నెలలకు సరిపడినంత ఆహార నిలువలు, డ్రై ఫ్రూట్స్, వెలుతురు కోసం లైట్లు వాడేందుకు జనరేటర్లు, చిన్నపాటి ఆసుపత్రులు వుండడం గమనార్హం. చిన్నస్థాయి కాలనీలను తలపించే విధంగా ఈ సొరంగాలు వుండడం ఇజ్రాయిల్ సైన్యాన్ని ఆశ్చర్య పరిచింది. వీటిని పూర్తిగా నిర్మూలిస్తామని ఇజ్రాయిల్ ప్రకటించింది.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో అక్టోపస్ సమావేశం

# ఆలయ, భక్తుల రక్షణపై అప్రమత్తత అవసరం
## ఒక దారి గుండా ప్రవేశం మరో దారిలో బయటకు పరిశీలించండి: తిరుపతయ్య

**శ్రీకాళహస్తి,అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ రక్షణతోపాటు భక్తుల రక్షణపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని బుధవారం ఆలయంలో జరిగిన అక్టోపస్ సమావేశంలో డివైయస్పి తిరుపతయ్య సూచించారు. ఆలయంలో రక్షణతో పాటు ఆలయానికి వచ్చే భక్తులు ఒక దారి గుండా రావటం మరో దారి గుండా బయటకు వెళ్ల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సమావేశానికి ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అక్టోపస్ డివైయస్పి తిరుపతయ్య, సిఐ ఎం, రామ చంద్రనాయక్ వారి బృందం రాగా ఆల యానికి సంబంధించిన సిబ్బంది,అధికారులు, ఎస్పిఎఫ్, సెక్యూరిటి ప్రముఖులు, పోలీస్, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక సిబ్బంది హాజర య్యారు.

**తీవ్ర వాదుల చూపు ఉంటుంది జాగ్రత్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ఆలయం తమిళనాడు సరిహద్దుల్లో ఉందని అయితే ఈ ఆలయానికి సంబంధించి పరిశీలిస్తే తూర్పు వైపు కొండలు ఉండటంతో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని అక్టోపస్ డివైయస్పి తిరుమలయ్య సూచించారు. ఆలయానికి ఒక వేళ తీవ్రవాదుల నిఘాతో దాడి జరిగితే ఆలయాన్ని ఎలా రక్షించాలని, అలాగే సురక్షితంగా భక్తులను బయటకుఎలా తీసుకురావాలనే అంశంపై సిబ్బందికి సూచనలు చేసారు.ఆలయానికి సంబంధించిన భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు.ఒక వేళ తీవ్ర వాదులు ఆటాక్ చేస్తే పోలీసులు, అగ్నిమాపక దళం ఎలా స్పందించాలనే అంశంపై డివైయస్పి వివరించారు. ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు.రక్షణ విషయంలో యువకులను నియమించుకోవాలన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. గోపురాల వద్ద నిఘా పరిశీలించారు.ఈ సమావేశంలో డెప్యూటీ ఇవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఓలు లోకేష్‌రెడ్డి, హేమ మాలిని, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సియస్ఓ నాగ భూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సిఐ గోపి,అగ్నిమాపక దళ అధికారులు హాజరయ్యారు.



# శివయ్య సేవలో సినీ నటులు జీవిత రాజశేఖర్

**శ్రీకాళహస్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సినీనటులు పూజలు జరిపించుకున్నారు. ఆలయంలో నిర్వహిస్తున్న పూజల్లో అతిదుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపధ్యంలో తెలుగు చలనచిత్ర నటులు జీవిత, రాజశేఖర్‌లు కుటుంబసభ్యులతో ఆలయానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం వారికి వేదపండితులు ఆశీర్వదించారు.


బుధవారం హుండీ లెక్కింపు పర్యవేక్షిస్తున్న దుర్గగుడి ఇఓ కెఎస్ రామారావు

# నేడు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ
## హుండీల లెక్కింపుల ద్వారా రు.3కోట్ల 50లక్షల ఆదాయం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు16, ప్రభాతవార్త :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణను నేడు ఆశ్వయుజ శుక్లపక్ష పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55 గంటలకు శ్రీ దుర్గమ్మవారి గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభిస్తామని ఇఓ కెఎస్‌రామారావు తెలిపారు.

**హుండీలెక్కింపులు:** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం లెక్కింగా రు.3,50,28,700లు నగదు, 272 గ్రాముల బంగారం, 9కెజిల 325 గ్రాముల వెండి లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఇఓ పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపుల్లో విదేశీకరెన్సి 285 యుఎస్ఏ డాలర్లు, యుఎఇ 20 దిర్హామ్స్, ఒమన్ 0.5 రియల్స్ 100 బైసా, మలేషియా 2 రింగెట్లు, ఇంగ్లాండ్ 20 పౌండ్లు, కెనడా 50 డాలర్లు, కువైట్ 5 దినార్లు, సౌదీ 15 రియాల్స్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, ఆస్ట్రేలియా 160 డాలర్లు, సింగపూర్ 6 డాలర్లు లభించాయని ఇఓ తెలిపారు. అలాగే గురువారం కూడా హుండీ లెక్కింపులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**అలరించిన ఆదిదంపతుల నృత్యకేళి:** ఆదిదంపతుల నృత్య అభినయం భక్తజనాలను అలరించింది. బుధవారం కళావేదికపై దాచేపల్లి లక్ష్మీ సుదేష్ణ, గ్రీష్మప్రియ, పి హారిణిలు కూచిపూడి నృత్యశైలిలో బ్రహ్మమొక్కటే, బ్రహ్మాంజలి లను కూడా ప్రదర్శించారు.


నృత్యరీతులతో అలరిస్తున్న కళాకారులు

# ప్రజాదర్బార్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి లోకేష్
## ప్రాణాపాయ స్థితిలో ఉన్న 14రోజుల పసికందుకు వైద్యసాయం
## మంత్రి చొరవతో శిశువుకు పునర్జన్మ



**మంగళగిరి,అక్టోబరు 16,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ 14రోజులు పసికందుకు పునర్జన్మ నిచ్చింది.తమ బిడ్డ చావుబతుకుల మద్యకొట్టుమిట్టాడుతున్నాడని వైద్యసాయం చేసి ఆదుకోవాలంటూ ప్రజా దర్బార్‌కు తరలి వచ్చి వేడుకున్న ఆ తల్లిదండ్రులకు లోకేష్ భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందించి పసికందు ప్రాణాలను కాపాడారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట కు చెందిన చదల వెంకట మహేశ్వరరావుకు రెండోసంతానంగా మగ శిశువు జన్మించాడు. 14రోజులకు శిశువు రాత్రిళ్ళు ఏడుస్తుండడం పాలు తాగకపోవడంతో సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు.అయితే శిశువుకు ప్లేట్ లెట్స్ పడిపోయి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తీసుకు వెళ్లాలని వైద్యులు సూచించారు.దీంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్ళాగా చికిత్సకు భారీగా ఖర్చవుతుందని తెలిపారు.గిరిజన కుటుంబానికి చెందిన మహేశ్వరరావు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడం,మరోవైపు కన్న బిడ్డకు మృత్యువు ముంచుకొస్తుండడంతో ఎటూ పాలుపోని పరిస్థితి,దీంతో మిత్రుడి సలహామేరకు గతనెల 27న అర్ధరాత్రి ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసం వద్దకు చేరుకున్నాడు. ఆరోజు ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలసి మరో 5నిమిషాల్లో తన బిడ్డ చనిపోతాడని,ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి లోకేష్, వైద్యానికి అవసరమైన సాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించి శిశువు ప్రాణాలను నిలిపారు. 14రోజుల పాటు చికిత్స పొందిన తమ బిడ్డ ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావడంతో తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారు.

నేటి ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలసి ఆయన చేసిన సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.తాము జన్మజన్మలా రుణపడి ఉంటామని కన్నీటి పర్యంతమయ్యారు. ధైర్యంగా ఉండాలని,అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి వారికి భరోసా ఇచ్చారు.

# పోలీసుల అదుపులో సుజాతక్క
## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**కొత్తగూడెం క్రైం, అక్టోబరు 16 ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు దివంగత కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ భార్య పోతుల కల్పన అలియాస్ సుజాతక్కను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణలోని కొత్తగూడెంలో ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆమె సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జిగా పనిచేస్తున్నారు. కేంద్ర కమిటీ సభ్యురాలిగా పని చేస్తున్నారు. ఆమె కల్పన అలియాస్ సుజాతక్క, మైనబాయి, పద్మ, ఝాన్సీబాయిని పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆమె భర్త కిషన్‌జీ కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న సమయంలో 2011లో పశ్చిమ బెంగాల్ జార్‌గ్రామ్‌లోని బురిషోల్ జరిగిన ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. కిషన్‌జీ స్వస్థలం పెద్దపల్లి జిల్లా. ఆయన సోదరుడు సైతం మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన అజ్ఞాతంలో ఉన్నారు. కిషన్‌జీ భార్య సుజాతక్క సైతం పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. కిషన్‌జీ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినప్పటి నుంచి ఆమె కోసం వెతుకుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె వయస్సు 60 సంవత్సరాలు. అయితే ఛత్తీస్‌గడ్ సౌత్ బస్తర్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉంటున్నారని, పార్టీ నిర్మాణ బాధ్యతలు చూసుకునే ఆమె ఎందుకు బయటకు వచ్చారనే విషయం తెలియరాలేదు. అయితే వైద్య పరీక్షల కోసం మహబూబ్ నగర్‌కువచ్చారా? షెల్టర్ జోన్‌లో ఉంటున్నారా? అన్న సమాచారం తెలియాల్సి ఉంది. ఆమెను ఎప్పుడు, ఎక్కడ.? అరెస్టు చేశారన్న వివరాలు సైతం వెల్లడి కావాల్సి ఉంది. సుజాతక్క, క్రాంతికారీ జనతన్ సర్కార్ వ్యవహారాల్లోనూ కీలక బాధ్యతలు చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెను అరెస్టుపై పోలీసు వర్గాలు అధికారిక ప్రకటన చేయలేదు.

# గచ్చిబౌలి అత్యాచారం కేసులో నిందితుడు ఆటోడ్రైవర్ అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 16, ప్రభాత వార్త:** సంచలనం సృష్టించిన గచ్చిబౌలి మహిళ అత్యాచారం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అర్థరాత్రి తన ఆటో ఎక్కిన యువతిపై నిందితుడు అత్యాచారం చేసి తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పారిపోయాడు. సిసి కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు నిందితుడిని లింగంపల్లి గోపినగర్‌కు చెందిన ఆటోడ్రైవర్‌గా గుర్తించి మియాపూర్‌లో ఉండగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన వివరాలిలా ఉన్నాయి. నల్గొండ జిల్లా కేతెపల్లి మండలం కోలా పాహడ్‌కు చెందిన జంగం ప్రవీణ్(24) లింగంపల్లి పరిధిలోని గోపినగర్‌లో ఉంటూ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా సోమవారం అర్థరాత్రి 2 గంటల కు లింగంపల్లి చౌరస్తా వద్ద బాధిత యువతి(32) త్రిపుల్‌ఐటి జంక్షన్ వెళ్లేందుకు ప్రవీణ్ ఆటో (ఎపి23 వి3877) ఎక్కింది.అప్పటికే మద్యం మత్తులో ఉన్న నిందితుడు ప్రవీణ్ సదరు యువతిని పథకం ప్రకారమే మజీద్‌బండ కమాన్ దాటాక ప్రధాన రహదారి ఫుట్‌పాత్ మీద ఉన్న జీహెచ్ఎంసీ అద్దె ఫుట్ స్టాల్ వెనుకకు ఆటోను మళ్లించాడు. అనంతరం వెనుక సీటులో కూర్చున్న బాధిత యువతిపై దాడిచేసి అత్యాచారం చేశాడు. స్థానికులు డయల్ 100కు ఫోన్ చేయడంతో పోలీసుల సహాయంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితురాలు ఫిర్యాదు చేసింది. అనంతరం బాధితురాలిని వైద్యపరీక్షల కోసం కొండాపూర్ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం సాయంత్రం బాధితురాలికి కౌన్సెలింగ్ నిర్వహించి వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు పూర్తి వివరాలు సేకరించారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ తవ్వకానికి ఆధునిక మిషనరీ
## సొరంగం ద్వారా రూ.200కోట్లు ఆదా
## ప్రాజెక్టు కోసం రూ. 4,637 కోట్లు విడుదల
## ఎస్ఎల్‌బిసి హైలెవెల్ కెనాల్ లైనింగ్‌కు 440కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టుకాలువ టన్నెల్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.4637కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేశామని 2026డిసెంబర్ నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం జలసౌధలో ఆయన దేవరకొండ, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30టిఎంసిల సమార్థనయంతో ఎస్ఎల్‌బిసి టన్నెల్ రోజుకు 4వేల క్యూసెక్కుల నీటిని అందించగల సామర్థ్యం ఉందని చెప్పారు. ప్రపంచంలోనే మధ్యవర్తిత్వ పర్యవేక్షణలేకుండా నిర్మించిన టన్నెల్‌గా మారుతుందని అన్నారు. మొత్తం 44కి.మి నిడివి కలిగిన టన్నెల్‌లో 9.5కిమి ఇంకా తవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు,. జెపి అసోసియేషన్ ఉయుఎస్‌భాగస్వామనయంతో టన్నెల్ గ్రావిటి ద్వారా నడుస్తుందని దీనివల్ల సంవత్సరంకు రూ.200కోట్లు ఆదా అవుతుందని తెలిపారు,. ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాకు మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఎస్ఎల్‌బిసి హై లెవల్ కెనాల్ లైనింగ్ పనులు రూ.440 కోట్ల వ్యయంతో పూర్తి అవుతుందని దీనివల్ల నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. దిండి ప్రాజెక్టు 3.41 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. నక్కలగండి త్వరగా పూర్తిచేస్తామనితెలిపారు. బిఆర్ఎస్‌హయాంలో చెక్‌డ్యామ్‌లు నిర్మించారని అవి నాణ్యత లేకపోవడంతో దెబ్బతిన్నాయని వాటిపైఐ కుంభకోణంపై విచారణ జరుపుతామని భాధ్యులపై చర్యలు ఉంటాయని తెలిపారు. దేవరకొండలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు పూర్తి చేసి 47708 ఎకరాలకు నీరు అందిస్తామని తెలిపారు. సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్, దాస్, రాహుల్‌బొజ్జన తదితరలు పాల్గొన్నారు.

# స్టెరిలైట్ కంపెనీతో టి ఫైబర్ ఒప్పందం
## యువతకు శిక్షణ.. ఉపాధికి అవకాశం: టిఎస్ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** స్టెరిలైట్ కంపెనీతో టి ఫైబర్ ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని వెల్లడించారు. శిక్షణ పొందిన వారు టెలికాం ఇండస్ట్రీలో ఉపాధి దక్కించుకోబోతున్నారని తెలిపారు. నైపుణ్యాల చొరవ విషయంలో ఈ ఒప్పందం తమ ప్రభుత్వం తీసుకున్న మరో ప్రధాన నిర్ణయం అన్నారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లా డారు. ఫైబర్ కనెక్టివిటీ కోసం రూ.1600కోట్ల తో పాటు చివరి మైల్ స్టోన్ వరకు ఫైబర్ కనెక్టివిటీ అందించేలా అటవీశాఖ నుంచి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్- బెంగుళూరు మద్య ఏఐ కారిడార్ నిర్మించబోతున్నామని, యువతకు నైపుణ్యశిక్షణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా, రాష్ట్ర ఖజనా వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు.



# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల 19న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు రేవంత్, భట్టి విక్రమార్కను దేవిశ్రీ ప్రసాద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి ఆహ్వానపత్రిక అందజేశారు. ఆయనతో పాటు సినీనిర్మాత బండ్ల గణేష్ కూడా ఉన్నారు.

# పత్తి కొనుగోలుకు 148 జిన్నింగ్ మిల్లుల నోటిపై
## తెలంగాణ మార్కెటింగ్ శాఖ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకున్నట్లు మార్కెటింగ్ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా తెలంగాణలో మొత్తంగా 148 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేసినట్లు చెప్పారు.

ఈ మేరకు మార్కెటింగ్ శాఖ డైరక్టర్ పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకొచ్చే రైతులు వారు తమ తమ ఆధార్ కార్డులను కూడా తేవాలని స్పష్టం చేశారు. రైతుల బ్యాంకు ఖాతానంబరుకు ఆధార్‌తో లింక్ ఉండాలన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ ఆధారంగా పత్తి కొనుగోళ్లు జరుగుతాయని చెప్పారు.

వాట్సాప్ ద్వారా కొనుగోలు కేంద్రాల వివరాలు తెలుసుకునే వెసులుబాటు రైతులకు కల్పించినట్లు చెప్పారు. కాగా రాష్ట్రంలో మొత్తం 321 జిన్నింగ్ మిల్లులు టెండర్లలో పాల్గొన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం మార్కెట్లలో 30 నుండి 35 శాతం తేమ గల పత్తికి 5 వేల రూపాయల నుండి 6,950 రూపాయల వరకూ ధర పలుకుతోందిన వెల్లడించారు.

అయితే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాల్లో 8 నుండి 12 శాతం వరకూ తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలిపారు.

# భారీ వర్షాలతో జలమయమైన లోతట్టు ప్రాంతాలు
## ప్రజలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబరు 16 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఇటు ఈశాన్య రుతుపవనాలు, మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం తుఫాను వర్షాలు ప్రజల్ని వణికిస్తున్నాయి. రెండు రోజులుగా ఎడతెరపిలేని వర్షాలతో జన జీవనం స్థంభించింది. ఎండాకాలంలో కూడా లేనివిధంగా వారం రోజులుగా ఎండలతో తల్లడిల్లిన జనానికి మూడు రోజులుగా వర్షాలు ఉపశమనాన్ని ఇచ్చారు. బుధవారం అందిన సమాచారం మేరకు రెండు రోజుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 230 మి.మీల వర్షపాతం నమోదైంది.ఈ ప్రాంత సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా రెండు రోజుల్లోనే నెల వర్షపాతం నమోదైంది. దాంతో చెరువులకు నీరు చేరుతుంది. అయితే అంతంత మాత్రంగా ఉన్న రోడ్డు సదుపాయాలు ఇంకా ధ్వంసమయ్యాయి. పట్టణంలోనూ, గ్రామాల్లోని దళిత,గిరిజన కాలనీల్లో వర్షపు నీరు చేరటంతో ఇబ్బందిగా మారింది.

**ఎస్‌డికె నగర్‌లో పరిస్థితి అస్తవ్యస్తం:** శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్‌డికె నగర్‌లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ కాలనీలో బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. అయితే ఇక్కడ గతంలో పని చేసిన మున్సిపల్ అధికారులు రోడ్లు,లేఅవుట్ల ప్లాట్ల కన్నా రెండు అడుగుల ఎత్తుగా మురుగునీటి కాలువలు నిర్మించారు. దాంతో వర్షపు నీరు ఎటూ వెళ్ళలేక ఇళ్ళు పడవల్లా మారాయి. ఇక ఈ ప్రాంతాల్లో సరైన రోడ్లు లేదు. కాలనీ సగం వరకు సిమెంటు రోడ్డు 15 సంవత్సరాల క్రితం వేసారు. అవికూడా వర్షాలకు శిధిలమయ్యాయి. దాంతో ఈ ప్రాంతాల్లో రాకపోకలు అగమ్యగోచరంగా మారింది.



**జోరు వానలో ఎంఎల్‌ఏ పరిశీలనలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రేణిగుంట,ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు,పట్టణంలోని పలు ప్రాంతాల్లో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వర్షాలను సైతం లెక్క చేయక పర్యటించారు.గ్రామాల్లోని గిరిజన,దళితకాలనీల్లో చోటు చేసుకున్న అనిశ్చిత పరిస్థితిని గుర్తించి వెంటనే అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన ఫోన్‌కు కాల్ చేయమని వెంటనే తాను అక్కడ ఉంటానని 'ప్రజలకు నేనున్నాను' అని భరోసా ఇచ్చారు. ఏర్పేడు మండలంలోని మోదుగుల పాళెం వద్ద స్వర్ణముఖి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ గ్రామస్థులతో చర్చించారు. ఇక్కడ వరద తగ్గుతునే హైలెవల్ కాజ్‌వే నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు.

**చెంచులక్ష్మీ కాలనీ పరిస్థితి దయనీయం:** శ్రీకాళహస్తి పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి వెనుక ఉన్న చెంచులక్ష్మీ కాలనీలో వివిధ వర్గాల ప్రజలు నివాసముంటున్నారు. ఇక్కడ రెండు వర్షాలతో పరిస్థితి దయనీయంగా మారింది. ఇక్కడి కాలనీలో నివాసముంటున్న వారందరూ రోజూ రెక్కాడితే కానీ డొక్కాడదు. మూడు రోజులు ఎడతె రపిలేని వర్షాలతో బతుకు జీవనం స్థంభించింది.అంతేకాక కాలనీ చుట్టూ వర్షపు నీరు కురిసింది. ఇక్కడ శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కమిషనర్ బి.గిరికుమార్‌ను పిలిపించి జెసిబిలను ఏర్పాటు చేసి అర్థగంట లోపు నీటిని మళ్ళించారు. కాగా వర్షపు నీరు వెళ్ళి కన్నలి కాలువ లో నిండిన పూడికను తొలగించారు.చెత్త చెదారాలను ప్రత్యేక జెసిబిలతో తొలగించారు.

**జనానికి అందుబాటులో ఉండండి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కాలనీల్లో ప్రజలకు పునరావస కేంద్రాల్లో భోజన సదుపాయం కల్పించాలని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి సూచించారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం డిమాండ్ ను అనుసరించి 24 గంటల్లో విద్యుత్ శాఖ పోల్స్ ఏర్పాట్లు పూర్తి చెయ్యాలి:కలెక్టర్ పి ప్రశాంతి

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, అక్టోబర్ 16 ప్రభాతవార్త**
ఇసుక ను వినియోగదారులకి ఆఫ్ లైన్ బుధవారం నుంచి ప్రారంభం చెయ్యడం జరిగిందని ఆమేరకు అత్యంత ప్రాధాన్యత కలిగి విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆన్లైన్ కోసం, ఆఫ్ లైన్ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి, ఎటువంటి ఆటంకం కలగకుండా ఇసుక సరఫరా విధానం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. రీచ్ ల వద్ద విధులను నిర్వహించే వారికి గుర్తింపు కార్డు జారీ చేసినట్లు, వారినే అనుమతించ వలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఆన్లైన్ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. అదే విధంగా ఆఫ్ లైన్ లో విధులకు హాజరైయ్యే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. రీచ్ వైస్ పోయింట్ పర్సన్ శిక్షణా విషయములో మార్గదర్శకాలు పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఇసుక రవాణా సదుపాయం కోసం ప్రభుత్వపరంగా




ఎంప్యానల్ అయన, అదే విధంగా వినియోగదారుని ఇచ్చికాన్ని అనుసరించి స్వంతంగా వాహనం ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ కోసం బుక్ చేసుకున్న ఫోన్ నెంబర్ కి ఓటిపి మెసేజ్ (సందేశం) వొస్తుందని, వాటిని నిర్ధారణ చేసుకున్న తదుపరి లోడింగ్ పాయింట్ వద్ద కు అనుమతించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, విధుల్లో భాగంగా ఉండే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. మానవ వనరులను సమయోచితంగా నియమించుకుని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. మస్టర్ రోల్ తప్పనిసరిగా నిర్వహిస్తూ , లేబర్ హాజరు , పనితనం పర్యవేక్షణ కోసం చొరవ తీసుకోవాలన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఇసుక రిచ్ ల వద్ద స్లాట్ కేటాయింపు ను అనుసరించి క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని, వాటిపై పోలీసుల పర్యవేక్షణా చెయ్యడం తప్పని సరి అన్నారు. ఈరోజు విద్యుత్ సరఫరా విషయంలో ఎలక్ట్రికల్ పోల్స్ సిద్ధం చేస్తున్నట్లు అర్డివోలు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కు సంబంధించిన వివరాలు పై కలెక్టర్ రీచ్ వారీగా సమీక్ష నిర్వహించారు. పోల్స్ ఏర్పాట్లు చెయ్యడం కోసం అంచనాలకు అనుగుణంగా చెల్లింపులు జరిపిన 24 గంటల్లో పోల్స్ ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆమేరకు ముందస్తుగా అంచనాలకి అనుగుణంగా మెటీరియల్ డంపింగ్ చెయ్యాల్సి ఉందన్నారు. పోల్స్ ను 24 గంటల్లో ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.






# ఘనంగా మహబూబ్ సుభాని ఊర్సు మహోత్సవం...



**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండపేట గాంధీనగర్ రావుల పేట ల్లో వున్న హజరత్ మహబూబ్ సుభానీ వారి ఊర్సు మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఇరాక్ లోని బాగ్దాద్ నగరం లో వున్న ఇస్లాం మత ప్రబోధకులు, సూఫీ మహబూబ్ సుభాని వారి గందోత్సవం ఇక్కడ ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో గాంధీనగర్ మహబూబ్ సుభాని నగర్ లో వున్న హాబీబీయ గౌసీయా అన్వరుల్ వులుం ఉర్దూ పాఠశాల వద్ద గల హజరత్ మహబూబ్ సుభాని జెండా వద్ద 26 వ ఉర్సు వేడుకలు జరిగాయి. అలాగే రావులపేట లోని జెండా వద్ద 34 వ ఊర్సు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా జెండా లను పట్టణంలో ఊరేగించారు.సంప్రదాయ బద్ధంగా ఫకీర్ ల మేళా నిర్వహించారు. ఆయా చోట్ల మండపేట జామియా మస్జిద్ ఇమామ్ గులాం మొహమ్మద్ ముర్షిద్ రజ్వీ ఆధ్వర్యంలో పాతేహ ప్రార్థనలను నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా పెద్ద సంఖ్య లో ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాస్ ల దినోత్సవం



**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ఈ రోజు లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యం లో అంతర్జాతీయ బాస్ ల దినోత్సవాన్ని ఎస్.బి. మోటార్స్ ( మారుతి కార్ల డీలర్) ఆవరణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎస్ .బి మోటార్స్ అధినేత మట్టపల్లి రామకుమార్ గారు మాట్లాడుతూ, ఉద్యోగులు ఎవరు చేయాలసిన పనిని వారు నిర్వర్తిస్తే బాస్ లుగా ఎవరిని ఏమీ అనాలసిన అవసరం రాదు అని అన్నారు. ఎప్పుడేనా,ఎవరినైనా గధమాయించినా,అది వారి వృత్తి నిపుణ్యాన్ని మెరుగు పరుచు కోవడం కోసమే తప్ప ,పర్సనల్ గా ఎటువంటిది ఉండదని బాస్ గా తన అభిప్రాయాన్ని వివరించారు.సభకు అధ్యక్షత వహించిన క్లబ్ అధ్యక్షుడు మరియు ఎస్.బి మోటార్స్ జీఎం ,లయన్ మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్త మాట్లాడుతూ 300 కోట్ల టర్నోవర్ ,1000 కి పైగా ఉద్యోగులు కలిగిన ఎస్ బి మోటార్స్ కి బాస్ గా రామకుమార్ గారిలోని సింప్లిసిటీ, మంచితనం, ఉద్యోగుల పట్ల తీసుకునే కేరింగ్ వల్లనే ,ఇక్కడ ఎక్కువ కాలం పని చేయడానికి మొగ్గు చూపిస్తారని అన్నారు. ఆయనలోని మంచి గుణాలు అనుసరించడం ద్వారా మన కెరీర్ ని వృద్ధి చేసుకోవాలని కోరారు. అనంతరం ఎస్ బి మోటార్స్ బాస్ మట్టపల్లి రామకుమార్ గారిని దుశ్శాలువా తో,పూల మాలలతో సత్కరించి ,ఎస్ బి మోటార్స్ ఉద్యోగుల మధ్య అభినందన సత్కారం చేశారు.ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి లయన్ వెన్నా కుమార స్వామి, ట్రెజరర్ లయన్ ఉలగంటి రాఘవరావు,అడ్మిన్ లయన్ గ్రంథి లక్ష్మి వసంత కుమారి, లయన్ కక్కిరాల బుచ్చిరాజు,లయన్ మోటమర్రి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● పండగ వాతావరణంలో పల్లె పండుగ ● ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త):**
గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. బుధవారం గండేపల్లి మండలంలో మురారి, గండేపల్లి, మల్లేపల్లి, సుబ్బయ్యమ్మపేట, ఉప్పలపాడు గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ తో కలసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపనలు చేశారు.మురారి గ్రామంలో రూ. కోటి 50 లక్షలతో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి గండేపల్లి గ్రామంలో రూ.30 లక్షలు, మల్లేపల్లి గ్రామంలో రూ.40 లక్షలు, సుబ్బయ్యమ్మ పేట గ్రామంలో రూ.10లక్షలు ఉప్పలపాడు గ్రామంలో రూ.25 లక్షలు రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం నకు భూమిపూజ చేసి శిలాఫలకం ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్లలో అందించాలని పల్లె పండుగ కార్యక్రమం తీసుకుని గ్రామీణ అవసరాలు తీర్చాలనే ఉద్దేశంతో ప్రణాళికా బద్దంగా అభివృద్ధిని కూడా అందించాలని ఈ పల్లె పండుగ కార్యక్రమం పండుగ వాతావరణం లో నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి దక్కిందన్నారు. ఇవన్నీ కేవలం మూడు నెలల కాలంలోనే సాధ్యపడ్డాయని భవిష్యత్తులో రాష్ట్రంలో ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుందని దీపావళికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించేపథకాన్ని ప్రారంభిస్తామని అంచెలంచెలుగా ప్రజలందరికీ సూపర్ సిక్స్ పథకాలన్నీ అందిస్తామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర,పోతుల మోహనరావు,పరిమి బాబు,కందుల చిట్టిబాబు,కుంచే రాజా, కన్నబాబు,జాస్తి వసంత్,యలమాటి కాశి,అడబాల భాస్కరరావు,అడబాల ఆంజనేయులు,బోండా శ్రీనుబాబు,బాలు, ఎంపిపి చల్లగళ్ళ దొరబాబు, ఎంపిడిఓ నాతి బుజ్జి, వివిధ రకాల శాఖల అధికారులు,జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంటెద్దుకు జగన్ ఫోన్లో పరామర్శ



**అమలాపురం,అక్టోబరు16,ప్రభాతవార్త.**
వెంకన్న ఆరోగ్యం ఎలా ఉందిని వైఎస్సార్ సీపీ నేత ఒంటెద్దు వెంకన్నాయుడు ని మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించారు. ఇటీవల హైదరాబాదులో హృదయ సంబంధిత సమస్యల తో స్టంట్ వేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న నాయుడుకి ఫోన్లో జగన్ ఆరా తీశారు.ఆరోగ్యం జాగ్రత్త,విశ్రాంతి తీసుకో మని మాట్లాడిన మాజీ సీఎం ధైర్యం చెప్పారు.అలాగే హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్న వెంకన్న నాయుడు ని మాజీ మంత్రి పినిపే విశ్వరూప్,బిజిపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు పరామర్శించారు.

# ఎమ్ బుక్ నిర్వహణా తీరుపై కలెక్టర్ ఆగ్రహం

## వారం రోజుల్లో నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశం



**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 16 ప్రభాతవార్త**
మన బడి మన భవిష్యత్తు కింద జిల్లాలో 655 పనులకి చెంది పాఠశాలలో, కళాశాలల్లో రెండో దశలో చేపట్టిన పనుల రికార్డులు నిర్వహణ విషయంలో ఇంజనీరింగ్ సహాయకుల నిర్లక్ష్య వైఖరి ని ఉపేక్షించటం జరగదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం నాలుగు ఇంజనీరింగ్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో చేపట్టిన " మన బడి మన భవిష్యత్తు " స్కూల్స్ తరగతి గదుల నిర్మాణం, అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించడం కోసం ఖర్చుల రికార్డుల ఆడిటింగ్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో మన బడి మన భవిష్యత్తు కింద పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సదరు పనులకి సంబంధించి సుమారు రూ.200 కోట్ల పనులను నాలుగు ఇంజనీరింగ్ విభాగాలు పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, సర్వ శిక్షా అభియాన్, మునిసిపల్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా సర్వ శిక్షా అభియాన్ అధికారి ఎస్ సుభాషిణి, సహాయ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

# శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో ఆన్లైన్ సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే నానాజీ

**కాకినాడ రూరల్, అక్టోబర్ 16(ప్రభాతవార్త)**
రూరల్ మండలం సర్పవరం క్షేత్రంలో పురాతన ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన శ్రీ భావనారాయణ స్వామి తొలిసారిగా ఆన్ లైన్ సేవలను కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా బుధవారం ఉదయం ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ మీడి యాతో మాట్లాడుతూ దేవాదాయశాఖ పరిధిలో ఉన్న ఆలయాలలో ప్రత్యేక సేవలు, విరాళాలు కౌంటర్ , ఆన్లైన్ ద్వారా మాత్రమే నమోదు



చేసుకోవాలని తెలిపారు. నూతనంగా శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో చేపట్టిన ఆన్లైన్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆలయ నూతన ఈఓ చొరవతో ఆలయం లో నిర్వహించే సుదర్శన హెూమం, శుక్ల ఏకాదశి పూజ, గోపూజ, తోపాటు అన్నదాన విరాళాలు, ఆలయ అభివృద్ధి, గోకులం సంభందించి విరాళాల చెల్లింపులు ఇకనుండి భక్తులు దేశంలో ఎక్కడనుంచి అయినా నమోదు చేసుకొనే ప్రక్రియ ప్రారంభం కావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దేవాదాయశాఖ అధికారిక వెబ్ సైట్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఈవో తెలిపారు. ఆలయ చరిత్ర, విశిష్టత సమగ్ర సమాచారం వెబ్ సైట్ లో పొందుపరచామన్నారు. త్వరలో ఆలయ అర్చక బృందం తో సంప్రదింపులు జరిపి మరికొన్ని సేవలు ఆన్లైన్ లోకి అందుబాటులో కి తీసుకు వస్తామన్నారు. అలాగే స్థానిక శాసన సభ్యులు సహకారంతో స్వామి వారి నిత్యాన్నదానం పథకం త్వరలో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంభందించి విరాళాలు సేకరుస్తున్నామని అందుకు గ్రామస్తులు, భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల శ్రీరాములు, మాజీ చైర్మన్ పుల్లా శ్రీను, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణకు మందు పంపిణీ



**అమలాపురం,అక్టోబరు16,ప్రభాతవార్త**
జిల్లాలో 45 వేల 560 గొర్రెలు, మేకలు ఉన్నాయని వాటన్నిటికీ నట్టల నివారణ ముందు వేయడం వలన జీవాలలో నట్టల నివారించ బడి పడుతుందని జిల్లా పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ నాగేశ్వర రావు తెలిపారు. అమలాపురం పట్టణం ఒకటో వార్డు నందు జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ విజయ రెడ్డి తో కలిసి నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పశువర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ కె వెంకట్రావు సూచన మేరకు ఈనెల 16వ తేదీ నుండి 31వ తేదీ వరకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.నట్టల నివారణ ద్వారా ఉత్పత్తి పెరిగి మరణాల శాతం తక్కువగా ఉంటుందని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నట్టన నివారణ మందులు వేయించాలని సూచించారు. అనంతరం సహాయసంచాలకులు డాక్టర్ విజయా రెడ్డి మాట్లాడుతూ నత్తల నివారణ మందు సకాలం లో వేయించడం వలన జీవలలో రోగ నిరోధక శక్తి పెరిగి తక్కువ సమయం లో అధిక బరువు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎం వెంకటేష్ రైతులు కోరసిక గంగయ్య ,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా షోరూమ్ ను ప్రారంభించిన కీర్తిలాల్స్



**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ప్రముఖ వజ్రాభరణాల సంస్థ కీర్తిలాల్స్ రాజమండ్రిలో తన 14వ రిటైల్ షోరూమ్ ఏర్పాటు చేసింది. రాజమండ్రి ఏవి అప్పారావు రోడ్డు లోని ఈ షోరూమ్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ భవానీ అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర ప్రజలకు అందుబాటులో ఈ తరహా స్టోర్లు రావడం శుభ పరిణామం అన్నారు. మరిన్ని వస్త్ర ఆభరణాల సంస్థలు రాజమండ్రిలో ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ రాజమండ్రి లోది తమ 14వ షోరూమ్ అన్నారు. ఇంటిగ్రేటెడ్ బ్రైడల్ స్టూడియో వధువులకు అనుకూలమైనదిగా రూపొందించమన్నారు. 3200 చదరపు అడుగుల విస్తీర్ణంలో కీర్తిలాల్ షోరూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేకమైన, వినూత్నమైన ఆభరణాలను రూపొందించే నైపుణ్యం కలిగిన డిజైనర్ల బృందంతో కీర్తిలాల్స్ సమకాలీనానికి వివిధ ప్రత్యేక శైలులను కలిగి వుందన్నారు. ఈ స్టూడియోలో సున్నితమైన బ్రైడల్ సెటు, కంకణాలు, నెక్లెస్లు, చెవిపోగులతో సహా విస్తృతమైన బ్రైడల్ ఆభరణాల ఎంపిక ఉందన్నారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన స్టూడియోలో, కస్టమర్లు కొనుగోలు చేయడానికి ముందు వారి ఆభరణాల డిజైన్లను చూడవచ్చునని, ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, కీర్తిలాల్స్ విలువ ఆధారిత సేవలపై 50 శాతం తగ్గింపుతో పాటు డైమండీ ఆభరణాలపై క్యారెట్ కు రూ.12,000 వరకు తగ్గింపును అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీర్తిలాల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి.. సత్వర సేవలందించాలి

## అధికారులకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశం

**రాజమహేంద్రవరం అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. సత్వర సేవలు అందించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బుధవారం కోరుకొండ మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారులి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి.. పారదర్శకమైన సేవలందించాలని సూచించారు. ప్రజలే దేవుళ్ళని.. వారికి



ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండలంలో ఉన్న వ్యవసాయ, విద్యా, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఇలా పలు శాఖల అధికారులతో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చర్చించారు. ముఖ్యంగా త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీల వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల గురించి సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం గానీ.. జాప్యం గాని లేకుండా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు మార్గదర్శకాలను అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వుల్లి వీర వెంకట సత్య సూర్య కుమారి , సర్పంచ్ లు, సెక్రటరీ లు, విఆర్వోలు, మండల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఆర్టీసీ డిఎం

**అమలాపురం,అక్టోబరు16,ప్రభాతవార్త**
అమలాపురం ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణీకు లకు అందిస్తున్న సేవలపై ఈనెల 17వ తేదీ గురువారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు డిపో మేనేజర్ చల్లా సత్య నారాయణ మూర్తి తెలియ జేశారు.ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రయాణికులు తమ సలహాలు సూచనలను 9581932678 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని ఆయన తెలిపారు అమలాపురం డిపో పరిధి లోని ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## పల్లె పండుగ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట రూరల్ ప్రభాత వార్త అక్టోబర్ 17**
కొత్తపేట మండలంలో జరిగిన తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.మండలంలోని వానపల్లి గ్రామం 4వ వార్డులో 20 లక్షలతో, సత్యానందపురం 5 లక్షల రూపాయలతో,కంచుస్తంభం వీధిలో 15 లక్షలతో,పల్లలాంభికా నగర్ లో 15 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు,డ్రైన్ లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. బిళ్ళకుర్రు గ్రామం యెలిశెట్టివారిపాలెంలో 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసారు.మోడేకుర్రు గ్రామంలో వీరభద్రకాలనీలో 25 లక్షల రూపాయలతో,కడలివారిపాలెంలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన ,అవిడి గ్రామంలో కట్లమ్మ కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.గంటి గ్రామం పల్లిపాలెంలో 24 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.పలివెల గ్రామం పూజారిపాలెంలో 24 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన అలాగే కొత్తపేట గ్రామంలో 55 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్,పాలూరి సత్యానందం, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పల్లి భీమరావు,సదే లక్ష్మి శ్రీనివాస్,ధరణాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి,రెడ్డి రామకృష్ణ, రెడ్డి తాతాజీ, గుబ్బల మూర్తి,ఎమ్.పి.టి లు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తో వ్యక్తి అరెస్టు

### -ఎస్ఐ శివ నాగబాబు



**గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త):**
పెద్దాపురం ఎస్ డి పి ఓ ఆదేశముల మేరకు అసాంఘిక కార్యక్రమాల నివారణలో భాగంగా జగ్గంపేట సిఐ వైఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో సింగరంపాలెం గ్రామ శివారున అక్రమంగా 14 మద్యం బాటిల్లుతో ఉన్న ఒక వ్యక్తిని గండేపల్లి ఎస్ఐ యు వి శివనాగ బాబు సిబ్బంది సహాయంతో అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి నట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ నాగబాబు చెప్పారు.

## నూతన ఇసుక విధానంలో తవ్వకాలు చేపట్టేందుకు చర్యలు ఆర్డీవో శ్రీకర్



**రావులపాలెం, అక్టోబర్ 16, (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంలో భాగంగా ఇసుక తవ్వకాలు ప్రారంభించేందుకు బుధవారం కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ రావులపాలెం మండలంలోని ఊబలంక, పొడగట్లపల్లి ఇసుక ర్యాంపులను పరిశీలించారు. మైన్స్ ఏడీ బి.అశోక్ కుమార్, తహశీల్దార్ ముక్తేశ్వరరావు తదితర అధికారులలతో కలిసి ఆయన ర్యాంపుల్లో పరిస్థితిని సమీక్షించారు.నూతన ఇసుక విధానంలో తవ్వకాలు చేపట్టేందుకు ఈ ర్యాంపులను గుర్తించినట్టు తెలిపారు. అయితే ప్రస్తుతం నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున తవ్వకాలకు అవకాశం లేదని నిర్ధారించారు. ప్రవాహం తగ్గితే నెలాఖరు నాటికి తవ్వకాలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేయాలని ఆర్డీవో సూచించారు.

## వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన వీఆర్వో ధర్మరాజు...



**గోకవరం అక్టోబర్ 16 ప్రభాత వార్త**
గోకవరం మండలం కామరాజుపేట నూతన వీఆర్వో గా బాధ్యతలు చేపట్టిన దారా ధర్మరాజు తను వీఆర్వో గా పనిచేసిన కోటి కేశవరం గ్రామ ప్రజలపై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆ గ్రామంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ధర్మరాజు ఒక ప్రభుత్వ అధికారిలా కాకుండా మా సొంత సోదరుడి వలె ఉండేవారని, గ్రామంలో ప్రజలకు రెవెన్యూ కార్యాలయంలో ఏ అవసరం వచ్చినా దగ్గరుండి ఆ పనులన్నీ చేయించే వారని, ప్రజాసేవలో ముందుండేవారిని గ్రామస్తులు అన్నారు. అటువంటి విఆర్ఓ బదిలీపై వెళ్లడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ధర్మరాజు ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన బదిలీల్లో భాగంగా గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి విఆర్వోగా బదిలీపై వెళ్లారు.గత కొంతకాలంగా కోరుకొండ మండలం కేశవరం గ్రామంలో వీఆర్వోగా విధులు నిర్వహించిన ధర్మరాజు, గ్రామంలో ఉన్న వృద్ధులపై తమకున్న మానవత్వం, ఆప్యాయతతో వృద్ధులకు చీరలుపంపిణీ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

# అధికారులు సమన్వయంతో శాఖల వారి కేటాయించిన ఏర్పాట్లు పటిష్టవంతంగా నిర్వహించాలి

### హారతి కి వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించాలి. ఆర్డీవో సుస్మిత రాణి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 16 ప్రభాతవార్త**
ప్రతి ఏడాది గోస్పాద క్షేత్రంలో గోదావరి నదికి మహా హారతి ఉత్సవంలో భాగంగా నవంబర్ 4వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహించే గోదావరి మహా నీరాజనం, మహా హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్డీవో సుస్మిత రాణి తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలోఆర్డీవో సుస్మిత రాణి, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పగడాల ఆనంద తీర్థ ఆచార్యులుతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుస్మిత రాణి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి ఏటా గోష్పాద క్షేత్రంలో గోదావరి నదికి మహా హారతి కార్యక్రమాన్ని నవంబర్ 4వ తేదీ న నిర్వహించడం జరుగుతుందన్నారు. హారతి ఇచ్చే రోజున ఉత్సవ విగ్రహాలు వస్తాయన్నారు. భక్తులు పెద్ద ఎత్తున సుమారు పదివేల పైబడి హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు వస్తారని, ఇందుకు సంబంధించి మత్స్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, ఇరిగేషన్, పోలీస్, దేవాదాయ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఆయా శాఖలకు కేటాయించిన ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. దాస సాహిత్య ప్రాజెక్ట్ అధికారి పగడాల ఆనంద తీర్థ ఆచార్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో దక్షిణ గంగగా పిలవబడే పవిత్ర గోదావరి నదమ్మ తల్లికి అందించే ఆత్మీయ హారతి కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 4వ తేదీ సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి కార్యక్రమాన్ని కొవ్వూరు పట్టణం పవిత్ర గోదావరి నది తీరం గోష్పాద క్షేత్రం నందు నిర్వహించడం జరుగు తుందన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులతో దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరుగుతుందని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 4వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు స్వామివారి భజన బృందంతో గానామృత కార్యక్రమాలు అనంతరం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం తో పాటు గోదారమ్మకు హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, పోలీస్, రెవెన్యూ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు




# ప్రపంచం గర్వించదగ్గ మేధావి ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా...

**కోనసీమ బ్యూరో (ద్రాక్షారామ)అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ప్రపంచం గర్వించదగ్గ మేధావి, ఆదివాసులపై రాజ్యం చేస్తున్న దమనకాండను ప్రశ్నించిన గొంతుక ,పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పరితపించిన సామాజిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా మృతి పట్ల పి. డి. ఎస్. పి. వై.ఎల్, ఏ. ఐ. కె. ఎమ్. ఎస్. , ఐఎఫ్టియు , ప్రజా సంఘాలు సంతాపం తెలియజేశారు. బుధవారం ద్రాక్షారామ లోని గుర్రాల పరంజ్యోతి స్మారక గ్రంథాలయంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి. డి. ఎస్. యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్దు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ అమలాపురంలో ప్రొఫెసర్ జి. ఎన్. సాయిబాబా పుట్టి అక్కడే డిగ్రీ వరకు చదువుకుని ఉన్నత చదువులు హైదరాబాద్, ఢిల్లీ యూనివర్సిటీలో పూర్తి చేశారన్నారు. సాయిబాబా నమ్ముకున్న ఆశయం కోసం ,సిద్ధాంతం కోసం పనిచేసిన మడమ తిప్పన మహాయోధుడని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం ఆయనను 10 సంవత్సరాలపాటు నాగపూర్ అండర్ సెల్ జైలు చీకటి గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. జైలులో ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు ప్రభుత్వం వైద్యం అందించడానికి కూడా పూనుకోలేదని, చివరికి రోజుల తరబడి తిండి, తాగునీరు కూడా అందించలేదని బిజెపి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు. చివరికి బిజెపి ప్రభుత్వం ఆయన 90 శాతం వికలాంగుడిగా ఉన్నప్పటికీ ఆయనకు బెయిలు రద్దు చేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఆయన భారత ప్రజల స్వేచ్ఛ కోసం ప్రాణం విడిచేంత వరకు పరితపించారని, ప్రొఫెసర్ సాయిబాబాను మానసికంగా ,శారీరకంగా తీవ్ర చిత్రహింసలకు గురిచేసిన హిందుత్వ ఫాసిస్టు మోధీ ప్రభుత్వమే ఆయన మృతికి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఆయన కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు పి.డి.ఎస్.యు, పి .వై.ఎల్, ఏఐకేఎంఎస్, కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి యు నాయకులు చింతా రాజారెడ్డి, పి. వై. ఎల్ నాయకులు అంబటి కృష్ణ, జై భీమ్ సంక్షేమ సంఘం గుబ్బల శ్రీను, శిరో ముండనం పోరాట వేదిక నాయకులు వెంటపల్లి రామకృష్ణ, రేవు నాగేశ్వరరావు, చల్లపూడి పట్టాభి పట్టాభి, పి.డి.ఎస్.యు ఎం. శంకర్ , ఆర్. భీమశంకర్, తేజ, నవీన్ తదితరులు ప్రసంగించారు పాల్గొన్నారు.




## నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై

### సిఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే నెహ్రూ భేటీ



**గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త):**
అమరావతి రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయి జగ్గంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వివరించినట్లు తెలిపారు.ఈ విషయమై గండేపల్లిలో స్దానిక విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని ఏలేరు వరద బాధితులకు మీరు అందించిన సహాయం వారి మోములలో చిరునవ్వులు చిందాయని,పల్లె పండుగ కార్యక్రమం గోకవరం మండలం నిర్వహించడం జరిగిందని బుధవారం నుండి గండేపల్లి మండలంలో ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబుకు తెలిపానన్నారు.అదే విధంగా నియోజకవర్గం నాలుగు మండలాల్లో పూర్తిగా సిసిరోడ్లు,డ్రైన్ లకు రూ.266 కోట్లు అవసరం ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వడం జరిగిందని ఇప్పటికి రూ 40 కోట్లు కేటాయించారని, రోడ్లు మరమత్తులకు నాలుగు కోట్లు,నాయకంపల్లి రోడ్డు కు రెండు కోట్లు మంజూరు చేశారని నెహ్రూ తెలిపారు.సూపర్ సిక్స్ పథకాలలో దీపావళి కి ఉచిత మూడు సిలిండర్లు పథకాన్ని అమలు చేయాలనే సంకల్పం ప్రకటించిన మాదిరిగానే మిగిలిన ఐదు పథకాల అమలు పై తేదీలు ప్రకటించాలని కోరడం జరిగిందని దానిపై సిఎం సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారని నెహ్రూ చెప్పారు.వంట నూనె ధరలు విపరీతంగా పెరిగాయని సబ్సిడీ పై తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు అందించాలని కోరానని దీని ధరల విషయంలో కేంద్రం తో ముడిపడి ఉందని త్వరలోనే కేంద్రం తో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, పరిమి బాబు,కందుల చిట్టిబాబు,పోతుల మోహనరావు,కుంచే రాజా తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరణ

### ప్రజలు ఇచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించి న్యాయం చేస్తా



**రాజమహేంద్రవరం అక్టోబర్ 16, ప్రభాతవార్త**
కోరుకొండ మండలం జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం రాజానగరం నియోజకవర్గ శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ఉదయం 10 గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది.. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన జనసైనికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే బలరామకృష్ణ వారు దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లోని పరిస్థితులను ఎమ్మెల్యే దృష్టిలో పెట్టడంతో కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు బదలాయించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లాలమ్మ అమ్మవారి ఆలయం అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం : జిల్లా కలెక్టర్



**కోనసీమ బ్యూరో,అక్టోబర్ 16 ప్రభాతవార్త**
వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి ఆలయ అభి వృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యాచర ణ సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో దేవాదా య ధర్మాదాయ శాఖ అధికారులు, ఇంజనీర్లతో ఆలయ అభివృద్ధి ప్రతి పాదనలు అంచనాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తం గా ఏకకాలంలో ఉపాధి హామీ పనుల గ్రామసభల నిర్వహణ సందర్భంగా కొత్తపేట మండలం వాన పల్లి గ్రామసభకు విచ్చేసి న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు శ్రీ పల్లాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారని తెలిపా రు. ఈ ఆలయ సందర్శన సందర్భంగా ఆలయ భక్తు ల ప్రయోజనాల దృష్ట్యా వానపల్లి గ్రామస్తులు కోరిన విధంగా అవసరా ల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింద న్నారు. ఆలయానికి పార్కు నిర్మాణం, పొంగల్ షెడ్ నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, మరుగు దొడ్లు స్నానాలు గదులు నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంకు తోపాటుగా త్రాగునీరు ఏర్పాటు, చేసింది ఆలయానికి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తుల వసతి నిమిత్తం 10 గదులు నిర్మాణం, అంతర్గత రోడ్ల నిర్మాణం, దుకాణాల నిర్మాణం నివేదన శాల, పార్కింగ్ తోపాటు వీధి దీపాలు ఏర్పాట్లపై ప్రతి పాదించినట్లు తెలిపారు. వీటిలో 1)పొంగల్ షెడ్ నిర్మాణం, 2)ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం, 3)మరుగు దొడ్లు స్నానాలు గదులు నిర్మాణం కొరకు రూ. 83 లక్షలను దేవాదాయ ధర్మాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ నుండి విడుదల చేస్తుందని తెలిపారు. అయితే పార్కు నిర్మాణానికి సంబంధించి రూపొం దించిన అంచనాలు కామన్ గుడ్ ఫండ్ మార్గదర్శకాలకు అను గుణంగా లేనందున పర్యాటక శాఖ ద్వారా లేదా ఇతర ప్రత్యామ్నా య నిధుల ద్వారా నిర్మా ణ పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి పనులను చేపట్టడానికి తగినంత స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ, ఆలయ అభివృద్ధి పనులు చేసేంత ఆర్థిక స్తోమత లేదని, జలజీవన్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాం క్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. ఆల యంలో గ్రామదేవత ఆగమం ప్రకారం పూజలు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో ఎటువంటి వరద ముంపు రాకుండా కాలువ పై రివిట్మెంట్ గోడ ఎత్తును పెంచాలని, సరి హద్దులు ఏర్పాటుకు పటిష్టమైన చర్యలు గైకొనాలని సూచించారు. కాంపౌండ్ వాల్ కు లైటింగ్ కొరకు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణం అంతా పచ్చదనం నీడ నింపడా నికి వృక్షజాతి మొక్కలు విరివిగా పెంచాలన్నారు. ఈ అభివృద్ధి పనులు అన్నింటిని రానున్న డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో దేవాదా య ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ డి ఎల్. వి రమేష్ బాబు, కార్యని ర్వాహక ఇంజనీర్ టి దుర్గేష్ కుమార్, అసి స్టెంట్ కమిషనర్ వి సత్య నారాయణ, స్పెషల్ డి ప్యూటీ కలెక్టర్ వి మదన్మో హన్రావు, తదితరులు పా ల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.54863/96, Editor : Damerla Sai Baba, Responsible for a election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# నాన్నమ్మ మాట రతన్ బాట !



**రతన్ టాటా ప్రపంచం మెచ్చిన పారిశ్రామికవేత్తే కాదు..గొప్ప మానవతావాది కూడా.** అంతటి వ్యక్తికి స్ఫూర్తినిచ్చింది. వెన్నుతట్టి నడిపించింది. ఆయన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దింది మాత్రం వాళ్ల నానమ్మ నవాజ్‌బాయి. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎన్నోసార్లు వెల్లడించారు. ఆస్త్రీమూర్తి ఔన్నత్యానిని కొనియాడారు. ఓర్పు, నేర్పుకలిగిన స్త్రీ మూర్తి నవాజ్‌బాయి. సంపన్నులైన టాటా కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టారు. వైవాహిక జీవితం సంతోషంగా సాగిపోతున్నా.. సంతానం లేకపోవడం మాత్రం వెలితిగా భావించేవారు. ఆపై కొన్నాళ్లకే భర్తనూ కోల్పోయారు. ఆ బాధ తనని నిలవునా దహించేస్తున్నా.. ఎక్కడా నిబ్బరాన్ని కోల్పోలేదామె. కుటుంబానికి వారసత్వం అందించడానికి నావల్ అనే ఓ పార్శీ చిన్నారిని దత్తత తీసుకున్నారు. భర్త సర్ రతన్ టాటా వ్యాపార బాధ్యతల్ని అందిపుచ్చుకుని జంషెడ్‌జీ టాటా సూత్రాలు, ఆదర్శాలకు అనుగుణంగా ముందుకు నడిపించారు. ఇలా టాటా సన్స్ కంపెనీకి మొదటి మహిళా డైరెక్టర్‌గా, టాటా ట్రస్ట్ చైర్‌పర్సన్‌గా నవాజ్ విధులు నిర్వర్తించారు.

**స్త్రీలకు చేయూతనిస్తూ....** వ్యాపార నిర్వహణే కాదు.. సామాజిక పురోగతికి సేవా కార్యక్రమాలూ చేపట్టాలని భావించారామె. ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడిన స్త్రీలకు చేయూతనిచ్చేందుకు 1928లో భర్త పేరున సర్ రతన్ టాటా ఇన్‌స్టిట్యూట్‌ని స్థాపించారు. దీనిద్వారా పేద మహిళలకు కుకరీ, హ్యాండ్ ఎంబ్రాయిడరు, టైలరింగ్ అండ్ లాండ్రీ వంటి జీవనోపాధి విభాగాలలో శిక్షణ అందించారు. తల్లిదండ్రులు విడిపోవడంతో ఒంటరైన మనవళ్ల బాధ్యతలు తీసుకుని వారికి వ్యాపార దక్షతనూ, మెలగాల్సిన తీరునూ, జీవితంలో పాటించాల్సిన విలువలనూ నేర్పించారు. వాటిని అందిపుచ్చుకునే రతన్ టాటా కడదాకా నడిచారు. నవాజ్‌బాయికి లలిత కళలు, హస్త కళాకృతులంటే ఆసక్తి ఎక్కువ. పర్యటనలకు ఎక్కడికి వెళ్లినా వాటినిసేకరించేవారట. మూగజీవాలపై ప్రేమా ఎక్కువే. ఆయనా కళలను అదరించారు. ధార్మిక, సేవాకార్యక్రమాలకు భారి విరాళాలు ఇచ్చారు. తాజ్‌హోటల్ లోపలికి వీధి కుక్కలకి ప్రవేశం కల్పించడంలోని దయ, జాలి.. ఆయన తన నాయనమ్మ నుంచి అందిపుచ్చుకున్నవే. ◻

# సామాజిక చైతన్యం తెచ్చేందుకు..



**ఎవరైనా.. జీవితంలో తాము కోల్పోయిన బాల్యాన్ని గుర్తు చేసుకుంటే చాలు.. బతుకు పాఠాలెన్నో నేర్చుకోవచ్చు. అవేతనని బాలకార్మిక నిర్మూలన దిశగా నడిపించాయి అంటారు అనురాధ భోసలే. చిన్నారులను చదువుల బాట పట్టించేందుకు, సామాజిక చైతన్యం తెచ్చేందుకు గత మూడు దశాబ్దాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్నారీ సేవామూర్తి. ఇప్పుడు నేను ఏ సమస్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్నానో..అవన్నీ ఒకప్పుడు నేను అనుభవించినవే. వాటిని రూపుమాపడమే నా లక్ష్యం అని చెబుతారు అనురాధ.**

ఆమె స్వస్థలం మహారాష్ట్రలోని శ్రీరామ్‌పూర్, ఆర్థికంగా వెనకబడినకుటుంబం. తల్లిదండ్రులకు పన్నెండు మంది సంతానం. అందులో ఆమె సంఖ్య పదకొండు.కుటుంబాన్ని పోషించడానికి తండ్రి కూలికి వెళ్తే, తల్లి ఇళ్లల్లో పాచిపనులు చేసేది. ఇల్లుగడవక ఆ దంపతులు పిల్లల్నీ పనులకు పంపించేవారు. అలా అనురాధ కూడా ఓ ఇంట్లో పనికి కుదిరారు.చదువుకోవాలన్న తనకల తెలుసుకున్న ఆ ఇంటి యజమానులు ఆ అవకాశాన్ని తనకి కల్పించారు. అయితే, ఆ అదృష్టం కొన్నాళ్లే సాగింది. పదేళ్లు వచ్చేసరికి ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఆ కుటుంబం అహ్మద్‌నగర్‌లోని భోకార్‌కు వెళ్లిపోయింది.

**చదువు వద్దన్నా...** ఈ సారి బడికి వెళ్తానంటే ఇంట్లో వాళ్లన మాకు స్థోమత లేదన్నారు. కానీ, అనురాధ ఊరుకుంటే కదా! బడికి వెళ్లి టీచర్ల సాయం కోరడంతో.. ఆమె పరిస్థితి అర్థం చేసుకున్నారు. వాళ్లే ఫీజుకట్టి వసతి గృహంలో చేర్చారు. పాఠశాల చదువు పూర్తయ్యాక కాలేజీ చదువుకోసం మళ్లీ పోరాటం చేయక తప్పలేదు. స్థానికంగా ఉండే చర్చి సాయంతో దాన్ని కొనసాగించారు. ఆ సమయంలోనే కొందరు బాలకార్మికుల్ని చూసి ఒకప్పటి తన పరిస్థితిని గుర్తు తెచ్చుకున్నారు. ఓ స్వచ్ఛంద సంస్థలో చేరి బడికెళ్లని పిల్లల్ని బడిబాట పట్టించడం ఆరంభించారు. సామాజిక సేవలోనే తన భవిష్యత్తుని ఊహించుకున్న ఆమె సోషల్‌వర్క్‌లో పిజి చేయాలనుకున్నారు. అయితే, అనురాధకు ఇంగ్లీష్‌పై పట్టులేదన్న కారణంతో కాలేజీ సీటు నిరాకరించింది.కానీ, ఆమె మాత్రం అవకాశం ఇస్తే నేర్చుకుంటానని యాజమాన్యాన్ని ఒప్పించారు. పిజి అయ్యాక పెణెలోని ఓ కార్పొరేట్ కంపెనీలో సిఎస్ఆర్‌విభాగంలో విధుల్లో చేరారు. అందులో భాగంగా 124 గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య. పర్యావరణ ప్రాజెక్టు పనులను చేపట్టారు.

**వలస కుటుంబాల గుర్తింపు.....** తరవాత ప్రేమ, పెళ్లి, పిల్లలు..కానీ, కొన్నాళ్లకే వైవాహిక జీవితంలోనూ ఒడుదొడుకులు చూశారామె. ఆ తరవాతే ఉద్యోగాన్ని వదిలేసి సేవాభావం ఉన్న డాక్టర్ అరుణ్ చవాన్‌తో కలిసి 1995లో అవని–విమెన్ అండ్ చైల్డ్ రైట్స్ పేరుతో ఓ ఎన్జీవో స్థాపించారు. మొదట్లో ఈ సంస్థ వలస కుటుంబాలను గుర్తించి వారికి మైక్రోఫైనాన్స్ చేసేది. తరవాత క్రమంగా బడికి దూరమైన పిల్లలకోసం పాఠశాలల్ని నిర్మించింది. ఈ క్రమంలోనే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం రాజకీయంగా, ఆర్థికంగా బలపడిన ఎందరితోనో పోరాటం చేసింది. 'కాఫీ హోటళ్లు, మెకానిక్ షెడ్లు, ఇటుకబట్టీలు.. ఇలా చాలాచోట్టే బాలకార్మికులు కనిపించేవారు. పిల్లలతో బిచ్చమెత్తించే మాఫియాల్నీ గుర్తించి పిల్లలకు విముక్తి కల్పించా. వీళ్లకి పునరావాసం, చదువుకునేందుకు పాఠశాల్ని స్థాపించాం. అయితే, ఇవన్నీ అంత సలువుగా ఏమీ జరగలేదు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులతో తీవ్రంగా ఘర్షణ పడాల్సి వచ్చేది. అలా ఓసారైతే నన్ను చంపుతామనీ బెదిరించారు. తరవాత పోలీసులు, ప్రభుత్వ సహకారంతో వారికి కౌన్సెలింగ్ చేయడంతో మార్పు వచ్చింది. ఆ వ్యక్తి తరవాత బడి నిర్మాణానికి 7 వేల ఇటుకలు విరాళంగా ఇచ్చారు అని చెబుతారు అనురాధ. మరోపక్క స్త్రీలకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కేంద్రాలు, వారి పిల్లలకు డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేశారు. కోట్లు సంపాదించినా రాని సంతృప్తి.. ఒక్కరికైనా ప్రమాదంలో పడకుండా కాపాడగలిగాం అన్నప్పుడు కలుగుతుంది. ఇదే నన్ను ముందుకు నడిపిస్తోంది అంటారామె. ◻




# అందమైన మీనం ఆభరణాలు..












ఆభరణాలు..అలంకరణకే ఆకర్షణ తెచ్చిపెడతాయి. అలాగని ఏవో ఒకటి వేసుకుంటే సరి అనుకునే రోజులుకావివి. ఎప్పటికప్పుడు మారే ట్రెండ్‌లకు అనుగుణంగా కొత్తదనం కనిపించాలి. ఈ ప్రయత్నాల్లో భాగంగానే.. పురివిప్పిన మయురాలు, చెంగు చెంగున పరుగెడుతోన్న జింకలు, హోయలొలికించే హంసలు, రాజసంగా నిలబడే గజరాజులు.. ఒకటేమిటి? పక్షులూ, జంతువులూ నేటి అమ్మాయిల నగల్లో అందంగా అమరిపోతున్నాయి. ఔరా అనిపిస్తున్నాయి. మరి మేమేం తక్కువ అంటూ జలచరాలైన మీనాలూ ట్రెండింగ్‌లోకివచ్చేశాయి. మరి మేమేం తక్కువ అంటూ జలచరాలైన మీనాలూ ట్రెండింగ్‌లోకి వచ్చేశాయి. చెవిపోగులు, బ్రేస్‌లెట్‌లు, జుంకాలు,పెండెంట్లు, హారాలు.. ఇలా యువతరాన్నిమెప్పించే ఆభరణాలన్నింటిలోనూ కనిపిస్తున్నాయి. బంగారంతో చేసి చేపలేకాదు..రూబీ, ఎమరాల్డ్, డైమండ్స్.. వంటి జాతిరత్రాలన్నింటితోనూ కలగలిసిపోయి కొత్తందాలను ఇముద్చుకుంటున్నాయి. ఆధునికతను కోరుకునే ఆడపిల్లేన్నకాదు.. సంప్రదాయాన్ని అనుసరించాలనుకునేపడుచుల్నీ మెప్పిస్తున్నాయి. ఆ డిజైన్లను మీరూ చూడండి. ◻















# ఏ బ్రెడ్ ఆరోగ్యానికి మంచిది..



బ్రెడ్‌ని అల్పాహారంగా తీసుకుంటూ ఉంటాం. చక్కని రుచితో పిల్లలు పెద్దలూ అంతా తినే బ్రెడ్ ఆరోగ్యకరమైన ఆహారంగా తింటూ ఉంటాం. టోస్ట్ చేసి, వెన్న రాసి, శాండ్‌విచ్‌లా అయినా, లేదా పాలలో ముంచుకుని తినేందుకుకైనా, బ్రెడ్ ఆమ్లేట్ కైనా చక్కని టేస్ట్ కట్టిపడేస్తుంది. ఆరోగ్యం బాగోనివారికి తప్పకుండా నబ్రెడ్ పెడుతూనే ఉంటాం. అయితే మార్కెట్లో అనేక రకాల బ్రెడ్స్ అందుబాటులోకి వచ్చాయి. విటన్నింటినీ సరైన పద్ధతిలోనే తయారు చేసారా అనేది కాస్త అనుమానమే. వైట్ బ్రెడ్ చాలా ఏళ్లుగా మనకు తెలిసిందే.. అయితే బ్రౌన్ బ్రెడ్ ఈ మధ్యకాలం లో కనిపిస్తుంది. ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. గోధుమ రొట్టె పూర్తి గోధుమలతో తయారుచేసేది. వైట్ బ్రెడ్ పోలిస్తే బ్రౌన్ బ్రెడ్ పోషకమైనదిగా, ఫైబర్ అధికంగా ఉండట వల్ల అంతేకాదు విటమిన్ బి6, ఇ, మెగ్నీషియం, పోలిక్ యాసిడ్, జింక్ కాపర్, మాంగనీస్ అధికంగా ఉన్నాయి.

★. తెల్ల రొట్టె తయారీకి గోధుమ పిండినే బెంజాయిల్ పెరాక్సైడ్, క్లోరిన్ డయాక్సైడ్, పొటాషియం బ్రోమేట్ వంటి రసాయనాలను ఉపయోగించి బ్లీచ్ చేస్తారు. దీని కారణంగా పిండి తెల్లగా మారి కనిపిస్తుంది.

★. వైట్ బ్రెడ్‌లో ఫైబర్, పోషకాలు తక్కువగా ఉంటాయి.కానీ బ్రౌన్ బ్రెడ్ కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది.★. బ్రౌన్ బ్రెడ్ కంటే వైట్ బ్రెడ్‌లో ఎక్కువ కేలరీలు ఉంటాయి. ★ వైట్ బ్రెడ్ స్లైస్‌లో 77 కేలరీలు ఉండే, బ్రౌన్ బ్రెడ్ స్లైస్‌లో 75 కేలరీలు ఉన్నాయి. ★ వైట్ బ్రెడ్‌తో పోలిస్తే బ్రైన్ బ్రెడ్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ★ కేలరీల కంటెంట్ పరంగా, రెండు రకాల బ్రెడ్‌ల మధ్య పెద్దగా తేడా లేదు. ★ పోషకాల విషయానికి వస్తే, బ్రౌన్ బ్రెడ్ ఖచ్చితంగా వైడ్ కంటే ఎక్కువ పోషకాలనుకలిగి ఉంటుంది. ◻

**చెలి చిట్కా**

గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటిమిశ్రమాల్ని పెదవులకురాసి పావుగంట తర్వాత కడుగుకోవాలి. పగుళ్ళుతగ్గుతాయి. ◻


# దీర్ఘకాలిక రుగ్మతకు చికిత్సే మేలు

**వ్యథ**



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**


**ప్రశ్న** : నేను గత నాలుగేళ్ళుగా అనవసర భయం, ఆందోళనకు గురవుతున్నాను. ఎలాంటి కారణం లేకుండా మనసులో తెలియని గుబులు ఏర్పడుతుంది. ఏదో జరుగుతుందన్న అనుమానం ఆవహిస్తోంది. పెదాలు తదారి పోతాయి, గుండె వేగంగా కొట్టుకుంటుంది. వళ్లంతా చెమటపడుతుంది. ఒక్కోసారి ఏడుపు వస్తుంది. ఇదంతా అర్థం లేని భయం, ఆందోళన అన్న విషయం తెలిసినప్పటికి నియంత్రించుకోలేక పోతున్నాను సైకియాట్రిస్టు లేదా సైకాలజిస్టును కలవాలంటే మనస్కరించడం లేదు. వారి వద్దకు వెళితే అనవసరంగా మానసిక రోగి అన్న ముద్రవేసుకోవలసి వస్తుందని ఆగిపోతున్నాను. నేను బి.టెక్ పాసై సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాను. లక్షకు పైగా జీతం వస్తోంది. ఉన్న ఊరిలోనే ఉద్యోగం కావడంతో అమ్మ, నాన్న, తమ్ముడితో కలసి ఉంటున్నాను. అందరూ నాపట్ల ప్రేమతో ఉంటారు. అమ్మ, నాన్న ధైర్యం చెపుతుంటారు. అయినా నా సమస్య తీరడం లేదు. మూడేళ్ళ క్రితం ఒక మాంత్రికుని వద్ద పూజ చేయించి తామెత్తు కట్టించుకున్నాను. అయినా ప్రయోజనం కనిపించడం లేదు. ఒక స్నేహితురాలి సలహామేరకు కొన్నాళ్ళు ధ్యానం సాధన చేశాను. కానీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పుడు అమ్మ, నాన్న పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు. దీనితో భయం ఆందోళన మరింత ఎక్కువ అవుతున్నది. వచ్చే వ్యక్తి ఎలా ఉంటారో, నా ప్రవర్తన వల్ల కొత్త సమస్యలు వస్తాయేమో అన్న అనుమానం ఎక్కువవుతోంది. ఈ దశలో సైకాలజిస్టును కలిసికౌన్సెలింగ్ తీసుకోవడం మంచిదా లేక సైకియాట్రిస్టు వద్ద చికిత్స మంచిగా తెలుపగలరు. **- ఒక సోదరి, సికింద్రాబాద్**



**జవాబు :** అమ్మా మీ సమస్య చాల చిన్నదిగానే కనిపిస్తుంది. అయితే నాలుగేళ్ళుగా బాధిస్తోందంటే తీవ్రమైనదిగా భావించక తప్పదు. భయం, ఆందోళనకు అనేక కారణాలు ఉంటాయి. అప్పుడప్పుడు లేదా ఎప్పుడో ఒకప్పుడు భయ పడటం, ఆందోళన చెందడం సహజం. అయితే నిత్యం సమస్యగా మారితే మాత్రం రుగ్మతగా భావించక తప్పదు. ఇది తీవ్ర రూపం దాలిస్తే పానిక్ అటాక్స్ తలెత్తే అవకాశం కూడ ఉంటుంది. అంటే కళ్ళు తిరిగి పడిపోవడం, స్పృహకోల్పోతున్నట్టు అనిపించడం లాంటివి దీనికి అనేక కారణాలు మూలాలుగా ఉండవచ్చు. బాల్యంలో బాధాకరమైన సంఘటనలు ఎదురు కావడం వారసత్వ లక్షణాలు ఉండవచ్చు. తీవ్రమైన మానసిక ఒత్తిడి, డిప్రెషన్ ఇతర రుగ్మతలు కారణం కావచ్చు హార్మోన్ల లోపం, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వ్యసనాలు తదితర అంశాల వల్ల తరచు లేదా రోజు భయం, ఆందోళన తలెత్తే అవకాశం ఉంది కొన్ని సందర్భాలలో వ్యక్తిత్వం, దృక్పథం కూడ ఆందోళనను పెంచి పోషించవచ్చు. అయితే మీ సమస్యకు దృక్పథం, ఒత్తిడి, ఆలోచనా విధానం కారణం అనిపిస్తోంది అయితే అన్ని కోణాల నుంచి పరిశీలిస్తే కాని అసలు కారణం బోధ పడదు. కారణం ఏదైనప్పటికి దీర్ఘకాళిక మానసిక రుగ్మతలకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించుకోవడం మంచిది. చికిత్స చేయించుకుంటూ డాక్టరు సలహా మేరకు కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిది. మీరు ఇప్పటికే తామెత్తులు కట్టించుకుని అనవసర జాప్యం చేశారు. ధ్యానం మంచిదే కానీ మందులకు ప్రత్యామ్నాయం కాదు. కాబట్టి వెంటనే సైకియాట్రిస్టును కలిసిచికిత్స తీసుకోండి. అలాగే డాక్టర్ సలహామేరకు జీవన శైలి మార్చుకోండి. ◻

# తింటే చాలు.. సెంటు వాసనే!






దానిమ్మ, ద్రాక్ష, యాపిల్, బొప్పాయి.. ఇలా పండ్లలో బోలెడన్ని రకాలున్నాయి. వాటన్నిటికీ భిన్నమైంది పర్‌ఫ్యూమ్ ఫ్రూట్. సెంటులా పరిమళిస్తుంది కనుక ఆ పేరుతో పిలుస్తున్నారు. వాసన సరే రుచి ఎలా ఉంటుందంటారా? అరటిపండు, ఫైనాపిల్, లిచి, నారింజ, మామిడిపండు..అన్నీ కలబోసినట్లుండి వహ్వా అనిపిస్తుంది. రుచీ, సువాసనా మాత్రమే కాదండోయ్.. ఈ పండు తిన్నాక శరీరం కూడా పరిమళభరితం అవుతుంది. ఆఖరికి చెమట, మూత్రం కూడా పర్‌ఫ్యూమ్ వాసనే వస్తాయి. అద్భుతమే కదూ! ఇంత ఘనమైంది కనుకనే.. ఒకప్పుడు వీటిని రాజ కుటుంబీకులు మాత్రమే తినాలనే ఆంక్ష ఉండేది. సామాన్య ప్రజలు ఈ పండ్లను తినడం కాదు కదా..పెంచడం కూడా నిషేధమే, మలేషియాలో ప్రసిద్ధమైన ఈ పండ్లను మనమూ తెచ్చుకుందామా! కొన్ని గింజలు పెరట్లో నాటామంటే ఇక సెంట్లూ, డియోడరెంట్లతో పనే లేదు. ఒక్క పండు తింటే చాలు మూడు రోజుల దాకా ఒళ్లంతా పర్‌ఫ్యూమ్ రాసుకున్నట్లు ఘమాయిస్తుంది. ◻

# పాదుకా విజయం

**ఆధ్యాత్మికం**



సాయిబాబా **సగుణ భక్తిని ప్రోత్సహించే వాడా?** లేదా నిర్గుణ భక్తిని ప్రోత్సహించే వాడా? అనే సందేహం కలుగవచ్చు. ఎవరి భావం ప్రకారం వారిని నడుచుకోనిచ్చే వారని సమాధానం సాయి సాహిత్యం చెబుతుంది. అయితేకాస్త మొగ్గు సగుణ భక్తి వైపు ఉన్నట్లు కనిపిస్తుంది. శ్రీ వసంతరావు పణ్‌శీకర్ సాయి భక్తుడు. ఆయన సాయి శరణానందుకు సాయిబాబా ఆజ్ఞాను సారం 13 వేర్వేరు స్థానాలలో సాయి బాబా పాదుకలను స్థాపించాలని, సాయిబాబా ప్రచారం చేయాలని నా సంకల్పం. ఈ పనికి మీ ఆశీర్వాదం కావాలి అని లేఖ వ్రాశాడు. సాయి శరణానంద ఆయనకు ఉత్సాహం కలిగిస్తూ జాబు వ్రాశాడు. పూనా, ఫణస్ వాడిలలో ఉన్న విఠల్ మందిరాలలో సాయి పాదుకలను స్థాపించి, ఇక అహమ్మదాబాదులోని సాయి శరణానందుకుల సమర్పించాలని ఆయన కోరిక. అయితే వాటిని స్వీకరించేందుకు ఇచ్ఛలేదు శరణానందకు, ఎందుకంటే తాను సన్యాస ఆశ్రమం స్వీకరించాడుకనుక. అందుకు పణ్‌శీకర్ అంగీకరించలేదు. ఆమరణ నిరాహార దీక్ష సాగించాడు పణ్‌శీకర్. ఆయనకు బాబా యందు గల ప్రేమను సాయి శరణానందుల మనస్సును మర్చింది ఎందుకంటే సన్యాస వ్రతం అంటే ప్రాణుల పట్ల కాయా, వాచా, మనసా ఆహింసను పాటించటమే. ప్రతి వారికి వారి నుండి ఆభయం లభించాలి. బ్రాహ్మణుల నూకలితో చంపటం నిష్కాను ప్రేమను లెక్క చేయక పోవటం సన్యాసి ధర్మం కాదు అనే ప్రేరణను సాయియే కలిగించాడు. పణీశ్కర్ నుండి పాదుకలను స్వీకరించటానికి సిద్ధంగా ఉన్నారన్న వార్త సంతోషం కలిగించినా నిరాహార దీక్షను వీడలేదు. పాదులను స్వీకరించిన తరువాతనే నిరాహారదీక్ష విరమిస్తానని పణ్‌శీకర్ చెప్పాడు. ఒక వాహనంలో సాయి చిత్రాన్ని, పాదుకలను తెచ్చారు. ఆ పాదుకలను సాయి శరణానందుల వారు స్వీకరించారు. ఆనాడు జూన్13, 1954. ఇప్పుడే పణ్‌శీకర్ నిరాహార దీక్షను విరమించాడు. పాదుకా పూజ అపరోక్ష జ్ఞాన ప్రాప్తికి హేతువు. శిరస్సు భాగంలో ఉన్న సహస్ర దళంలో గురు పాదుకలు ఉన్నాయన్నన భావన చేస్తుంటే అపరోక్ష జ్ఞానం కలుగుతుంది. సాయి పాదుకలను స్మరించెదము గాక. పదములె చాలును సాయి, నీ పద ధూళులె పది వేలు.

**- యం.పి.సాయినాథ్**

## 'డిసెంబరు 27న 'పతంగ్' రిలీజ్

**ఇప్పటి వరకు** ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి ఉంటారు. కాని అందరిలో ఎంతో మమేకమైన పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జి సరిగమస రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన



నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పి చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాటలకు చిత్ర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. డిసెంబర్ 27న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా ఉంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా ఉండడంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో ఉంటుంది అన్నారు ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. తప్పకుండా మా పతంగ్ చిత్రం అన్ని వర్గాల వారిని అరిస్తుందనే నమ్మకం ఉంది. కొత్త కంటెంట్‌ను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా ప్రయత్నాన్ని తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది. డిసెంబర్ 27న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం అని తెలిపారు.

## 'ఉగ్రావతారం' ట్రైలర్ లాంచ్

ఎస్‌జిఎస్ క్రియేషన్స్ బ్యానర్‌మీదప్రియాంక ఉపేంద్రసమర్పణలో ఎస్.జి.సతీష్ నిర్మాతగా గురుమూర్తి దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం ఉగ్రావతారం. ఈ చిత్రంలో ప్రియాంక ఉపేంద్ర లీడ్ రోల్‌లో నటించారు. సుమన్, నటరాజ్ పేరి, అజయ్, పవిత్రా లోకేష్, సాయి ధీనా, సుధి కాక్రోచ్, లక్ష్య శెట్టి వంటి వారు ముఖ్య పాత్రలు పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సాంగ్, ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో విశ్వక్ సేన్ తండ్రి కరాటే రాజు, నటుడు సత్య ప్రకాష్, నిర్మాత రాజ్ కందుకూరి సందడి చేశారు. కరాటే రాజు, సత్య ప్రకాష్ చేతుల మీదుగా పాటను విడుదల చేయించారు. అనంతరం రాజ్ కందుకూరి ట్రైలర్‌ను లాంచ్



చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్ కందుకూరి మాట్లాడుతూ, ఉగ్రావతారం వంటి కంటెంట్ దసరాకి రావాల్సిన సినిమా. ఫీమేల్ ఓరియెంటెడ్‌గా తీసిన ఈ చిత్రం దసరాకి వస్తే ఇంకా బాగుండేది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న వాటిని చూపిస్తూ తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలాఉంది. గురుమూర్తి ఇది వరకు తీసిన చిత్రాలు కూడా బాగుంటాయి. నవంబర్ 1 రాబోతోన్న ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అవ్వాలి. ప్రియంక ఉపేంద్రకు మంచి సక్సెస్ రావాలి. ఇలాంటి చిత్రాలను మీడియా ముందుండి నడిపించాలి అన్నారు. ప్రియాంక ఉపేంద్ర మాట్లాడుతూ, నాకు హైదరాబాద్‌తో ఎంతో అనుబంధం ఉంది. ఉపేంద్రని ఫస్ట్ టైం ఇక్కడే కలిశాను. హైదరాబాద్ నాకు చాలా లక్కీ సిటీ. నా కెరీర్‌లో ఇదే ఫస్ట్ యాక్షన్ ఫిల్మ్. గురుమూర్తి వల్లే ఈ మూవీని చేశాను. నేను ఈ పాత్రకు సెట్ అవుతాను అని ఆయనే నమ్మారు. కెమెరామెన్ నందకుమార్ అందరినీ బాగా చూపించారు. నటరాజ్ అద్భుతంగా నటించాడు. రాజు తెలుగులో మంచి పాటలు, మాటలు ఇచ్చారు. కృష్ణ బస్రూర్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. నవంబర్ 1న మా చిత్రం రాబోతోంది. నా మొదటి పాన్ ఇండియన్ మూవీని అందరూ చూడండి అని అన్నారు. గురుమూర్తి మాట్లాడుతూ సమాజంలో జరిగే అన్యాయల్ని, అఘాయిత్యాల్ని మీడియా ప్రశ్నించి ఎదురించగలదు. మా ఈ చిత్రాన్ని అటువంటి సమస్యలమీదే తీశాను. మంచి సందేశాత్మక చిత్రంగా ఉంటుంది. ప్రియాంక కొత్త పాత్రలో కనిపించబోతున్నారు అన్నారు. నటుడు సత్య ప్రకాష్ మాట్లాడుతూ, కోల్‌కత్తాకాళి గురించి అందరికీ తెలిసిందే. మన ప్రియాంక కోల్‌కత్తా బిడ్డ. కర్తవ్యంలో విజయశాంతిని చూసి ఎలాఅనుకున్నారో, ఈమూవీ తర్వాత ప్రియాంకని అలా అనుకుంటారు. మనమంతా కలిసి ఆమెను సపోర్ట్ చేద్దాం అన్నారు. నటరాజ్ మాట్లాడుతూ, సతీష్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రియాంక ఉపేంద్ర సమర్పకురాలు. గురుమూర్తి ఈ మూవీని అద్భుతంగా రాసుకుని తెరకెక్కించారు. నందకుమార్ మంచి విజువల్స్ ఇచ్చారు. కృష్ణబస్రూర్ సంగీతంఅదిరిపోతుంది. ఇది కంటెంట్ బేస్డ్‌మూవీ. మహిళలకు జరిగే అన్యాయాలు, అఘాయిత్యాలను అమ్మ వారు వచ్చి కాపాడితే ఎలా ఉంటుం దనేది ఈ చిత్రంలో ఉంటుంది.


## 'శివగాడు యమాస్పీడు'లో సుమన్



**శివగాడు యమాస్పిడు** చిత్రానికి హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా శివ జొన్నలగడ్డ, చిత్రం మూల కథ, మెడికల్ మాఫియాపై ఉంటుంది. పూర్తి వివరాలు త్వరలో తెలియచేస్తాము అని శివ తెలిపారు. తారాగణం: ముఖ్య పాత్రలో సుమన్, మరి కొంత మంది సీనియర్ నటులు ఉంటారు. ఇతర పాత్రల్లో రాజేందర్, ఆనందభైరవి, రవిశంకర్, పొట్టి ప్రసాద్ కుమార్, నాగు, శ్రీ కుమారి, కనకదుర్గ (కొల్హాపూర్ వస్తావ్యులు అయినా) తమం రాంచందర్ గౌడ్ బండల వెంకటస్వామి, రాంపోగు రామకృష్ణని, కన్నా నాయక్, మాయని శ్రీశైలం, బజనేముల వెంకటేశ్వర్లు, మాయని వెంకటేష్. కెమెరా: ఎ.ఎస్.రత్నం. కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శక నిర్మాత శివ జొన్నలగడ్డ, చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, హీరోయిన్స్ గురించి నెక్స్ట్ షెడ్యూల్‌లో తెలియచేస్తాం అన్నారు.

## అక్టోబరు 18న 'రివైండ్' విడుదల

**సాయి రోనక్, అమృత చౌదరి** హీరో హీరోయిన్లుగా క్రాస్ వైర్ క్రియేషన్స్‌పై కళ్యాణ్ చక్రవర్తి నిర్మాతగా దర్శకుడిగా వస్తున్న సినిమా రివైండ్. ఆశీర్వాద్ సంగీతం అందించగా, శివ రామ్ చరణ్ సినిమాటోగ్రాఫర్‌గా తుషార పాలా ఎడిటర్‌గా పనిచేశారు. జబర్దస్త్ నాగి, కెఎ పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ ఇతర ముఖ్యపాత్రలు పోషించారు. ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 18న ఈ సినిమాని సౌత్ ఇండియా మొత్తంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, సినిమా మొదలుపెట్టినప్పటి నుంచి సపోర్ట్ చేస్తున్న మీడియాకి కృతజ్ఞతలు. మేము రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌కి చాలా అద్భుతమైన స్పందన వచ్చింది. ఇటీవలే విడుదల చేసిన ట్రైలర్‌కి కూడా చాలా మంది రెస్పాన్స్ వస్తోంది. అలాగే ఈ సినిమాలోని పాటలు సాఫ్ట్‌వేర్ వద్దురా, లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ముఖ్యంగా లవ్ యు నాన్న సాంగ్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. అన్ని పాటలు మిలియన్ వ్యూస్‌తో సినిమాపైన అంచనాలు పెంచాయి. కొత్త కాన్సెప్ట్‌తో టైం ట్రావెల్ మీద ఈ సినిమాని మీ ముందుకు తీసుకొస్తున్నాం. సినిమా మీద నమ్మకంతో మీడియా షోలు వేయడం జరిగింది. చూసిన డిస్ట్రిబ్యూటర్స్ సినిమా నచ్చి విడుదల చేయడానికి ముందుకు వచ్చారు. సపోర్ట్ చేస్తున్న డిస్ట్రిబ్యూటర్స్‌కి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని, కొత్త కంటెంట్‌ని ఎప్పుడు ప్రోత్సహిస్తారు. మా సినిమాని కూడా అదే విధంగా ప్రోత్సహించి ఆదరిస్తారని, సినిమాకి పెద్ద విజయం చేకూరుస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నటీనటులు: సాయి రోనక్, అమృత చౌదరి, సురేష్, జబర్దస్త్ నాగి, కెఎ పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ తదితరులు. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రాస్ వైర్ క్రియేషన్స్, మ్యూజిక్: ఆశీర్వాద్, లిరిసిస్ట్: రవివర్మ ఆకుల, సినిమాటోగ్రఫి: శివ రామ్ చరణ్, ఎడిటర్: తుషార పాలా, స్క్రీన్ ప్లే, నిర్మాత, దర్శకత్వం: కళ్యాణ్ చక్రవర్తి, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం. పి.ఆర్.ఒ: మధు విఆర్.



శ్రియ నయా లుక్



## షణ్ముఖ్ జస్వంత్ కొత్త చిత్రం

**బుల్లితెరతో పాటు** సోషల్ మీడియా, యూట్యూబ్‌లో స్టార్‌గా పాపులరైన నటుడు షణ్ముఖ్ జస్వంత్ హీరోగా పరిచయం చేస్తూ ఓ చిత్రం దసరా పర్వదినాన ప్రారంభమైంది. లక్కీ మీడియా, ఎబి సినిమాస్ పతాకంపై బెక్కెం వేణుగోపాల్ అనిల్ కుమార్ రవడ, భార్గవ్ మన్నె ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్సా భీమశంకర్ దర్శకుడు. హీరో షణ్ముఖ్ జస్వంత్‌పై ముహుర్తపు సన్ని వేశానికి



ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్‌నివ్వగా, బాలీవుడ్‌నిర్మాత ఘు నిహలాని కెమురా స్విచ్చాన్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి నటుడుశివాజీ దర్శకత్వం వహించారు. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఎమోషనల్ లవ్‌స్టోరీగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో హీరోపాత్ర అందర్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. ఈపాత్రకు నటుడు షణ్ముఖ్ జస్వంత్ యాప్ట్‌అయ్యాడు. నవంబరు నుంచి రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభిస్తాం. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటుల, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలోనే తెలియ చేస్తామన్నారు.

## 'ఎల్2 ఎంపురాన్' ఫస్ట్ లుక్ పోస్టర్

లూసిఫర్ 2019లో విడుదలైన బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి విదితమే. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా ఎల్2 ఎంపురాన్ రాబోతోంది. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా రాబోతోన్న ఈ చిత్రంలో సౌత్ స్టార్‌లు నటిస్తున్నారు. తొలి భాగం హిట్ కావడంతో సినిమాపై ఎలాంటి అంచాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. మోహన్ లాల్, వెర్సటైల్ యాక్టర్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావడంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశంటాయి. మోహన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా ఎల్2 ఎంపురాన్‌లో ఖురేషి అబ్రమ్‌గా సూపర్ స్టాక్ లుక్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమార్ బర్త్ డే సందర్భంగా ఆయనపాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఖురేషి అబ్రమ్‌కు రైట్ హ్యాండ్‌లా జయేద్ మసూద్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమార్ కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన జయేద్ మసూద్ కారెక్టర్ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంపరర్ జనరల్ అంటూ జయేద్ మసూద్ పాత్రను పరిచయం చేశారు. ఈ చిత్రంలో టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా, అయ్యప్పన్ తదితరులు మరోసారి వారి పాత్రలతో మెప్పించబోతున్నారు. లడఖ్, చెన్నై, కొట్టాయం, యుఎస్, యుకెతో సహా పలు చోట్ల సినిమా చిత్రీకరణ జరిగింది. టీమ్ ప్రస్తుతం తిరువనంతపురంలో షూటింగ్ జరుపుకుంటోంది. త్వరలోనే గుజరాత్, యుఎఇకి కూడా టీమ్ వెళ్లనుంది. 2025లో మలయాళం, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. నటీనటులు: మోహన్ లాల్, టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా అయ్యప్పన్. సమర్పణ: లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్, ఆశీర్వాద్ సినిమాస్ ఆంటోని పెరుంబవూర్, దర్శకత్వం: పృథ్వీరాజ్ సుకుమారన్, నిర్మాతలు: సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్, బ్యానర్స్: లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, రచన: మురళీ గోపి, హెడ్ ఆఫ్ లైకా ప్రొడక్షన్స్: జి.కె.ఎం.తమిళ్ కుమరన్, సినిమాటోగ్రఫీ: సుజీత్ వాసుదేవ్, మ్యూజిక్: దీపక్ దేవ్, ప్రాజెక్ట్ డిజైన్: పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్, ప్రొడక్షన్ కంట్రోలర్: సిదు పనకల్, ఆర్ట్: మోహన్ దాస్, ఎడిటర్: అఖిలేష్ మోహన్, సౌండ్ డిజైన్ ఎం.ఆర్.రాజశేఖరన్, యాక్షన్: స్టంట్ సిల్వ, కాస్ట్యూమ్స్: సుజిత్ సుధాకర్, మేకప్: శ్రీజిత్ గురువాయూర్, స్టిల్స్: సినత్ సేవియర్.



## 'త్రిముఖ' మోషన్ పోస్టర్ ఆవిష్కరణ

అకిరా డ్రీమ్ క్రియేషన్స్ పతాకంపై యోగేష్, ఆకృతి అగర్వాల్ హీరో హీరోయిన్లుగా రాజేష్ నాయుడు దర్శకత్వంలో నాజర్, సన్ని లియోన్, ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం త్రిముఖ. కాగా ఈ చిత్ర మోషన్ పోస్టర్‌ను హీరో సాయి ధరమ్ తేజ్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హీరో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ, ఈ డైరెక్టర్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఈ మోషన్ పోస్టర్ ఈ రోజు నా చేతుల మీదుగా విడుదల చేయడం సంతోషంగా ఉంది. హీరో యోగేష్ మంచి పట్టుదల ఉన్న వ్యక్తి ఆయన హీరోగాచేస్తున్న ఈచిత్రం డెఫినెట్‌గా కొత్త వరవడి సృష్టి స్తుంది అని అన్నారు. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు రాజేష్‌నాయుడు మాట్లాడుతూ, మా సినిమా పోస్టర్ను మెగా బ్లడ్ అయినా సాయి ధరమ్ తేజ్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇదిమేము ఊహించిన విషయం పెద్ద మనసుతో పుట్టిన రోజు సందర్భంగా సాయి ధరమ్ తేజ్ మా పోస్ట్ ఆవిష్కరణ వచ్చి మమ్మల్ని ఆశీర్వదించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను అని అన్నారు. హీరో యోగేష్ మాట్లాడుతూ ఈ సినిమాలో నేను భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. కథ చాలా మంది నటన స్కోప్ తో అద్భుత మైన ఉత్కంఠ భరిత మైన సబ్జెక్ట్. నా మొదటి ప్రాజెక్ట్‌గా త్రిముఖలో నటించడం సంతోషంగా ఉంది. సినిమా భారీ బ్లాక్ బస్టర్ అవుతుందని చాలా నమ్మకంగా ఉన్నాను అన్నారు.



## 'ఘటికాచలం' టీజర్ లాంచ్ ఈవెంట్

**నిఖిల్ దేవాదుల** హీరోగా నటిస్తున్న సినిమా ఘటికాచలం. ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. ఘటికాచలం చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. త్వరలోనే ఘటికాచలం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఘటికాచలం సినిమాను వరల్డ్ వైడ్ రిలీజ్ చేస్తున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కెఎన్, స్టార్ డైరెక్టర్ మారుతి. ఘటికాచలం సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మా ఘటికాచలం సినిమాను సపోర్ట్ చేస్తున్న మీడియా వారికి థాంక్స్. రాజా సాబ్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ రిలీజ్ చేస్తుండడం హ్యాపీగా ఉంది. కంటెంట్ ఉన్న చిత్రమిది. ఇలాంటి కంటెంట్ ఉన్న సినిమాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. మా మూవీని మీరంతా సపోర్ట్ చేయాలని చేసుకుంటున్నా అన్నారు. నటుడు రంగదామ్ మాట్లాడుతూ, ఈ సినిమాలో చిన్న రోల్‌కు పిలిచారని అనుకున్నా. కానీ అది అద్భుతమైన క్యారెక్టర్. మారుతి, ఎస్కేఎన్ రిలీజ్ చేస్తుండడంతో మా సినిమా పెద్ద మూవీ అయ్యింది అన్నారు. డైరెక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ఒయాసిస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఈ సినిమా చేయడం హ్యాపీగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. మూవీ చిన్నదా పెద్దదా అని కాదు కంటెంట్ బాగుంటుంది. హారర్ మూవీ అయినా పిల్లలు పెద్దలు ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ ఆర్వికా గుప్తా మాట్లాడుతూ, మా టీమ్‌కు సపోర్ట్ చేస్తున్న మీ అందరికీ థాంక్స్ అన్నారు. ఈటివి ప్రభాకర్ మాట్లాడుతూ ఘటికాచలం సినిమాలో ఫాదర్ క్యారెక్టర్ చేశాను. నేను ఎదురుచూస్తున్న ఒక మంచి క్యారెక్టర్ నాకు ఈ సినిమాలో దొరికింది. ఫాదర్ సన్ మధ్య ఎమోషన్ చాలా బాగా వర్కవుట్ అయ్యింది. ఇది జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కించారు. ఫుల్ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ. ఎస్కేఎన్, మారుతి మూవీ తీసుకున్నారంటేనే ఈ మూవీలో ఎంతమంచి కంటెంట్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. నిఖిల్ ఈ సినిమాతో పెద్ద స్థాయికి వెళ్తారు అన్నారు. డైరెక్టర్ అమర్ కామెపల్లి మాట్లాడుతూ, ఈ సినిమా కాన్సెప్ట్‌ను యుఎస్‌లో ఉండే నా ఫ్రెండ్ రాజు చెప్పాడు. వాళ్లకు తెలిసిన వారి ఇంట్లో జరిగే కొన్ని ఘటనలు చెప్పాడు. నాకు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. 19 యేళ్ల మెడికల్ స్టూడెంట్ లైఫ్‌లో జరిగిన కథ ఇది. రాజు మనమే ఈ మూవీ చేద్దామని చెప్పారు అన్నారు. రైటర్‌డార్లింగ్ స్వామి మాట్లాడుతూ డైరెక్టర్ అమర్ నాకు 20యేళ్లుగా మిత్రుడు. ఘటికాచలం సినిమా ట్రైలర్ మారుతి చూసి అమర్‌కి సినిమా డైరెక్షన్ ఛాన్స్ ఇస్తాఅన్నారు. ఈ మూవీచూశాక సినిమా రిలీజ్ చేసేందుకు ఎస్కేఎన్, మారుతిరిలీజ్ చేస్తామని ముందుకు వచ్చారు. ఈ సినిమా హిట్ అయ్యి అమర్, నిఖిల్‌కు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, ఘటికాచలం సినిమా చూస్తున్నప్పుడు ఏంజరుగుతుందో ఎక్స్‌పెక్ట్ చేయలేరు. మీఊహకతీతంగా సినిమా ఉంటుంది. నేను ఇప్పుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నప్పుడు కూడా నాకు ఘటికాచలం సినిమా సీన్స్ గుర్తుకొస్తున్నాయిఅన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, మారుతి రాజా సాబ్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండి రాలేకపోయారు. చిత్రపరిశ్రమలో చిన్న సినిమాలే కీలకం. థియేటర్స్ ఫీడింగ్ అయ్యేదే చిన్న చిత్రాలతో చిన్న చిత్రాలు ప్రమోషన్ లేక, ప్రాపర్ రిలీజ్ లేక ప్రేక్షకులకు రీచ్ కావడం లేదు.



# కేంద్రం అన్ని విధాలా సహకరిస్తున్నా విమర్శలు సరికాదు

## గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్రం నిధులతోనే..

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన బిజెపి ఎంపి ఈటల రాజేందర్

## రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం విషయంలో పరిష్కారం చూపాలని కోరాం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఓఆర్ఆర్‌కి 40 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్తున్నారు, కానీ గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కేవలం 28 కిలోమీటర్ల మేర మాత్రం రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఇక్కడ రైతాంగం ఇప్పటికే ప్రాజెక్టు కోసం, కాలువల కోసం, ప్రభుత్వం అవసరాల కోసం భూములు కోల్పోయామన్నారు. చివరకు అక్కడ వేస్తున్న కరెంటు లైన్ కోసం భూములు ఇచ్చి ఉన్న భూమితో బతుకుతున్నారని అన్నారు. తమల్ని బికారులు చేయవద్దని అంటున్నారు. కోటి రూపాయలు ఉన్న భూమికి రూ.10లక్షల నష్టపరిహారం మాత్రమే ఇచ్చారన్నారు. మళ్లీ రీజినల్ రింగ్‌రోడ్డు పేరుతో తమ ఇబ్బంది పెట్టవద్దని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కారికి వినతి పత్రం అందించి పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. అవేవిధంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్‌ను కలిసి వినతి పత్రం అందించామన్నారు. గతంలో కేంద్రం 2.40లక్షల ఇళ్లు ఇస్తే కేసిఆర్ ప్రభుత్వం వాటిని కట్టలేకపోయిందన్నారు. కట్టిన వాటిని పంచలేకపోయిందన్నారు. ఈ దఫా ఎక్కువ సంఖ్యలో ఇండ్లు కేటాయించాలని కోరామన్నారు.

మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో హైడ్రా పేరుతో వేలాది మందికి నోటీసులు ఇచ్చారన్నారు. హైదరాబాద్‌లో వేలాది చెరువులు మయ్యాయన్నారు. ఉన్న చెరువులు కూడా పర్యవరణ సంరక్షణకు విరుద్దంగా మురికి కూపాలుగా మారాయన్నారు. మురికి నీళ్లు డైవర్ట్ చేసి మంచినీటి చెరువులుగా మార్చేందుకు సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరామన్నారు. స్ట్రాటజిక్ నాళా డెవలప్‌మెంట్ కింద నిధులు ఇవ్వాలని కోరామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరించడానికి సిద్దంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ఢిల్లీలో ఒకటి మాట్లాడుతున్నారన్నారు. గల్లీలో మరొకటి మరోటి మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన నిధులన్ని ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. సెంట్రల్ స్పాన్సర్ స్కీమ్స్‌కి రాష్ట్ర కట్టాల్సిన వాటా సకాలంలో జమ చేయకపోవడం వల్ల కేంద్రం ప్రభుత్వం నిధులు ఆగిపోతున్నాయన్నారు. ఎఫ్ఆర్‌బిఎం రుణాలు జిఎస్‌డిపిలో 25శాతం దాటవద్దన్న నిబంధనలు ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారమే 50శాతం దాటిందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు ఇవ్వడం లేదన్నారు. డైట్ చార్జీలు ఇవ్వడం లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి డాంబికాలు మాట్లాడటం, బుల్డోజ్ చేసేలా మాట్లాడటం పక్కన పెట్టి భూమ్మీదికి వచ్చి పేదల పిల్లలు చదువుకునే వాటిలో బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కొత్త స్కూళ్లు కాదు ఉన్న స్కూళ్లను మూసివేయవద్దన్నారు. తిండికే డబ్బులు ఇవ్వలేకోపతున్నారు, బిల్డింగ్‌లు ఏం కడతారిన ప్రశ్నించారు. మాటల్లో కాదు చేతల్ల చూపించాలన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతున్నా ఎక్కడా కూడా కొత్తగా నిధులు మంజూరు చేసిన దాఖలు లేవు అన్నారు. ప్రతి సంవత్సరం రూ.15 నుంచి రూ.20వేల కోట్ల రూపాయలు మౌలిక వసతుల కోసం ఖర్చు చేస్తారు. కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్ తదితరులు

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలి

## అశోక్‌నగర్ చౌరస్తాలో నిరసనకు దిగిన గ్రూప్స్ అభ్యర్థులు

## అడ్డుకున్న పోలీసులు, అరెస్టులు, వివిధ పోలీస్ స్టేషన్లకు తరలింపు

**హైదరాబాద్ (ముషీరాబాద్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** గ్రూప్-1 మెయిన్ పరీక్షను వాయిదా వేయాలని, ప్రిలిమ్స్ పరీక్షల్లో జరిగిన తప్పులు జీవో నెంబర్ 29 సవరించిన తరువాతనే మెయిన్ పరీక్షలు నిర్వహించాలని గ్రూప్స్ అభ్యర్థులు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి ముషీరాబాద్ నియోజకవర్గంలోని అశోక్‌నగర్ చౌరస్తాలో ఈనెల 21 నుండి జరిగే గ్రూప్ 1 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు నిరసన చేపట్టారు. విద్యార్థులంతా పెద్ద ఎత్తున రోడ్డుపైకి రావటంతో ట్రాఫిక్ నిలిచిపోయి కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పరిస్థితి ఆందోళన కరంగా మారటంతో రంగంలోకి దిగిన చిక్కడపల్లి పోలీసులు ఇన్‌స్పెక్టర్ సీతయ్య నేతృత్వంలో నిరసన చేస్తున్న అభ్యర్థులను అరెస్ట్‌చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభ్యర్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

# స్నేహితుడిని ఇరికించేందుకు విమానాలకు బెదరింపు

## పోలీసుల అదుపులో మైనర్!

**ముంబయి, అక్టోబరు 16:** దేశవ్యాప్తంగా విమానాలకు బాంబు బెదిరింపుల ఘటనలు ఆగడంలేదు. గడిచిన మూడు రోజుల్లో మొత్తంగా 19 విమానాలు భద్రతా ముప్పును ఎదుర్కొన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. వీటిలో గడిచిన 24 గంటల్లోనే 9 విమానాలకు ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే ఇవన్నీ కూడా నకిలీవేనని వెల్లడైనప్పటికీ ఈ



ఘటనలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ముంబయి నుంచి బయలుదేరిన విమానాల ఘటనకు సంబంధించిన నమోదు చేసిన కేసులో ఓ మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. ముంబయి నుంచి బయలుదేరిన విమానాలకు భద్రతా ముప్పు ఉందంటూ పోస్టు పెట్టిన ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాటి మూలాలు చత్తీస్‌గఢ్ నుంచి ఉన్నట్లు గుర్తించారు. ఓ వ్యాపారవేత్త కుమారుడు (17) సోషల్ మీడియాలో ఈ పోస్టులు పెట్టినట్లు కనుగొన్నారు. ఈ కేసులో సదరు వ్యాపారవేత్తఉ సమన్లు పంపించిన పోలీసులు మైనర్‌ను అదుపులోకి తీసుకుని ముంబయి తరలించారు. అయితే నగదు విషయంలో గొడవ పడిన ఓ స్నేహితుడిని ఇరికించేందుకు ఈ బాలుడు ఇదంతా చేసినట్లు తెలుస్తోంది. స్నేహితుడి పేరుతో ఎక్స్‌లో ఓ ఖాతా సృష్టించి పలు విమానాలకు బెదిరింపుపోస్టులు పెట్టాడని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఇలా వరుసగా చోటుచేసుకుంటున్న విమానాల బెదిరింపు ఘటనలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని పౌర విమానాయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. సంబంధిత దర్యాప్తు సంస్థలు ఆయా కేసులపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయని అన్నారు. మూడు విమానాలకు ఈ విధమైన బెదిరింపులకు పాల్పడిన ఓ మైనర్‌ను ముంబయి పోలీసులు అరెస్టు చేశారన్నారు. విమానయాన సంస్థలు, ప్రయాణికుల రక్షణే లక్ష్యంగా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

## గైర్హాజర్ అయిన ఉద్యోగులపై వేటు

## సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఇకపై ప్రతీ రోజూ 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని సింగరేణి సిఎండి బలరాం లక్ష్యాన్ని నిర్ధారించారు. అంతేకాకుండా ఉత్పత్తి, ఉద్పాదకత పెంపులో ప్రతీ ఉద్యోగి కీలకమేనని, విధుల నిర్వహణలో గైర్హాజర్‌కు పాల్పడిన వారిపై వేటు తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగ పలు ఏరియాలు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉండడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అటువంటి ఏరియా జీఎంల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్నికి భారీ వర్షాల వల్ల అవాంతరం ఏర్పడిందని, దీన్ని అధిగమించేందుకు ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. రానున్న 165 రోజులు ఉత్పత్తి లక్ష్య సాధనకు కీలకమన్నారు. కాగా పని సంస్కృతిని పెంపొందింపచేసేలా నూతన ఉద్యోగులందరినీ విధిగా 5 ఏళ్ల పాటు భూగర్భ గనుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరక్టర్లు సత్యనారాయణ, వెంకటేశ్వ రెడ్డి, జిఎం సుభానీ, రవి ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

# ఈ పంట కాలంలోనే మాఫీ పూర్తి చేస్తాం

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంటల కాలంలో రుణ మాఫీని పూర్తి చేసి తీరుతామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. మొదటి పంటల కాలలోనే 31 వేల కోట్ల రూపాయలు మేర పంట రుణాల మాఫీ చేస్తామన్నారు. బుధవారం ఆయన ఎస్ఎల్‌బిసి బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రైతులకు ఏ బ్యాంకు ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల రూపాయల వరకూ రుణ మాఫీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తుచ తప్పనిసరిగా అమలు చేస్తుందని తేల్చిచెప్పారు. ఈ నిర్ణయంలో భాగంగా రాష్ట్రంలోని 22 లక్షల మంది తెల్ల కార్డులు కలిగిన రైతులకు ఇది వరకే 18 వేల కోట్ల రూపాయల చొప్పున రుణ మాఫీ చేస్తూ వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందన్నారు ఈ నెలాఖరు నాటికి తెల్ల రేషన్ కార్డులు లేని రాష్ట్రంలోని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణ మాఫీకి సంబంధించిన సొమ్మును జమ చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా 2 లక్షల రూపాయలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా వాటిని మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటించినట్లు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల మేర వ్యవసాయ పంట రుణాలను మాఫీ చేసి తీరుతామని మంత్రి నాగేశ్వరావు తెలిపారు.



# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయశాఖ మాత్యులు కొండా సురేఖ బుధవారం కుటుంబ సమేతంగా ములుగు జిల్లాలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారక్కలను దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ - కొండా మురళీధర్‌రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనుమడు శ్రీయాన్స్, మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుచున్నారు. అనంతరం అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనుమడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి సాంప్రదాయం ప్రకారం అమ్మవార్ల చీర, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాళణ కుంభమేళ మహా మేడారం సమ్మక్క సారక్క జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన మేడారం సమ్మక్క సారక్క జాతరను దిగ్విజయంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయశాఖ తరుపున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం అనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలని, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రధాత అయిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆశయ సాధనకు వనదేవతలు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

# రాష్ట్రానికి తగ్గుతున్న పన్నుల వాటా శాతం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కేంద్ర గ్రాంటుల్లో తెలంగాణ వాటాకు ఏటా భారీగా కోత పడుతోంది. రాష్ట్రానికి రావాల్సిన గ్రాంటుల సొమ్ము కోత పడకుండా పూర్తి స్థాయిలో వచ్చేలా రాష్ట్ర సర్కార్ కేంద్రంపై వత్తిడి పెంచాలని నిర్ణయించింది. బడ్జెట్‌లో పేర్కొంటున్న అంచనాలకు, కేంద్రం నుండి వస్తున్న వాస్తవ గ్రాంటల కింద విడుదలవుతున్న సొమ్ముకూ ఎక్కడా పొంత ఉండక పోవడంతో ప్రభుత్వం ఇప్పటికే అసంతృప్తితో ఉంది. కాగా 2014-15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రాష్ట్ర రెవెన్యూ రాబడులు 51 వేల కోట్ల రూపాయలల్లో గ్రాంట్లు, పన్నుల వాటా తదితర వాటి కింద కేంద్రం నుండి 29.98 శాతం మేర 15,306 కోట్ల రూపాయలు సమకూరాయి. అదే 2022-23 వార్షిక సంవత్సరం పూర్తయ్యే సరికి ఆ ఏడాది రాష్ట్ర మొత్తం రెవెన్యూ రాబడులు 1,59,350 కోట్ల రూపాయల్లో 20.61 శాతం మేర 32,847 కోట్ల రూపాయల మేర పన్నుల్లో వాటా, గ్రాంట్లు, ఇతర వాటి కింద కేంద్రం నుండి వచ్చాయి. అదే 2023-24 ఆర్థిక సంవత్సరం వచ్చేసరికి కేంద్రం నుండి 41,259 కోట్ల రూపాయల చొప్పున వస్తాయని అంచనా వేయగా, చివరకు బడ్జెట్ అంచనాల్లో 11 శాతం మేర 4,532 కోట్ల రూపాయలకు భారీగా కోత పడింది.

# రూ.1,000 కోట్ల రుణం సేకరించిన సర్కార్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల రుణాన్ని సేకరించింది. ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను బహిరంగ మార్కెట్‌లో వేలం వేయడం ద్వారా ఈ రుణాన్ని తీసుకుంది. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. తాజాగా తీసుకున్న ఈ రుణం 12 ఏండ్ల కాలానికి సెక్యూరిటీ బాండ్లను జారీ చేయడం ద్వారా సేకరించింది. గత నెలలో మూడు దఫాలుగా 4,500 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ప్రభుత్వం రుణాలు పొందింది. ఈ నెలలో 1వ తేదీన 2,000 కోట్ల రూపాయల చొప్పున అప్పు చేసింది. దీంతో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో 49,619 కోట్ల రూపాయల మేర రుణాన్ని తీసుకొచ్చింది. ఇక ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అంటే గత డిసెంబరు నుండి ఇప్పటి వరకూ 74,495 కోట్ల రూపాయల చొప్పున రుణాలు సేకరించింది.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి.. మేయర్ సహా 15 మంది మృతి

**బీరుట్, అక్టోబర్ 16:** దక్షిణ లెబనాన్‌లోని ఖనా నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. ఈ దాడుల్లో మేయర్‌తో సహా 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. పౌరుల నివాస స్థలాల మధ్య ఉన్న హెజ్‌బొల్లా మిలిటెంట్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడటంతో మేయర్ సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికితీశాం. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి అని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది. దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్‌సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐక్యరాజ్యసమితి సైనికులు గాయపడ్డారు. ప్రమాదకర ప్రాంతాల నుంచి హెజ్‌బొల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐక్యరాజ్యసమితి దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్‌పై భూతల దాడులు మొదలైనప్పటినుంచి ఇప్పటివరకు 250 మందికిపైగా హెజ్‌బొల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. వీరిలో 21 మంది కమాండర్లు ఉన్నట్లు తెలిపింది.

# పోలీసుల వృత్తినైపుణ్యం మెరుగుదలకు డ్యూటీమీట్ తోడ్పాటు

## కార్యక్రమాన్ని ప్రారంభించిన డిజిపి జితేందర్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు డ్యూటీ మీట్ బుధవారం శివార్లలోని హిమాయత్‌సాగర్‌లోని రాష్ట్ర పోలీసు అకాడమీలో ప్రారంభమయింది. డిజిపి జితేందర్ ఈ డ్యూటీ మీట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. పోలీసు డ్యూటీమీట్ పోలీసుల వృత్తినైపుణ్యాన్ని పెంపొందించడంలో తోడ్పాటును అందిస్తుందని ఈ సందర్భంగా డిజిపి జితేందర్ తెలిపారు. డ్యూటీ మీట్ అనేది పోలీసులకు ఉత్సాహం ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 26 పోలీసు విభాగాల తరపున 13 బృందాల్లో 400 మంది ఇందులో పాలుపంచుకుంటున్నట్లు డిజిపి తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందిని పద్ధతి ప్రకారం ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, యాంటి సాబటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్, కంప్యూటర్ అవేర్‌నెస్, ఫోటోగ్రఫీ విభాగా ల్లో పోటీలు ఉంటాయని డిజిపి తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌లో విజేతలకు రెండు నెలలపాటు ఉత్తమ శిక్షణ ఇచ్చి 2025 జనవరిలో జరిగే అఖిల భారత పోలీసు డ్యూటీమీట్‌లో రాష్ట్రం తరపున పాల్గొనే అవకాశం కల్పిస్తామని ఆయన అన్నారు. పోలీసు డ్యూటీ మీట్‌తో పాటు అనేక రకాల పోలీసు క్రీడల్లో రాష్ట్ర పోలీసులు పలుమార్లు జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు, ప్రతిష్టలు తెచ్చారని డిజిపి తెలిపారు. డ్యూటీ మీట్‌ను నిర్వహిస్తున్న సిఐడి విభాగాన్ని, ఈ విభాగం డిజి శిఖా గోయల్‌ను డిజిపి జితేందర్ అభినందించారు. కాగా పోలీసు డ్యూటీ మీట్ నిర్వహణా బాధ్యతలు చూస్తున్న సిఐడి విభాగం తరపున డిజి శిఖా గోయల్ అంత కు ముందు డిజిపి జితేందర్‌కు స్వాగతం పలికి బాటం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు డ్యూటీ మీట్ క్రమం తప్పకుండా నిర్వహించడం వ ల్ల పోలీసుల్లో వున్న ప్రతిభ వెలుగు చూస్తుందని అన్నారు. ఉమ్మడి ఏపి హయాంలో 2013లో కాకినాడలో చివరి సారిగా పోలీసు డ్యూటీ మీట్ జరిగిందని, ఆ తరు వాత తెలంగాణ రాష్ట్రంలో ఇదే తొలిసారని డ్యూటీ మీట్ అని ఆమె తెలిపారు. పోలీసు డ్యూటీ మీట్ 1953లో తొలిసారిగా ప్రారంభమయ్యిందని ఆమె చెప్పారు. రా ష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు విభాగాలు, ఇతర పోలీసు యూనిట్లు ఇందులో పాల్గొంటున్నాయని, ఈ విభాగాల తరపున 400 మంది ఆరు అంశాలలో పోటీ పడు తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, స్పెషల్ పోలీసు బెటాలియన్ అ దనపు డిజి సంజయ్ కుమార్ జైన్, ఫైర్‌సర్వీస్ డిజి నాగిరెడ్డి, రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతి, పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి రమేష్, మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు డ్యూటీమీట్‌లో భాగంగా ఆయా విభాగాల పోలీసు అధికా రులు నిర్వహించిన కవాతు అలరించింది.



# ఆసిఫాబాద్ జిల్లా హత్య కేసులో 16 మంది నిందితులకు జీవితఖైదు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నాలుగేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో నిందితులుగా వున్న 16 మందికి జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటు లక్షా 49 వేల రూపాయల జరిమానాను విధిస్తూ బుధవారం నాడు తీర్పు ఇచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్ పి జిల్లా ఎస్‌పి డి.వి శ్రీనివాస రావు మీడియాకు వెల్లడించారు. 2020 ఆగస్టు 19వ తేదీన ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం సింగల్‌గూడ గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే మహిళ పనిమీద బయటకు వెళ్లి ఒంటరిగా వస్తుండగా జర్పుల సురేష్ అనే వ్యక్తి ఆమెను అడ్డగించి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె భయపడి కేకలు వేసింది. దీంతో బాధిత మహిళ సోదరుడు అజ్మీర రమేష్, అతని కుమారుడు లోకేష్ ఇతర కుటుంబ సభ్యులు బయటకు రాగా వారిని చూసి సురేష్ పారిపోయాడు.

దీని తరువాత అదే రోజున అజ్మీర రమేష్ పనిమీద బయటకు వెళ్లి సాయంత్రం వేళ ఒంటరిగా ఇంటికి వస్తుండగా అంతకు ముందు అతని సోదరితో అసభ్యంగా ప్రవ ర్తించిన సురేష్ తన కుటుంబ సభ్యులు 15 మందిని వెంట తీసుకుని దారి మధ్యన అడ్డగించి గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో సురేష్ కుటుంబ సభ్యులు 16 మం ది పాల్గొని రమేష్‌ను తీవ్రంగా గాయపరిచి పారిపోయారు. దీని తరువాత తీవ్రంగా గాయపడిన రమేష్‌ను అతని కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందించిన సమాచా రంతో వెంటనే మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రమేష్ చనిపోయాడు. కాగా ఈ హత్యపై సమాచారం అందిన వెంటనే పోలీసులు రంగంలో ది గి నిందితులుగా వున్న సురేష్‌తో పాటు సత్యవతి, వసంత్ రావు, తిక్య నాయక్. హరీష్. అరవింద్, నవీన్, ప్రవీణ్ , సంతోష్, ప్రవీణ్ కుమార్. లక్ష్మీ, రజిత, తుకా రం, రవి, రాజు, బిఖ్యా నాయక్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిందితులపై హ్యత్యతో పాటు మారణాయుధాల సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కో ర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ నాలుగేళ్లకు పైగా ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టులో సాగింది. దీనిపై న్యాయమూర్తి ఎం.వి రవి బుధవారం నాడు సం చలన తీర్పు ఇచ్చారు. అజ్మీర రమేష్‌ను హత్య చేసిన 16 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్షతో పాటు లక్షా 49 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ కేసు లో విచారణాధికారిగా అప్పటి రెబ్బన ఎస్ఐ రమేష్ వ్యవహరించగా పిపిగా జగన్‌మోహన్ రావు పోలీసుల తరపున వాదనలు వినిపించారు. ఈ కేసులో వీరితో పాటు కీలకంగా వ్యవహరించిన ఆసిఫాబాద్ డిఎస్‌పి కరుణాకర్, రెబ్బన సిఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్, కోర్టు లైజనింగ్ అధికారిగా వున్న ఏఎస్ఐ రాం సింగ్ ఇతర సిబ్బ ందిని జిల్లా ఎస్‌పి డి.వి శ్రీనివాస రావు అభినందించారు. సమాజంలో నేరాలకు కఠిన శిక్షలు తప్పవని, చట్టాన్ని ఎవరు చేతుల్లో తీసుకున్నా ఇలాంటి పరిణామాలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కొండా సురేఖపై ఫిర్యాదు చేయడానికి ఢిల్లీకి పయనం అవుతున్న వరంగల్ నేతలు?

## కార్యకర్తల అత్యుత్సాహం నాయకుల మధ్య సమస్యలు : టిపిసిసి చీఫ్ మహేష్

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త :** అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖపై ఇంటా బయట అసంతృప్తి పెల్లుబికిపోతున్నది. వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌తో సమావేశమై మంత్రి ఆగడాలపై ఫిర్యాదు చేశారు. మంత్రి కొండా సురేఖకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మధ్య రోజురోజుకు వివాదం పెరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యగా మారుతోన్నదని జిల్లాలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ కాంగ్రెస్‌లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై స్థానిక నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో గురువారం ఢిల్లీకి వెళ్ళి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మంత్రి కొండ సురేఖ పార్టీ కార్యర్తలను సహచర ఎమ్మెల్యేలను కూడా ఇబ్బంది పెడుతున్నదని ఇటీవల ప్రముఖ వ్యక్తుల వ్యక్తిగత విషయాలను కూడా ప్రస్తావించి కాంగ్రెస్‌పార్టీ పట్ల ప్రజల్లో విముఖతను పెంచడానికి ఆమె చర్యలు దోహదపడుతున్నాయని వారు అధినాయకత్వం దృష్టికితీసుకెళ్ళడానికి నిర్ణయిం చుకున్నట్లు ప్రచారం జరగుతోన్నది. ఇప్పటికే టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షికి ఫిర్యాదు చేశారు. వరంగల్ నేతలతో సమావేశమైన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ ఈ అంశంపై ప్రస్తావిస్తూ ఇది కేవలం పార్టీ అంతర్గత వ్యవహారం అని కార్యకర్తల అత్యుత్సాహం నేతల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని చెప్పారు. నేతలు సమన్వయంతో పరిష్కారించుకోవాలని సూచించారు. ఢిల్లీకి వెళ్ళాల్సిన అవసరం లేదని బాధిత ఎమ్మెల్యేలను నాయకులను టిపిసిసి చీఫ్ బిఎంకెగౌడ్, దీపదాస్ బుజ్జగించినప్పటికి వారు ససేమిరా అంటున్నట్లు ప్రచారం జరగుతోన్నది. ఢిల్లీకి వారు ప్రయాణం అవడంతో చర్చనీయాంశంగా మారింది.



## మహిళల హాకీ ఇండియా లీగ్ వేలంలో..
# అత్యధికంగా రూ.32 లక్షలు పలికిన ప్లేయర్

**ఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్) మహిళల టోర్నమెంట్‌కు సంబంధించి వేలం నిర్వహించారు. ఈ హాకీ ఇండియా లీగ్ టోర్నీ డిసెంబరు 28 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకూ రాంచీ, రూర్కెలాలో జరుగనున్నాయి. ఈ మేరకు జరిగిన ప్లేయర్ల వేలంలో భారత్ జట్టు డిఫెండర్ ఉదిత దుహాన్‌కు ఈ వేలంలో అత్యధికంగా 32 లక్షల రూపాయలకు ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. ఉదిత దుహాన్‌ను శ్రాచి రార్ బెంగాల్ టైగర్స్ ఫ్రాంచైజీ పాడుకుంది. ఉదిత తర్వాత రెండో అత్యధిక మొత్తం నెదర్లాండ్స్ డ్రాగ్ ఫ్లికర్ ఇబ్బీ జాన్సన్‌కు దక్కింది. ఒడిశా వారియర్స్ జట్టు 29 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. అలాగే భారత్ జట్టు సభ్యులు లాల్ రెమ్ సియామిని 25 లక్షల రూపాయలకు శ్రాచి రార్ బెంగాల్ టైగర్న ఫ్రాంచైజీ, సునెలితా టొప్పోను 24 లక్షల రూపాయలకు ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ ఫ్రాంచైజీ, సంగీత కుమారిని 22 లక్షల రూపాయలకు పెద్ద మొత్తంలో ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ కొనుగోలు చేశాయి. భారత్ సీనియర్ జట్టు కెప్టెన్ సలీమా టెట్‌ను ఒడిశా వారియర్స్ ఫ్రాంచైజీ 20 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. ఇక ఇషిక 16 లక్షల రూపాయలు, నేహా గోయెల్ 10 లక్షల రూపయాలకు ఒడిశా వారియర్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది.
సూర్యా హాకీ క్లబ్ భారత్ మాజీ కెప్టెన్ సవితా పూనియాకు 20 లక్షల రూపాయలు, షర్మిలా దేవికి 10 లక్షల రూపాయలు, నిక్కీ ప్రధాన్‌కు 12 లక్షల రూపాయలకు దక్కించుకున్నాయి.

## మహిళల టీ20 వరల్డ్ కప్‌లో..
# సెమీఫైనల్ బెర్తులు ఖరారు



### నేటి తొలి సెమీస్‌లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా ఢీ

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీలో లీగ్ దశ పోరు ముగియడంతో సెమీఫైనల్స్ బెర్తులుఖరారయ్యాయి. గ్రూప్-ఎనుండి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టాప్-4కు అర్హత సాధిం చగా, గ్రూప్-బి నుండి ఊహించని జట్టు సెమీస్‌కు దూసుకొచ్చింది. ఈ నెల 17న జరిగే తొలి సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా, 18న జరిగే రెండో సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో వెస్టిండీస్ తలపడ తాయి. కాగా బాంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సి న ఈ మెగా వరల్డ్ కప్ టోర్నీ వేదికను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మార్చింది. ఈ వేదికను తాజాగాయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మార్చుతూ నిర్ణయించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో తలెత్తిన అల్లర్ల కారణంగా ఈ నిర్ణయాన్ని గతంలోనే తీసుకుంది. ఇక ఈ ఐసీసీ ఈవెంట్లో గ్రూప్- ఎ నుండి ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్,పాకిస్థాన్, శ్రీలంకజట్లు, గ్రూప్-బి నుండి బంగ్లాదేశ్, ఇంగ్లండ్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ పోటీపడ్డాయి. అఅయితే టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉన్న భారత్ జట్టు పేలవ ప్రదర్శనతో కనీసం సెమీస్‌కు చేరకుండానే ఇంటిదారి పట్టింది. ఈ క్రమంలో గ్రూప్-ఎలో అద్భుతప్రదర్శన కనపరచిన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టాప్-4లో అడుగు పెట్టాయి. అయితే గ్రూప్-బి లో టాపర్‌గా ఉన్న ఇంగ్లండ్ ఊహించని రీతిలో ఒక్క మ్యాచ్ ఫలితంతో టోర్నీ నుండి నిష్క్రమించాల్సి వచ్చింది. వెస్టిండీస్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో హీథర్‌నైట్ బృందం విండీస్‌చేతిలో 6వికెట్ల తేడాతో ఓటమిపాలు కావడంతో పాయింట్ల పట్టిక తారుమారైంది. మొదటి స్థానంలో ఉన్న ఇంగ్లండ్ మూడో స్థానానికి, మూడో స్థానంలో ఉన్న వెస్టిండీస్ టాప్‌లోకి వచ్చింది. మరోవైపు ఇదే గ్రూప్‌లో ఉన్న దక్షిణాఫ్రికా కూడా 6పాయింట్లు కలిగి ఉన్నా నెట్‌రన్‌రేట్ 1.382 కావడంతో ఆ జట్టుకూ మేలు చేసి టాప్-4లో చేర్పింది. అలా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మహిళా టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లో తమ బెర్తులు ఖరారు చేసుకున్నాయి.

# విండీస్‌పై ప్రతీకారం తీర్చుకున్న లంక
### 73 పరుగుల తేడాతో చిత్తు

**ఢిల్లీ:** వెస్టిండీస్ చేతిలో తొలి టీ20లో ఎదురైన పరాభవానికి శ్రీలంక ప్రతీ కారం తీర్చుకుంది. స్వంత గడ్డ మీద దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో చిత్తుచిత్తుగా ఓడించి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసి నామమాత్రపు స్కోరుకే పరిమితమైనా, బౌలర్ల విజృంభణ కారణంగా జయకేతనం ఎగురవేసింది. విండీస్‌ను 73 పరుగుల తేడాతో ఓటమి పాల్చేజి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. టాస్ గెలిగిచ తొలు బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 162 పరుగులు చేసింది. ఓపెనర్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పాతుమ్ నిసాంక 49 బంతుల్లో 54 పరుగులు, 9 ఫోర్లు, ఒక సిక్సతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, కుశాల్ మెండీస్ 26 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, కుశాల్ పెరీరా 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో ఫర్వాలేదనిపించారు. వెస్టిండీస్ బౌలర్లలో రొమారియో షెఫర్డ్ 2 వికెట్లు పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 16.1 ఓవర్లలో 89 పరుగులకు ఆటౌట్ అయింది. కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 17 బంతుల్లో 20 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్సతో టాప్ స్కోరర్‌గా నిలవుగా, బ్రాండన్ కింగ్ 5 పరుగులు, ఎవిన్ లూయిస్ 7 పరుగులు, ఆండ్రూ ఫ్లెచర్ 4 పరుగులు, రోస్టన్ చేజ్ ఘోరంగా విఫలమయ్యారు.
శ్రీలంక బౌలర్లలో టీ20 దునిత్ వెల్లలాగే 3 వికెట్లు, మహీశ్ తీక్షణ 2 వికెట్లు, అసలంక 2 వికెట్లు, హసరంగ 2 వికెట్లు పడగొట్టారు. తొలి టీ20లో వెస్టిండీస్ గెలువగా, రెండో మ్యాచ్‌లో శ్రీలంక జయభేరి మోగించింది. ఈ సిరీస్‌లోని చివరిదైన మూడో టీ20 ఈ నెల 17వ తేదీన జరగనుంది.

## డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టోర్నీలో



# సింధు శుభారంభం.. లక్ష్యసేన్ విఫలం

**ఢిల్లీ:** విశ్వక్రీడలు ప్యారిస్ ఒలింపిక్స్‌తో పాటు, ఆ తర్వాత ఫిన్‌లాండ్‌లో జరిగిన ఆర్కిటిక్ ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే ఓడిన పివి సింధు తాజాగా ప్రారంభమైన డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టూర్-750 టోర్నీలో శుభారంభం అందుకుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో చైనీస్ తైపీ క్రీడాకారిణి పాయ్ యు పో తో జరిగిన మ్యాచ్లఓ సింధు 21-8, 13-7తో విజయం సాధించింది. అయితే తొలి గేమ్‌ను అలవోకగా నెగ్గిన ఆమె రెండో గేమ్‌లో ఆరు పాయింట్లు ఆధిక్యంలో ఉన్నప్పుడు సింధు ప్రత్యర్థి గాయం కారణంగా మ్యాచ్ నుండి వైదొలగింది. ఈ క్రమంలో సింధు విజేతగా నిలిచి ప్రీ క్వార్టర్స్‌కు అర్హత సాధించింది. ఇక నాలుగో సీడ్ చైనాకు చెందిన హాన్ యువె, థాయ్‌లాండ్‌కు చెందిన ఫోర్న్‌పవీ చొచువొంగ్ మధ్య తొలి రౌండ్ మ్యాచ్ విజేతతో గురువారం జరిగే ప్రి క్వార్టర్స్ ఫైనల్లో సింధు తలపడుతుంది. మరోవైపు భారత్‌కు చెందిన రైజింగ్ స్టార్స్ మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. మాళవిక 13-21, 12-21తొ వియత్నాంకు చెందిన థుయ్ లిఇ ఎన్గుయెవ్ చేతిలో, ఆకర్షి కూడా 13-21, 12-21తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపనిద కటిథోంగ్ చేతిలో ఓడిపోయారు. కాగా పురుషుల సింగిల్స్‌లో భారతన స్టారన లక్ష్యసేన్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. ప్రపంచ 18వ ర్యాంకర్‌లు చైనాకు చెందిన గ్యాంగ్ జుతో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్ లక్ష్యసేన్ 21-12, 19-21, 14-21తో పోరాడి ఓడిపోయాడు. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో రుతూపర్ణ-శ్వేతాపర్ణ భారత్ ద్వయం 18-21, 22-24తో చైనీస్ తైపీ చాంగ్ చింగ్ హుయ్-యాంగ్ చింగ్ టున్ జంట చేతిలో పరాయం చెందింది.

# వరల్డ్ కప్ షూటింగ్‌లో సోనమ్‌కు రజతం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్-2024 టోర్నమెంట్ తొలిరోజు భారత్ పతకాల పట్టికలో ఖాతాతెరచింది. ఢిల్లీ వేదికగా మొదలైన ఇంటర్నేషనల్ వరల్డ్‌కప్ ఫైనల్‌టోర్నీలో యువషూటర్ సోనమ్ మస్కర్ మహిళల10 మీటర్ల ఎయిర్‌రైఫిల్ ఫైనల్లో 2వ స్థానంలో నిలిచి రజత పతకాన్ని దక్కించుకుంది.ఫైనల్లో సోనమ్ 252.9 పాయింట్లు స్కోరు చేసింది. 254.5 పాయింట్లు సాధించిన చైనా షూటర్ యుటింగ్ హువాంగ్‌కు స్వర్ణం దక్కగా ఫ్రెంచ్ అమ్మాయి ఒలియాన్నె ముల్లర్ 231.1 పాయింట్ల స్కోరుతో మూడో స్థానం చేరి కాంస్య పతకాన్న దక్కించుకుంది. ఈ టోర్నీ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో బరిలోకిన దిగిన రిథిమ్ సంగ్వాన్, పురుషుల విభాగంలో అర్జున్ బబుతా ఫైనల్స్‌లో పతకం తేవడంలో విఫలమయ్యారు.

# వర్షం దెబ్బతో.. న్యూజిలాండ్, భారత్ తొలి టెస్టు రద్దు



**ఢిల్లీ:** వర్షం కారణంగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన తొలి టెస్టు మ్యాచ్ రద్దయింది. బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియం వేదికగా బుధవారం ప్రారంభం కావాల్ని ఈ తొలి టెస్టు మ్యాచ్ అసలు టాస్ పడ లేదు. వర్షం వల్ల తొలి రోజు ఆట పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. టాస్ కూడా వేయడం సాధ్యం కాలేదు. దీంతో తొలి రోజు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు మధ్యాహ్నం వరకూ చూసి 2.30 గంటల ప్రాంతంలో తొలి రోజు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. తొలి టెస్టు బెంగుళూరు చిన్న స్వామి స్టేడియం వేదికగా జరుగనుండగా, రెండో టెస్టు పూణే లోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఈ నెల 24 నుండి 28 వరకూ, మూడో టెస్టు ముంబైలోని వాంఖడే స్టేడియంలో నవంబరు 1 నుండి 5 వరకూ జరుగనున్నాయి.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, అక్టోబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, త్రైమాసిక ఫలితాల సీజన్‌లో ముఖ్యమైన కంపెనీలు ఆశించిన స్థాయిలో రాణించకపోవడం, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు వంటివి నష్టాలకు కారణమయ్యాయి. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్ల అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో నిఫ్టీ మరోసారి 25వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ చివరికి 318.76 పాయింట్ల నష్టంతో 81,501.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.05 పాయింట్ల నష్టంతో 24,971.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.00గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.06 డాలర్లు. బంగారం ఔన్సు 2694.80 డాలర్ల వద్ద కొనసాగింది.

# డేటా షేరింగ్‌పై సెబీ చర్చాపత్రం



**ముంబై, అక్టోబరు 16:** డేటా గోప్యత, జవాబుదారీ తనం మొదలైన పరిశోధనల కోసం డేటాను షేర్ చేసుకోవడానికి ప్రత్యేక విధానాలు రూపొందించుకోవాలని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ప్రతిపాదించింది. ఈ మేరకు స్టాక్ ఎక్ఛేంజీలు, ఇతర మార్కెట్ ఇన్‌ఫ్రా సంస్థలు (ఎంఐఐ) సొంత విధానాలను ఏర్పాటు చేసుకోవాలని సెబి తెలిపింది. వాణిజ్య అవసరాల కోసం షేర్ చేసుకునే డేటా గోప్యత, జవాబుదారీతనం, వంటి అంశాలపై సెబి చర్చాపత్రాన్ని రూపొందించింది. సెబీలో భాగమైన మార్కెట్ డేటా అడ్వైజరీ కమిటీ సూచనల ప్రకారం మార్కెట్ డేటాకు బాధ్యత వహించాల్సిన సంస్థలు డేటా సేకరణ, ప్రాసెసింగ్, స్టోరేజ్, షేరింగ్, గోప్యత పాటించడం, యాక్సెస్ ఇవ్వడం మధ్య సమతూకంతో వ్యవహరించేలా తగు విధానాలను రూపొందించుకోవాలి. ఎంఐఐలు డేటను రెండు కేటగిరీల కింద వర్గీకరించాలి. ఒకటి బహిరంగంగా షేర్ చేసుకునే డేటా. రెండు గోప్యంగా ఉంచాల్సిన డేటా. కెవైసి వివరాలు, వ్యక్తులు, సంస్థలను గుర్తించేందుకు పరోక్షంగా ఉపయోగపడే డేటా రెండో కేటగిరీ పరిధిలోకి వస్తుంది. మార్కెట్‌లో స్థిరమైన విధానాలను పాటించేలా చూడడం ఈ పాలసీ లక్ష్యంగా సెబి తెలిపింది. ఈ ప్రతిపాదనలపై అక్టోబర్ 29లోగా సంబంధిత వర్గాలు తమ అభిప్రాయాలను తెలియచేయాల్సి ఉంటుంది.

# వరుణ్ బెవరేజెస్ రూ.9వేల కోట్ల నిధుల సమీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** పానీయాల తయారీ కంపెనీ పెప్సీకోకు బాటిళ్లు సమకూర్చడంలో భాగస్వామిగా వ్యవహరిస్తున్న వరుణ్ బెవరేజెస్, ఫోర్టిస్ హెల్త్‌కేర్ తాజాగా నిధుల సమీకరణ బాటపట్టాయి. వ్యాపార వృద్ధి, కొత్త ప్రొడక్టులు, కొత్త ప్రాంతాలకు విస్తరణ, ఇతర సంస్థల కొనుగోళ్లు, రుణాల చెల్లింపునకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని సంస్థలు తెలిపాయి. అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు వరుణ్ బెవరేజెస్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వృద్ధి ప్రణాళిక అమలుకు వీలుగా క్విప్ ద్వారా రూ.7500 కోట్లు మించకుండా సమకూర్చుకునేందుకు బోర్డు అనుమతించినట్లు కంపెనీ వెల్లడించింది. ఈక్విటీ షేర్ల జారీ ద్వారా ఒకే సారి లేదా దశలవారీగా నిధులు సమీకరించే అవకాశం ఉందని తెలియచేసింది. అయితే ఇందుకు పోస్టల్ బ్యాలట్ ద్వారా వాటాదారుల అనుమతులు కూడా కోరనున్నట్లు పేర్కొంది. క్విప్‌లో కనీసం 10శాతాన్ని మ్యూచువల్ ఫండ్స్‌కు కేటాయించనుంది. నిధులను అనుబంధ, భాగస్వామ్య లేదా సహచర సంస్థలలో పెట్టుబడులకు వెచ్చించనున్నట్లు వెల్లడించింది. ఎన్‌సిడిలు జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు



ఫోర్టిస్ హెల్త్‌కేర్ వెల్లడించింది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో అర్హతగల ఇన్వెస్టర్లకు ఎన్‌సిడిల జారీ ద్వారా రూ.1,500 కోట్ల వరకూ సమకూర్చుకోనున్నట్లు తెలియచేసింది. ఇన్వెస్టర్ల జాబితాలో డిబిఎస్ బ్యావకు, హెచ్‌ఎస్‌బిసి, సిటీ కార్ప్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు, మిజుహో బ్యాంకు సింగపూర్ సహా ఇతర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లున్నట్లు వివరించింది. ఐదేళ్ల కాలపరిమితితో ఎన్‌సిడిలను జారీ చేయనున్నట్లు వెల్లడించింది.

# ఎనర్జిస్ లిమిటెడ్ ఐపిఒ..

**ముంబై, అక్టోబరు 16:** ఎనర్జిస్ లిమిటెడ్ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.4,321.44 కోట్లను సమీకరించాలని చూస్తోంది. మెయిన్ కేటగిరీలో లిస్టింగ్ కోసం వస్తున్న ఐపిఒ రూ.3,600 కోట్ల ఫ్రెష్ఇష్యూ కోసం 2.4కోట్ల తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేస్తుండగా, మిగిలిన రూ.721.44 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ కోసం ఉంచింది. దీంతో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఏకకాలంలో లిస్టింగ్ కోసం రాబోతున్నాయి. దేశంలోని రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఈ ఐపిఒ అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 23 వరకు బెట్టింగ్ వేసేందుకు తెరచి ఉంచబడుతుంది. కంపెనీ షేర్లు అక్టోబరు 28న మార్కెట్లో జాబితా కోసం వస్తున్నాయని తెలుస్తోంది. ఐపిఒ కోసం వారి ఎనర్జిస్ తన ప్రైస్ బ్యాండ్ ధరను రూ.1427 నుంచి రూ.1503గా నిర్ణయించింది. ఇదే క్రమంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 9 షేర్లుగా నిర్ణయించడంతో కనీసం ఒక లాట్ కొనుగోలు చేయడానికి ఇన్వెస్టర్లు రూ.13,527 వెచ్చించాల్సి ఉంటుందని వెల్లడైంది. అయితే ఇంకా ఐపిఒ ప్రారంభం కాకమునుపే గ్రే మార్కెట్లో వారీ ఎనర్జిస్ ఐపిఒకు బలమైన ఆధరణ ఇన్వెస్టర్ల నుంచి లభిస్తోంది. దీంతో ఒక్కో షేరుపై రూ.1280 ప్రీమియం పలకటం సమచలనంగా మారింది. దీంతో అనేక మంది ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒకు దరఖాస్తు చేసి ఈ లాభాలను అందుకోవాలని చూస్తున్నారు. లిస్టింగ్ రోజు వరకూ ఇదే ప్రీమియం కొనసాగితే స్టాక్ రూ.2783 వద్ద జాబితా అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఇన్వెస్టర్లు భారీ లాభాలను తొలిరోజు అందుకునే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గ్రే మార్కెట్లో ప్రీమియం 85 శాతాన్ని తాకటంతో మార్కెట్లో ఈ కంపెనీ ఐపిఒపై పెద్ద చర్చ కొనసాగుతోంది. కంపెనీ 1990లో స్థాపించబడింది. దేశీయ సోలార్ పివి మాడ్యూల్స్ తయారీ కంపెనీగా ఉన్న వారీ ఎనర్జిస్ లిమిటెడ్ 12 జిడబ్ల్యూ స్థాపిత సామర్థ్యంతో సోలార్ వ్యాపారంలో పెద్ద ఆటగాడిగా కొనసాగుతోంది. కంపెనీ మల్టీక్రిస్టలైన్ మాడ్యూల్స్, మోనోక్రిస్టలైన్ మాడ్యూల్స్ తయారీలో కంపెనీ ఉంది.



# మూడు నెలల్లో రూ.5,330 కోట్ల ఒప్పందాలు

**ముంబై, అక్టోబరు 16:** భారతీయ సాంకేతిక రంగంలోని కంపెనీలు 2024 జులై-సెప్టెంబర్ కాలంలో 635 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఒప్పందాల విలువ 31 శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు కన్సల్టింగ్ కంపెనీ గ్రాంట్ థ్రాంటన్ భారత్ వెల్లడించింది. అందుకుగల కారణాలు విశ్లేషిస్తూ సంస్థ నివేదిక విడుదల చేసింది. నివేదికలోని వివరాల ప్రకారం, యుఎస్‌ఫెడ్ ఇటీవల కీలక వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. అది టెక్ కంపెనీలకు సానుకూలాంశంగా మారింది. లోన్లు అధికంగా జారీ చేస్తూ టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఫైనాన్స్ సంస్థలు ఆసక్తి చూపుతాయి. భారత్‌లో సార్వత్రిక ఎన్నికల తర్వా త అనిశ్చితులు తొలగి స్థిరమైన ప్రభుత్వం ఏర్ప డింది. దాంతో సెప్టెంబర్ త్రైమాసికంలో 79 ఒప్పందాలు జరిగాయి. గతంలో కంటే ఈ ఒప్పందాల విలువ 31శాతం పెరుగుదలను నమోదు చేసింది. 20 మిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన డీల్స్ 12 నమోదయ్యాయి. విలీనాలు, కొనుగోళ్ల జూన్ త్రైమాసికంతో పోలిస్తే 44శాతం పెరిగాయి. ఇవి గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 53 శాతం అధికమై 26 డీల్స్‌కు చేరుకున్నాయి. ఈ ఒప్పందాల విలువ 205 శాతం దూసుకెళ్లి 116 మిలియన్ డాలర్లుగా నమోదైంది. పెట్టుబడిదారులు భారతీయ మార్కెట్‌పై చాలా బుల్లిష్‌గా ఉన్నారు. మార్కెట్లలోకి ప్రవహించే మూలధనం ప్రధాన లబ్దిదారుగా భారత్ ఒకటి. వరుసలో పెద్ద సంఖ్యలో ఐపిఒలు ఉండడంతో భారీగా పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కొంతమంది పెట్టుబడిదారులు ఈ ఐపిఒల నుంచి మెరుగైన లాభాలు సంపాదించాలని భావిస్తున్నారు. యేడాది కాలంలో స్టార్టప్ వ్యవస్థలో భారీగా నిధులు చేరాయి అని నివేదిక వివరించింది.



# సమ్మె విరమించిన శాంసంగ్ కార్మికులు

**చెన్నై, అక్టోబరు 16:** తమిళనాడులోని శ్రీపెరంబుదూర్ యూనిట్‌లో 37 రోజులుగా శాంసంగ్ కార్మికులు చేస్తున్న సమ్మె ఎట్టకేలకు ముగిసింది. తమిళనాడు ప్రభుత్వం, యాజమాన్యంతో జరిగిన విస్తృత చర్చల అనంతరం సమ్మెను విరమిస్తూ యూనియన్ నిర్ణయించింది. ఇరు వర్గాల మధ్య కుదిరిన ఒప్పందంలో వేతనాల పెంపు సహా పలు డిమాండ్లను కంపెనీ ఇప్పటికే అంగీకరించిందిద. అయితే మరికొన్ని డిమాండ్లపై చర్చకు కూడా కంపెనీ సుముఖత చూపలేదు. ప్రధాన డిమాండ్ అయిన యూనియన్ గుర్తింపు అంశం ఇంకా పరిష్కరించబడలేదు. దాంతో సిఐటియూ సమ్మెను కొనసాగించింది. ప్రస్తుతం కోర్టు నిర్ణయం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, అధికారికంగా ఆమోదించాలని కంపెనీపై ఒత్తిడి పెంచింది. యూనియన్ నమోదు అభ్యర్థనకు ప్రభుత్వం మద్దతు ఇవ్వడంతో న్యాయపరమైన తీర్పుకోసం వేచిఉండాలని భావించారు. దీంతో సమ్మె విరమించాలని యూనియన్ నిర్ణయించింది. రాజీ చర్చల తర్వాత యాజమాన్యం నుంచి ప్రతినిధులు, సమ్మెలో ఉన్న కార్మికులు సమ్మెను వెంటనే విరమించి తమ విధులను కొనసాగించాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. మళ్లీ పనులు ప్రారంభిస్తే సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని యాజమాన్యం హామీ ఇచ్చింది. కార్మిక సంక్షేమ శాఖ అధికారులతో రాజీ చర్చలు జరిగాయిన ప్రభుత్వం అధికారిక ప్రకటనను విడుదల చేసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.